నల్లికోట కాలేజి లాటరీ
(K. C. చారిటీస్ ఫండ్, బరంపురం)
టిక్కట్టు 1 కి రు. 1-00. 8 టిక్కట్లు రు. 2-50. 6 టిక్కట్లు రు. 4-75.
9 టిక్కట్లు రు. 7-00
ముగింపు 31-5-61 కలుపు 11-6-61
ఫస్టుప్రయిజు రు. 1,00,000
ఏజంట్సుకు 19 టిక్కట్లుగల ఫ్రీ పెయిడ్ బుక్కు 1 కి రు 8-00 లకు సప్లయిచేయబడును రిజిస్టరు పోస్టేజి అదనం.
మీ టిక్కట్లకు నేడే M. O. చేయండి.
S. సుబ్బరాయ్య, డిస్ట్రిబ్యూటరు.
మెయిన్ రోడ్డు, కాకినాడ, తూ॥ గో॥ జిల్లా.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

101412

ఉభయ రాష్ట్రములకు
పెంటన్ మాల్
(బెల్లోనా లేకుండా)
1. శీఘ్రతను త్వరగా తగ్గించును.
2. వాడిన తర్వాత గుండెలో మంట పోటు వుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (హైద్రాబాద్)
పోస్టు బాక్స్ నెం: 180
హైద్రాబాద్-1. (ఆం. ప్ర.)

సంపుటి: 14 సంచిక: 124 :: హైద్రాబాద్, ఆదివారము 14 - 5 - 1961 :: 8 పేజీలు 10 నయాపైసలు

జెనీవా ప్రతిష్టంభన పరిష్కారానికి శ్రీ మీనన్ మధ్యవర్తిత్వం

రస్క్-గ్రోమికో-హాంచర్చల అనంతరంకూడా అనిశ్చితస్థితి

లావోస్ మూడుపక్షాలచే యుద్ధ విరమణ ఒప్పందంపైన సంతకాలు

జెనీవా, మే 18

లావోస్ సమస్య పరిష్కారానికిగాను జెనీవా సమావేశములో లావోస్ తరపున ఏ ప్రతినిధివర్గం పాల్గొనాలన్న సమస్యపై యీవేళ రష్యా విదేశాంగమంత్రి గ్రోమికోతో అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ చర్చలు జరిపాడు. తరువాత రస్క్ ఒక ప్రకటనచేస్తూ పరిస్థితి ఏమీ మారలేదన్నాడు. కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో ప్రతినిధివర్గాన్ని సమావేశంలో పాల్గొనివ్వాలన్న రష్యా ప్రతిపాదన అమెరికాకు అంగీకారంకాదని డీన్‌రస్క్ తెలిపాడు.

డీన్‌రస్క్ యీ ఉదయం గ్రోమికోతో గంటసేపు చర్చలు సాగించాడు ఇకముందు కార్యక్రమం యేమిటో తేల్చుకోడానికై డీన్‌రస్క్ యితర రాజ్యాల ప్రతినిధివర్గాలతో కూడా మంతనాలు జరుపుతున్నాడు.

గత బుధవారంనాడు జెనీవా చేరుకున్న రస్క్, గ్రోమికోలు సమావేశము కావడం యిదే ప్రథమం.

లావోస్ ప్రతినిధివర్గాలుగా దక్షిణపక్ష ప్రభుత్వం, వామపక్ష పాథెట్ లావోవర్గం. మాజీతటస్థ ప్రధానివర్గం మూడూ పాల్గొనాలని కమ్యూనిస్టులు ప్రతిపాదిస్తున్నారు. పాశ్చాత్య వర్గం బోనోమ్ ప్రభుత్వ ప్రతినిధి వర్గమూ, సౌవన్న ఫౌమా (మాజీ ప్రధాని) ప్రతినిధివర్గమూ పాల్గొనవచ్చునని పాథెట్ లావో ప్రతినిధి వర్గము సౌవన్న ఫౌమాకు సలహా దార్లుగా మాత్రం వ్యవహరించవచ్చునని వాదిస్తున్నది.

లావోస్ ప్రభుత్వ దృక్పథం

లావోస్ ప్రభుత్వ పక్ష ప్రతినిధి వర్గపు అడ్వాన్సుజట్టు లావోస్ ఆర్థిక వ్యవహారాలమంత్రి సవానిబోన్ నాయకత్వాన జెనీవా చేరుకుంది. వియానాశ్రయంలో ఈ జట్టుకు కెన్నడి ప్రత్యేక ప్రతినిధి హారిమన్ స్వాగతమిచ్చాడు.

సవానిబోన్ ఒక ప్రకటనచేస్తూనిన్న తాను బయలుదేరేవరకూ లావోస్‌లో యుద్ధవిరమణ అమలు జరుగుతున్నట్లు తమ ప్రభుత్వము భావించడంలేదనీ యుద్ధవిరమణ లేదే సమావేశంలేదని అన్నాడు. యుద్ధవిరమణ అమలు జరుగుతున్నట్లువిశ్వసిస్తేగాని లావోస్ రక్షణ మంత్రి జనరల్ ఫౌమీ నోసవాన్ జెనీవాకు బయలుదేరడట.

మీనన్-గ్రోమికో చర్చలు

లావోస్ ప్రతినిధివర్గ ప్రతిష్టంభన వ్యవహారంపై ఈవేళ భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ వి.కె. కృష్ణ మీనన్, రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికోతో చర్చలుకొనసాగించారు యీ ఉదయము శ్రీ మీనన్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డు హోంను రెండోసారిగా కలిశారు. గ్రోమికోతో ఆయన 40 నిమిషాలు మాట్లాడారు. తరువాత విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ మీనన్ "ఇప్పుడు నేను చెప్పగల్గినదేమీ లేదు. సమావేశము ప్రారంభము కావడానికై ఏర్పాట్లకు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నాను అంతే" అన్నారు.

రస్క్-గ్రోమికో చర్చలు

ఈవేళ రస్క్-గ్రోమికో సమావేశము 70 నిమిషాలు సాగింది. సమావేశానంతరము ఇరువురూ ముఖాలు ముడుచుకొనే బైటికి వచ్చారు. విలేఖరులు చుట్టూ చేరగా డీన్‌రస్క్ "ఏమి చెప్పమంటారు? సుదీర్ఘ చర్చలు జరిగాయి. అయితేనేం ఇదమిద్ధమైన నిర్ణయము జరుగ లేదు" అన్నాడు. గ్రోమికో అవునంటూ తలవూపి "ఇంకా చర్చల్లోనే ఉన్నాం. చర్చలు పూర్తికాలేదు" అన్నాడు.

ఈ వేళ గ్రోమికో ఫ్రెంచి విదేశాంగ మంత్రి మూర్విల్‌ను కూడా కలియడానికి తలపెట్టాడు.

లావోస్ త్రైపాక్షిక చర్చల స్థల నిర్ణయం

వియన్‌టైన్‌కు లువాంగ్ ప్రవాంగ్‌కు గల రోడ్డుమీద ఉన్న నామోన్ గ్రామములో ఇకపై జరుగాల్సిన సైనిక రాజకీయ చర్చలన్నీ జరపడానికి లావోస్‌లోని మూడు వర్గాలూ అంగీకరించినట్లు నవవైనా వార్తాసంస్థ పేర్కొన్నది. ఈ నిర్ణయానికి ముందు మూడు పక్షాల వారూ చాలసేపు నేడు చర్చించుకున్నారు.

రేపటి నుండి నామోన్ గ్రామములో చర్చలు ప్రారంభమౌతాయి. మూడుపక్షాల వారూ యుద్ధవిరమణపై కూడా అంగీకారానికి వచ్చారని తెలుస్తున్నది.

నామోన్ గ్రామములోనే యీవేళ లావోస్ మూడు పక్షాల వారూ యుద్ధవిరమణ ఒప్పందం మీద సంతకాలు చేశారు.

నేటి యీ చర్చలు 8 గంటలు సాగాయి. బోనోం ప్రభుత్వము, పాథెట్ లావో వర్గమూ ముఖాముఖి చర్చించుకోడం యిదే ప్రథమం.

నాగపూర్‌లో 50 వేలవిలువగల ప్రతి పరశురామ ప్రీతి

నాగపూర్, మే 18

ఈ ఉదయము ఇక్కడి ప్రతి మార్కెటులో ఒక దుకాణమందు అగ్ని ప్రమాదముసంభవించియ 50 వేల విలువగల ప్రతి పరశురామ ప్రీతి అయింది. 2 గంటలపాటు కష్టపడి ఫైర్ బ్రిగేడు వారు మంటలార్పారు.

కాకిల్‌హాట్‌విల్ సమావేశానంతరం కాంగో పార్లమెంటు పునరుద్ధరణ

-కసావుబూ ప్రకటన

లియొపాల్డువిల్, మే 18

ప్రస్తుతం కాకిల్‌హాట్‌విల్‌లో జరుగుతున్న కాంగోనాయకుల సమావేశం ముగిసిన వెంటనే కాంగో పార్లమెంటు సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తాను నిర్ణయించుకున్నట్లుకాంగో అధ్యక్షుడు కాసవుబూ ప్రకటించాడు.

కాంగోపార్లమెంటు గత 8 మాసాల నుండి సమావేశం కావడంలేదు.

కాంగో పార్లమెంటు సభ్యుల్ని లియొపాల్డువిల్‌కు రప్పించి వారి భద్రత విషయంలో బాధ్యతవహించేందుకు కాసవుబూ ఐక్యరాజ్య సమితిని కోరగలడట.

గత రెండువారాలుగా సాగుతున్న కాకిల్‌హాట్‌విల్ సమావేశం ఎప్పుడు ముగుస్తుందో తెలియకుండా లేదు. పది నెలల అయోమయ అరాచక పరిస్థితి అనంతరం ఇప్పుడు కాంగో పార్లమెంటు సమావేశంద్వారా ప్రజలకు కొత్త జీవితంలభించగలదని కాసవుబూ ఆశించాడు

కాంగో పార్లమెంటులో 137 గురు సభ్యులుగల దిగువసభ, 84 గురు సభ్యులుగల ఎగువసభ ఉన్నాయి. ఈ సభ్యులలో దాదాపు 20 మంది వరకూ రాజకీయఖైదీలుగా పేర్కొనబడి ఉరితీయబడ్డారు.

యునైటెడ్‌స్టేట్సు ఆఫ్ కాంగో నిర్మాణాన్ని ఉద్దేశిస్తూ కాకిల్‌హాట్‌విల్ సమావేశంలో ప్రవేశపెట్టిన కొత్త రాజ్యాంగం ముసాయిదాను పునరుద్ధరించబడగల కాంగో పార్లమెంటు పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

పార్లమెంటు పునరుద్ధరణ సందర్భముగా సమితి సహాయాన్ని ఇంత వరకూ కోరినట్లు పత్రం రాలేదని కోరినట్లయితే భద్రతాసంఘ తీర్మానాను సారం సమితి యిష్టంప్రకారం సహాయము చేసే విషయం సానుభూతితో ఆలోచించబడుతుందనీ సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

కామినా స్థావరంలో ఉన్న భారతీయ పటాలాలు 8 వేల మంది మీద గల ఆంక్షలన్నీ తొలగించబడ్డాయి. కటాంగా ప్రభుత్వ మిప్పుడు సమితితో సహకరించడములో శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తున్నది

కటాంగా అధ్యక్షుడు శ్రీ ంబే అరెస్టయి నిర్బంధములో ఉన్నప్పటి నుండి కటాంగా దేశీయాంగమంత్రి మునంగా నోయే వ్యవహారమంతా నడిపిస్తున్నాడు.

చిక్కడపల్లిలో దొంగతనం

హైదరాబాద్, మే 18

ఇటీవల మూడుదినాల క్రితము చిక్కడపల్లిలో తెల్లవారు ఝాముగా దొంగతనము జరిగింది. వేసవికాలము కావడంచేత ఆరుబయట పడుకొన్న ఒక కుటుంబములోని స్త్రీపై దౌర్జన్యము జరిపి మందుజల్లి దొంగలు ఆభరణాలు డబ్బుదోచుకు పోయారని తెలుస్తున్నది. పోలీసులువచ్చి ఆమెను అనుపత్రిలో చేర్చారట. దర్యాప్తు సాగుతున్నది.

గతరాత్రి చిక్కడపల్లి మెయిన్ రోడ్ పైగల రంగా కాఫీ వర్క్సు దుకాణంలో స్వల్పమైన అగ్ని ప్రమాదము సంభవించింది, ఫైర్ ఇంజన్‌లు వచ్చి మంటలార్పాయి. ప్రమాద కారణం తెలియరాలేదు. (మా.వి)

ప్రభుత్వోద్యోగుల క్రమశిక్షణ ఉల్లంఘన

విచారణకై ప్రభుత్వం చేసిన ఉత్తర్వు వివరాలు

న్యూ ఢిల్లీ, మే 18

ప్రభుత్వోద్యోగులపై ఆయాశాఖల ద్వారాజరిపే విచారణల సందర్భంలో తటస్థంగా వ్యవహరించి అధికారులనే విచారణాధికారులుగా నియమించనున్నారు. అయితే ఏ ఉద్యోగిపై విచారణ జరగాలో ఆ ఉద్యోగిపై అధికారిని విచారం అధికారిగా నియమించ కూడదన్న ఆంక్ష లేదని, అయితే సాధారణముగా విచారణ బాధ్యతను నిర్వహించే ఉద్యోగిని అనుమానించడం గాని, అపోహపడడం గాని జరగరాదనీ, క్రమశిక్షణ నేరాల విచారణ సందర్భంలో విచారణ ఉద్యోగులను నెలకొల్పేప్పుడు ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకోవాలనీ కేంద్రదేశీయాంగ మంత్రిత్వశాఖ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకూ సూచించింది.

ఏ ఉద్యోగిపై విచారణ జరగవలసి వున్నదో, ఆఉద్యోగి పై ఉద్యోగిగాని, విచారణ జరగాలని ఆదేశించిన అధికారిగానివిచారణోద్యోగిగా వుండరాదనివేతన నిర్ణాయక సంఘం సూచించింది

పెద్ద పెనాల్టీలు విధించబడిన సందర్భాలలో కేంద్ర ప్రభుత్వానికి వచ్చే విజ్ఞాపనలు, అపీళ్లు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌తో సంప్రదించి పరిష్కరించాలని వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించ లేదు.

కాంగో కొత్త రాజ్యాంగం

కాకిల్‌హాట్‌విల్ సమావేశంలో ముసాయిదా పరిశీలింపబడుతున్నదట

లియొపాల్డువిల్, మే 18

ప్రస్తుతంకాకిల్‌హాట్‌ల్‌విలోసమావేశ మౌతున్న కాంగో నాయకుల సమావేశమందు మాజీ బెల్జియన్ కాంగో నూతన రాజ్యాంగ ముసాయిదా ప్రతిపాదింపబడిందని కాంగో లీక్ ప్రెస్ ఏజన్సీ తెలిపింది.

ఈకొత్త రాజ్యాంగము ప్రకారం కాంగో అంతా రాష్ట్రాల ఫెడరేషనుగా ఏర్పాటవుతుంది.

ఈఫెడరల్ కాంగోకు ఏమి పేరు పెడుతారో ఇంకా తేలలేదు బహుశా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కాంగో కాన్ ఫెడరేషన్ అనో ఫెడరేషన్ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కాంగో అనో ఉంచవచ్చునుకుంటున్నారు.

ఈ ముసాయిదా రాజ్యాంగ ప్రకారము అధికారాలు ఫెడరల్ ప్రభుత్వము, రాష్ట్రాల మధ్య విభజింపబడుతాయి. కార్యనిర్వాహకాధికారము కాన్ ఫెడరేషన్ అధిపతికి ఉంటుంది శాసన నిర్మాణాధికారం కాంగ్రెసుకు. కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌కు మధ్య విభజింపబడుతుంది.

ఘరానా పెద్దమనిషి అరెస్టు

మారుపేర్లతో మోసగించాడన్న ఆరోపణతో

హైద్రాబాద్, మే 18

విలువైన దుస్తులుధరించి ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో ధారాళంగా మాట్లాడుతూ పెద్ద మనిషిగా చలామణి అవుతున్న 28 యేండ్ల యువకుని, జంట నగరాలలోని పెట్రోల్, రంగులు వ్యాపారస్తులను మోసం చేస్తున్నాడన్న ఆరోపణపై నిన్న కాలీగూడా పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

నిర్బంధించబడ్డ యీ పెద్దమనిషి గురించి పోలీసు అధికారులకు అందిన సమాచారం దృష్ట్యా యితడు సత్యనారాయణ అనే పేరుతోను యింకా తదితర పేర్లతోను చలామణి కావడం జరిగిందని ఒకొక్క సమయములో సయ్యద్ అహ్మద్ అని మరికొన్ని సందర్భాలలో శంకరయ్య మొదలైన పేర్లతో వ్యవహరించేవాడని తెలుస్తున్నది.

ఈ అనుమానితుడు ఉభయ నగరాలలోని ప్రముఖ పెట్రోల్ మానె, రంగుల వ్యాపారస్తులను కలుసుకొని సరుకు సరఫరాచేయాలన్న ఉత్తరాలు చూపించేవాడని తెలుస్తున్నది.

ఈ విధంగా గత ఆరు మాసాల నుంచి యీతడు వ్యాపారం సాగిస్తూ మోసం చేసినట్టు 9 ఆరోపణలు (కేసులు) పోలీసుల దృష్టిలోకి వచ్చాయని తెలుస్తున్నది. హైదరాబాదు నికింద్రాబాదు నగరాలలోని పెట్రోల్ వ్యాపారులు చేసిన ఫిర్యాదుల ఆధారంగా పోలీసు సిబ్బంది యీ విషయంలో దర్యాప్తు చేసి యీ ఘరానా వ్యక్తిని అరెస్టు చేయటము జరిగింది.

ఇతడు జంటనగరాలలోని వివిధ సంస్థల పేర్లతో లెటర్ హెడ్లను అచ్చువేసుకొని వాని సాయంతో 8 మందిని నమ్మించి మోసము చేయటము జరిగిందని తెలుస్తున్నది.

సైఫాబాదు, నారాయణగూడా, సుల్తాన్ బజారులలోని పెట్రోలు బంకుల యజమానులను, దొంగ ఉత్తరాలను చూపి సికిందరాబాదులోని ముగ్గురిని మోసగించాడని అఫ్‌జల్ గంజిలోని రంగుల దుకాణదారును మరికొన్ని రంగుల దుకాణాలను మోసగించాడని తెలుస్తున్నది. ఈ సందర్భములో యింకా పోలీసు అధికార్ల దర్యాప్తు చురుకుగా సాగుతున్నది.

తెనుగు సాహిత్య వృద్ధికి ఆంగ్ల భాషా ప్రభావం

డా॥ కొత్తపల్లి వీరభద్రరావు గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రసంగం

హైద్రాబాద్, మే 18

గత వంద సంవత్సరాలుగా తెలుగు సాహిత్యంలో గణనీయమార్పు సాధించబడింది. ఈ శతాబ్దిలోని తెలుగురచయితలు కొత్త ఉత్సాహంతో కొత్త కొత్త ప్రక్రియల్ని శైలుల్ని చేపట్టి నిర్వహించారు అని కేంద్ర వర్క్సు శాఖమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో జరిగిన సాహిత్య సభలో పేర్కొన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం తెనుగు రీడర్‌గా పనిచేస్తున్న డా॥ కొత్తపల్లి వీరభద్రరావు రచించిన "తెనుగు సాహిత్యంపై ఆంగ్ల భాషాప్రభావం" అను గ్రంథాన్ని డా॥ గోపాలరెడ్డి యీ సభలో ఆవిష్కరించారు. ఈ గ్రంథం ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు అంకిత మీయబడింది.

తెనుగుభాషమీద ఇతర భారతీయ భాషలమీద ఆంగ్ల భాషా ప్రభావం గురించి కొందరు అంగీకరించకపోవడమేకాక వ్యతిరేకించవచ్చుగాక, ఏమైనప్పటికీ ఉన్నవిషయాన్ని పేర్కొడముతప్పుకాదు, పరస్పర ప్రభావాల వల్లనే భాషలు అభివృద్ధి అవుతాయి అని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. గత వందేళ్ళలో ఉన్న తెనుగు రచయితలంతా ఆంగ్ల విద్యాధికులే. వారిఆంగ్ల భాషాజ్ఞానం తెలుగులో వారి రచనల మీద ప్రతిఫలించి ఉండవచ్చు. దాని వల్ల తెలుగు సాహిత్యానికి లాభమే కలిగింది అని కూడా శ్రీగోపాలరెడ్డి తెలిపారు.

అనేక తెలుగు గ్రంథాల్ని ఆంగ్లంలోకి తర్జుమాచేసి అపురూపంగాఉన్న తెనుగు గ్రంథాల్ని సేకరించి తెనుగు నిఘంటువును రచించిన బ్రౌన్‌దొరకు శ్రీ గోపాలరెడ్డి యీ సందర్భంగా జోహార్లర్పించారు.

గ్రంథ రచయిత శ్రీ వీరభద్రరావు కృషిని మంత్రి ప్రశంసించారు. శ్రీ వీరభద్రరావు డాక్టరేట్ పట్టంపొందడానికి అందజేసిన "థీసిస్" యీ గ్రంథరూపంలో ముద్రింపబడింది. ఇంగ్లీషుభాషా ప్రభావంవలనే తెలుగుపై ఉర్దూ, ఉర్దూపై తెలుగు భాషా ప్రభావాల్ని గురించి పరిశోధించి గ్రంథాలు వ్రాయడానికి యీగ్రంథం ప్రోత్సాహకం కాగలదని శ్రీ గోపాలరెడ్డి ఆశించారు.

ఆంధ్ర సారస్వత పరిషదధ్యక్షులు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ ఇంగ్లీషును తొలగించరాదనే వారిలో తానొకడననీ అనేక రంగాలలో ముఖ్యంగా శాస్త్రీయ రంగంలో ప్రజల విజ్ఞాన విస్తరణకు ఆంగ్లభాష ఎంతగానో తోడ్పడుతున్నదనీ అన్నారు. ఆంగ్లభాషాభ్యసనంవల్ల భారతీయ భాషల ప్రగతి కుంటుపడుతుందనడం సరికాదనీ ఆంగ్లాన్ని తొలగిస్తే దేశభాషలు పైకి విస్తాయని ఆలోచించడం వృథాశ్రమ అనీ శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు.

పరిషదుపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు (ఎం.పి) ధన్యవాదాలు తెలిపారు.

అంగోలా విప్లవకారులకు ఆయుధాలు

కాంగో సైనికులు విక్రయిస్తున్నారట

లిస్బన్, మే 18

పోర్చుగీస్ సైనికులు మరియు శ్వేతజాతీయులు నివసించే ప్రాంతాలపై డైనమైట్ మరియు మటాడీరేవులోని సమితి దళాలు డిపోల నుండి దొంగిలించబడిన ఆయుధాలతో అంగోలా విప్లవకారులుదాడిచేస్తున్నారట. రెండు వారాలక్రితం వీరిని కాంగో సైనికులు సమితిదళాలనుండి స్వాధీన పరచుకున్నారు.

కాంగో సైనికులు అంగోలా తిరుగుబాటుదారులకు ఈఆయుధాల విక్రయించారట. మరికొన్నిటిని లియోపాల్డువిల్లిరాష్ట్రంలోని అబాకో పార్టీవారు ఈ తిరుగుబాటుదారులకు బహూకరించారు అంగోలాలోని ఉత్తరం మరియు ఈశాన్య ప్రాంతాలలో తిరుగుబాటుదారులకు ఈఆయుధాలే ఎక్కువగా కాన్పిస్తున్నాయి.

చేనేత పరిశ్రమకు మరికొంత సహాయం

న్యూఢిల్లీ, మే 18

చేనేత పరిశ్రమకు సహాయపడేందుకూ, సామాన్య ప్రజలు వాడుకచేసే వివిధ రకాల చేనేత వస్త్రాల ప్రస్తుత ధరలు నిలకడగా వుంచేందుకూ, 40 నెంబరు మించని మిల్లులలో తయారైన ప్రతి నూలు చిలపలలో విడుదల చేసినచో వాటిపై ఎక్సైజు సుంకం పూర్తి మినహాయింపు సౌకర్యాన్ని భారత ప్రభుత్వం లోగడే కల్పించిన సంగతి జ్ఞప్తికి తెస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తాలూకు ఆదాయపు వ్యవహారాల శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేసింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలావుంది: చేనేత పరిశ్రమకు మరికొంత సహాయం చేసే నిమిత్తం 40 నెంబరు మించిన నూలు కూడా చిలపలలో విడుదల చేసేసమయంలో కిలోగ్రాముకు 10 నయాపైసలు ఎక్సైజు పన్ను మినహాయింపును ఇప్పుడు నిర్ణయించారు, ఈ రకం నూలుకు ఇప్పుడు కిలోగ్రాముకు 5 నయాపైసల సుంకం మాత్రం చెల్లించాలి ఈ తగ్గింపు రేటు 1961 మే 12 నుంచి అమలులోకి వస్తుంది.

గ్రామాధికార్ల సమ్మె ఉపసంహరణకు నిర్ణయం

ప్రభుత్వం వీరి డిమాండ్ల పరిశీలనకు కమిటిని ఏర్పరచనున్నందున

హైదరాబాదు, మే 14

గ్రామాధికార్ల డిమాండ్ల పరిశీలనకు ప్రభుత్వంఒక కమిటిని వేయ నిర్ణయించిన ఫలితంగా ఆంధ్ర రాయలసీమల గ్రామాధికార్ల సంఘాలు తమ సమ్మెను విరమించాయి.

తెలంగాణా గ్రామాధికార్ల సంఘం గూడా ఇట్టి నిర్ణయానికే వచ్చినది. గ్రామాధికార్ల ప్రతిపత్తివారి వేతనాలు ప్రభుత్వపు మూడవతరగతి గుమాస్తాల స్థాయికి తెచ్చేవరకు వీరి వంశపారంపర్య హక్కులకు భంగం కల్గించరాదని ఈ సంఘాలు కోరుతున్నాయి.

ఈ మూడు ప్రాంతాల గ్రామాధికార్ల సంఘాలు ఈ నెలాఖరులోనో లేక వచ్చేనెల మొదటి భాగంలో సమావేశమైనవని తీసికరణ ప్రతిపాదనను పరిశీలిస్తాయి.

రాష్ట్రప్రభుత్వంగ్రామాధికార్లవంశపారంపర్యహక్కు సమస్యను సుప్రీంకోర్టు ఫుల్ బెంచికి నివేదించాలని గ్రామాధికార్ల ప్రతినిధి ఒకరు తెలిపారు వీరి వంశపారం పర్యహక్కులు రక్షణకై రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్రాన్నికోరుతూ రాష్ట్రశాసన సభ ఒక తీర్మానాన్ని చేయాలని కోరారు. ఈ వంశపారంపర్య హక్కుల రద్దుచేసే పక్షంలో నష్టపరిహారం ఇవ్వబడాలన్నారు.

గ్రామాధికారిపదవి వేలంవేసిన రోజులు

హైదరాబాదు, మే 18

నిజాం పరిపాలనా కాలములో గ్రామాధికారి పదవి (వతన్‌దారీ) వేలం వేయబడేది. ఎక్కువ పాటపాడిన వ్యక్తికి ఆ పదవి లభించేది.

ఈ విషయాన్ని తెలంగాణా గ్రామాధికారుల సంఘ సభ్యుడు శ్రీ కె. జగన్మోహన్ రావు తెలుపుతూ తాను ఆనాజ్‌పూర్ గ్రామాధికారి పదవిని రు. 1200 కు కొనుక్కొన్నానన్నారు. ఈ గ్రామాధికారులు యాజమాన్య పు హక్కులు కలవారు కాబట్టి వతన్‌దారిని తొలగించే వీలు లేదనీ తన విషయము లోనే ఒప్పందల లేకుండా నష్టపరిహారము ఇవ్వకుండా తొలగించరాదనీ ఆయన పేర్కొన్నారు.

సీలేరు డైవర్షన్ డాం నిర్మాణం ఆపివేత

ఒరిస్సా ప్రభుత్వం కోరినటుల వెల్లడి

భువనేశ్వర్, మే 18

ఎగువ సీలేరు ప్రాజెక్టునిర్మాణ సందర్భంగా గుంటెవాడ వద్ద డైవర్షన్ కట్టను కట్టరాదని 2 ప్రభుత్వాలమధ్య ఈకట్టయొక్క ఎత్తును గూర్చి పరిష్కారము కుదిరేవరకు నిర్మాణపు పనులఆపివేయవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒరిస్సా ప్రభుత్వము కోరినది.

భారత ప్రభుత్వానికి ఒరిస్సా ప్రభుత్వం ఈవిషయాన్ని తెల్పినది.

1959 సెప్టెంబర్‌లో ప్లానింగ్ కమిషన్ పనుపున ఆంధ్ర, ఒరిస్సా ముఖ్యమంత్రులమధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి జాలిమేలా లేక గుంటెవాడవద్ద బహుళ ప్రయోజనాత్మకమైన డాము నిర్మాణానికి అంగీకరింపబడినది. జాలిమేలా ఒరిస్సాలోపల గుంటెవాడ ఈరెండు రాష్ట్రాల సరిహద్దులవద్ద ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలైవర్షన్ డామ్ ఎత్తు నదినీటి మట్టానికి 84 అడుగుల ఎత్తు ఉండాలని వాంఛిస్తున్నదని ఒరిస్సా ప్రభుత్వం దీనికి అంగీకరించడంలేదని ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఒరిస్సా ప్రభుత్వం ఈఎత్తు తగ్గించాలనికోరుతున్నది.

తాజ్ పవర్ లూమ్స్
* బలిష్టమైన అత్యధునాతన పద్ధతులలో తయారు చేయబడినవి.
* పెద్ద పెద్ద టెక్స్‌టైల్ మిల్లులలో ఉపయోగించు మగ్గములకంటె శ్రేష్ఠమైనవి.
* చేనేత పనివారలచే మెప్పుపొందు చున్నవి.
* సరసమైన ధరలు:
వివరములకు:-
తాజ్ టెక్స్‌టైల్స్
ఇంజనీర్స్ అండ్ ఫౌండర్స్
ఆఫీసు:- 5, పార్కర్ ఛాంబర్స్, ఖాండియవీధి, బొంబాయి-3.
వర్క్‌షాప్:- శుక్లాజీ వీధి, జైరాజ్‌భాయ్ లేన్, బొంబాయి-3.
(Saba)

డాక్టర్ ఎం. కె. పండిత్

ప్రిన్సిపాల్ మేడిచల్ కాలేజి మొహతిమిం ఉస్మానియా అనువత్రి పెట్టెడ్డు యిట్లు వ్రాయుచున్నారు: నేను గత కొలది దినములలో డాక్టర్ లు ఖ్మాన్ గారిని కలియుట తటస్థించినది. వారిచే నా కంటి పరీక్ష చేయించితిని ఎదుకన నా కంటి అద్దముల వలన బాధచెందుచుంటిని. నాకంటి పరీక్ష చేసినందుకుగాను నాకు తృప్తికలిగి ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాటి సందేహము లేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష చేయు పద్ధతిగది)లో చాలనేర్పరి. నేను నా మిత్రులద్వారా వారి సంగతి విని నా వయస్సుకు అనువగు మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని. నా నమ్మకము నిజమని రుజువైనది. వారు పరీక్షించి యిచ్చిన అద్దములు ఇపుడు వాడుచున్నాను. చాల నమ్మకమైనవి. నా కండ్లకొరకు వారు యిచ్చిన అద్దములు చాల లాభకరమైనది. వీరి ప్రతి పని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాల కాలము ప్రజా సేవ చేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక కళ మరియు డాక్టర్ గారు యీ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె పండిత్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి. ఎం. టి. బి. డి.)
కాచీగూడ స్టేషన్ రోడ్డు,
హైద్రాబాద్.

మధ్యప్రదేశ్‌లో దొంగల దోపిడికి గురయ్యే ప్రాంతాలు

భోపాల్, మే 13

మధ్యప్రదేశ్‌లో దోపిడి దొంగల పీడనకు తరచుగా గురయ్యే ప్రదేశాలలో రాకపోకల సౌకర్యాల అభివృద్ధి వరచడానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వము అభ్యర్థించినది.

ఈ ప్రాంతాలలో వేయి మైళ్ళ పొడవు రోడ్డు పెక్కు ప్రాంతాలలో బ్రిడ్జిల నియామకానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది.

సైన్యంలో ప్రమోషన్‌లు

న్యూఢిల్లీ, మే 13

నలుగురు సైనిక అధికారులు భారతప్రభుత్వము లెఫ్టినెంట్ జనరల్‌లుగా ప్రమోట్ చేసినది.

ఈ విధముగా ప్రమోట్ చేయబడినవారు మేజర్ జనరల్ ఎస్. హెచ్. ఎఫ్. జె. మానెక్ షా కలరు. వీరు వెల్లింగ్‌టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కళాశాల కమాండెంట్. మిగతవారు మేజర్ జనరల్ టి బి. హెండర్‌సన్ బ్రూక్స్ మేజర్ జనరల్ విక్రమ్ మేసింగ్ మేజర్ జనల్ ఆర్. కె. కోబార్ కలరు.

పాకిస్తాన్-ఫార్మోసాలకు యు.ఎస్. ఋణాలు

వాషింగ్‌టన్, మే 13

పాకిస్తాన్-ఫార్మోసాలకు యునైటెడ్ స్టేట్సు 9వందల లక్షల డాలర్ల ఋణాల మంజూరు చేసినది.

ద్రవ్యనిధివారు పాకిస్తాన్ పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి కార్పొరేషన్‌కు 750 లక్షల డాలర్ల ఋణాన్ని ఇచ్చినది.

...—

కీ. శే. కె. రామారావు అస్థికల నిమజ్జన

విజయవాడ, మే 13

నేషనల్ హెరాల్డు మాజీ సంపాదకుడు కె. రామారావు అస్థికలు నిన్న ఉదయము ఆయన పెద్దకుమారుడు కె. ప్రతాప్ చే కృష్ణానదిలో నిమజ్జనం చేయబడినవి. ఈ అస్థికలలో కొంత భాగము ఈ వర కే రాజమండ్రివద్ద గోదావరిలో కలుపబడినది.

...—

దుర్గాపూర్‌లో పెనుగాలి

ముప్పదిమందికి గాయాలు

దుర్గాపూర్, మే 13

దుర్గాపూర్ కుపరిసరప్రాంతాలపై గంటకు 6 మైళ్ళ వేగంతో పెనుగాలి వీచడంవల్ల ఒక స్త్రీతోసహా 30 మంది గాయపడినారు. దుర్గాపూర్ ప్రాంతంలో పెక్కుచెట్లు కూలిపడినవి గుడిసెలు కచ్చాయిండ్లకప్పులు ఎగిరిపోయినవి.

ఇంకా దుర్గాపూర్‌లో టెలిఫోను టెలిగ్రాఫ్ తీగెలు స్తంభాలు కొన్ని కూలిపడటం మూలముగా చుట్టుకొని పోయి ఈసంబంధాలకు అంతరాయం కలిగింది.

ప్లవ సం॥ వైశాఖ బ॥ అమావాస్య
రా. 10-24 భరణి ప. 3-45
యో. ప. 3-59 మొ: 5-37 వరకు
(శాలివాహన శకము: 24-2-1883)
14-5-1961 ఆదివారము

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ శు॥ పాడ్యమి
రా. 10-18 కృత్తిక సా. 4-12
వర్జ్యం లేదు
(శాలివాహన శకము: 25-2-1883)
15-5-1961 సోమవారము

"ఈ లోకము దుఃఖ బహుళ మాలోకము
భూరి సుఖ నిరంతర మందే జాలియును లేక
యొండొరుతో లెస్సగ బొంది యుండుదురు
జను లనఘా.

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
14 మే 1961
ఆదివారము

మశూచి, మలేరియాల నివారణ

హైద్రాబాదు నగరములో యీవారము మశూచి వ్యాధి నివారణ టీకాల ఉద్యమము ప్రారంభమైనది. ఇంతకు పూర్వము రెండు పర్యాయములు యీఉద్యమము కొనసాగింపబడియుండెను. మూడవ పర్యాయము ప్రారంభమైన యీటీకాల ఉద్యమము నలుబది రోజులు కొనసాగగలదనియు, యిందులో మూడు లక్షలమందికి టీకాలు వేయుట జరుగగలదనియు తెలియుచున్నది. జంటనగరాలలో అమలు జరుగుచున్న యీ పథకానికి మ్యునిసిపల్ కార్పొరేషన్ ఆర్థిక సహకారము నిచ్చుట ముదావహము. రాష్ట్ర ప్రభుత్వము యిందుకు తగిన ఆర్థికసహాయము చేయుచున్నది. ఈ విధముగా మూడవ పర్యాయము నిర్వహింపబడుచున్న యీ ఉద్యమము ఫలితముగా ఉభయ నగరాలకు నిర్ణయించిన పథకము పూర్తిగా అమలు కాగలదనియు, యిందువలన మశూచి నివారణ సంపూర్ణముగా జరుగగలదనియు ఆశింపబడుచున్నది.

ముఖ్యముగా వేసవి కాలములో మశూచి ప్రజలను హెచ్చుగా బాధించుచుండును ఘోరమైన యీ వ్యాధిని పూర్తిగా నివారించవలసిన అవశ్యకత యెంతయో కలదు. ఈ వ్యాధి నివారణ సమస్యలను పరిశీలించుటకు కొంత కాలము క్రింద భారత ప్రభుత్వము ఒక ప్రవీణుల సంఘమును నియమించి యుండెను. ఆ ప్రవీణుల సంఘము యీ విషయమై చేసిన సూచనలను దృష్టిలో నుంచుకొని, రాష్ట్రప్రభుత్వము రెండు సంవత్సరాలక్రింద అనగా 1959 సంవత్సరమున ఒక సమగ్రమైన పథకమును రూపొందించినది. ప్రస్తుతము నగరములో నిర్వహింపబడుచున్న ఉద్యమము యీ పథకములో నొకభాగమైయున్నది. పల్లెప్రాంతాలలో యీవ్యాధి అత్యంత భయంకరమైయున్నది. అందు చేత గ్రామీణ ప్రాంతాలలో యీ వ్యాధి నివారణకు సకాలములో తగు చర్యలు తీసికొనుట జరుగగలదని ఆశించుచున్నాము.

ప్రతి సంవత్సరము ప్రజలను బాధించు మరొక వ్యాధి మలేరియా. కొన్ని విదేశాలలో మలేరియావ్యాధి పూర్తిగా నివారింపబడినది. మన దేశములో యీ వ్యాధిని సంపూర్ణముగా నిర్మూలించుటకు గట్టిచర్యలు తీసుకొనవలసియుండును. ప్రపంచఆరోగ్య సంస్థ సహకారము యీవ్యాధి నిర్మూలన కార్యక్రమానికి లభించుచున్నది. ఈ సహకారమును సంపూర్ణముగా వినియోగించుకొనవలసియుండును. తగినకట్టుదిట్టాలు సక్రమముగా జరిగినచో మలేరియావ్యాధి నిరోధము కష్టమైన కార్యముకాదు. అభివృద్ధి చెందిన ఐరోపా దేశాలలో మలేరియా, ప్లేగు, కలరా మొదలైన వ్యాధులు పూర్తిగా నివారింపబడిన నిదర్శనాలు మనకు కనుపించుచున్నవి. మన దేశములో ఆ పద్ధతులమీద కృషి జరిగినచో మలేరియా వ్యాధి నిరోధము కష్టసాధ్యము కాజాలదు.

పల్లెప్రాంతాలలో సకాలములో ఔషధము లభించని ఉదాహరణలు యీ నాటికి నియెన్నియో కనుపించుచున్నవి. ఆరోగ్యశాఖ యీవిషయమై యితోధిక శ్రద్ధతో పని జేయవలసి యుండును. పరిశుభ్రతను పాటించి, తగు నివారణ చర్యలను తీసికొనినచో యీ వ్యాధుల వలన ప్రజలకు కలుగుచున్న కష్టనష్టాలను నివారించవచ్చును. ఆరోగ్య శాఖ నిర్ణీత కార్యక్రమముతో ముందడుగు వేయవలసియుండును. ప్రజల సహకారము యీ కార్యక్రమాలకు సంపూర్ణముగా లభించవలసియుండును. మన స్థానిక స్వపరిపాలనా సంఘాలు యీ మార్గములో మంచి కృషిజేయుటకు అపారమైన అవకాశాలు కలవు. నివారణ చర్యల ద్వారా నిరోధింపదగిన వ్యాధులను మన దేశమునుండి పూర్తిగా తొలగించుటకు గట్టి యేర్పాటులుగా వించుటలో ప్రమత్తత యెంతమాత్రము అభిలషణీయము కాజాలదు.

పంజాబీ సూబాపై నెహ్రూతో సంప్రదింపులు

న్యూఢిల్లీ, మే 13

పంజాబ్ రాష్ట్రసమస్యపై ప్రధాని నెహ్రూ సంత్ ఫతేసింగ్‌ల మధ్య నిన్న సాయంత్రం రెండున్నర గంటలసేపు సంప్రదింపులు జరిగినవి.

ఫతేసింగ్ ప్రధాని నెహ్రూ ఇంటి నుండి గురుద్వారా రకాబ్‌గంజ్‌కు వచ్చిన తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సంప్రదింపులు క్లిష్టమైన దశలో పడ్డాయని మాస్టర్ తారాసింగ్ చెప్పారు. — —

ఖిలాయ్ కార్మికులకు గాయాలు

రైల్వే లైన్సునుండి బొగ్గు తీస్తుండగా జరిగిన సంఘటన

రాయ్‌పూర్, మే 13

రైల్వే లైన్సునుండి బొగ్గును తోడ్తుండగా ప్రమాదానికి లోనయి ఖిలాయ్‌లోని కోక్ ఓవెన్ సెక్షన్‌కు చెందిన కార్మికులలో పదుచుపోగా పదిమందిగాయపడినారు. స్టేషన్‌లోని రైల్వేవాగెన్‌లుకొన్ని అస్మాత్తుగా స్పీడ్‌ఎక్కడంతో ఈ ప్రమాదం సంభవించినది. ఈ వాగెన్‌లు ముడిఇనుముతో నింపబడినవి.

గాయపడినవారు ఆస్పత్రిలో చేర్పబడినారు. ప్రమాదకారణం దర్యాప్తు చేయబడుతున్నది.

— ...

ఉపాధ్యాయుల సమ్మె విరమణ

టెహరాన్, మే 13

గత పదిరోజులనుండి అధిక వేతనాలకై సమ్మెచేస్తున్న ఇరాన్ ఉపాధ్యాయులు తిరిగి పనిలోకి ప్రవేశించ నిర్ణయించుకున్నారు.

ప్రభుత్వము వీరివేతనాల హెచ్చింపునకు ఇతరకోర్కెల పూర్తిచేయడానికి అంగీకరించినది.

స్త్రీలు, బాలికలవిద్యాభివృద్ధికి హెచ్చు కేటాయింపులు

స్త్రీ విద్యా జాతీయ మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ మే, 13

స్త్రీలు, బాలికల విద్యకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమానికి తృతీయ ప్రణాళికలో హెచ్చుకేటాయింపు వుండాలనీ, అప్పుడే ప్రణాళికలోని లక్ష్యాన్ని సాధించడానికి వీలవుతుందనీ స్త్రీ విద్యా జాతీయ మండలి బుధవారంనాడు యిక్కడ సమావేశమై సిఫార్సుచేసింది.

తృతీయ ప్రణాళికాకాలంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాన్ని అమలు జరుపడానికి ప్రభుత్వం నిర్ణయించినందున ప్రాథమిక విద్యాదశలో కనీసం 94 లక్షల మంది బాలికలను చేర్చుకోవలసిన అవసరం వున్నదనీ, అప్పుడే తృతీయ ప్రణాళికాకాలంలో తలపెట్టినది చతుర్థ ప్రణాళికా కాలంలోనైనా సాధించడానికి వీలవుతుందనీ పేర్కొన్నారు,

స్త్రీలు, బాలికల విద్య ప్రత్యేక కార్యక్రమానికి కేటాయించిన 11 కోట్ల రూపాయలు చాలవనీ, ఈ విషయాన్ని జాతీయాభివృద్ధి మండలి అధ్యక్షుని ఎదుట వుంచాలనీ, ఈ విషయంలో అమలుజరిపిన కోటా మొత్తం విద్యాకార్యక్రమ వ్యయానికి సరైన నిష్పత్తిలో వుండాలని కూడా వారు సిఫార్సుచేశారు.

అఖిల భారత ప్రాథమిక, మాధ్యమిక విద్యామండళ్ళు, కేంద్ర విద్యా సలహా సంఘం, రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశము సిఫార్సు చేసినప్పటికీ, ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని కేంద్ర ప్రతిపాదిత రంగములో చేర్చడము జరగలేదనీ, తృతీయప్రణాళికా కాలములో ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఈ పథకము చాల సంతృప్తికరముగా అమలు జరిగినదనీ, సప్లిమెంటరీ బడ్జెటులో ధనాన్ని కేటాయించి దానిని పునరుద్ధరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. స్త్రీ విద్యా పథకాలు స్వచ్ఛంద సంస్థల సహాయముతో సాధ్యమైనంత వరకూ అమలు జరపాలన్నారు.

బాలికలకు పాలిటెక్నిక్కులు

తృతీయ ప్రణాళికా కాలములో బాలికలకు 27 పాలిటెక్నిక్‌లను నెలకొల్పడానికి కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ, ఉచితమైన స్వచ్ఛంద సంస్థల సహాయముతో ఈ పథకాన్ని అమలు జరపాలని కోరారు.

కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ నెలకొల్పిన పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు సంతృప్తికరముగా అభివృద్ధి చెందినందుకు హర్షాన్ని ప్రకటించి ప్రతి రాష్ట్రములోని అట్టి సంస్థలలో ఒకటి, రెండు స్త్రీలకు ప్రత్యేకించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. స్త్రీలకు పనికివచ్చే వృత్తులనే అందులో ప్రవేశపెట్టాలన్నారు.

ఇళ్ళలోనూ, వెలుపలా కూడా తీరిక సమయాలలో పనిచేయడానికి స్త్రీలకు అవకాశాలు కల్పించాలనీ, కేంద్ర ఆరోగ్యసాధక సంఘం వచ్చే సమావేశానికి ఒక పథకం రూపొందించాలన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో మాధ్యమిక, సెకండరీపాఠశాలలలోని విద్యార్థినులకు హాస్టళ్లు నిర్మించే పథకాన్ని కొనసాగించాలనీ, 1961-62 లో జిల్లాకు ఒక హాస్టలు చొప్పున మంజూరు చేయాలనీ సిఫార్సుచేశారు.

ఆడ టీచర్లకు శిక్షణ

వివిధ రాష్ట్రాలలోనూ ఆడటీచర్ల సంఖ్యను ఎక్కువచేయడానికి సంతృప్తికరమైన కృషిజరగలేదనీ, ప్రాథమిక విద్యాదశలో వీలైనంతవరకూ స్త్రీలనూ అధ్యాపకులుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం చేసినదనీ, 6-11 సంవత్సరాల మధ్యవయస్సుగల వారికి ఉచిత విద్యాసౌకర్యాలు కల్పించనున్నందున బాలికలనే ఎక్కువగా తీసుకోవలసి వున్నదని అన్నారు. జాతీయ మండలి సూచించిన పద్ధతిలో స్త్రీ విద్యా రాష్ట్ర మండళ్ళను నెలకొల్పినందుకు హర్షం వెలిబుచ్చారు. ఇప్పటికి అట్టిమండళ్ళు 14 వున్నాయనీ, అందులో 9 మండళ్ల అధ్యక్షులు అధికార స్త్రీలనీ, అందుకు చాల సంతోషిస్తున్నామనీ పేర్కొన్నారు.

— —

పూనా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షత

పూనా, మే 13

పూనా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. జి. కార్వే ఈ నెల 16 నుండి ఉపాధ్యక్ష పదవి నుండి వైదొలగుతున్నారు. జూన్ ఆఖరులోగా యూనివర్సిటి కోర్టు ప్రత్యేక సమావేశం జరిగి నూతన వైస్ ఛాన్సలర్ ఎన్నుకోబడుతాడు.

బల్గేరియాలో టాగూర్ శతజయంత్యుత్సవాలు

బుఖారెస్టు, మే 13

బల్గేరియా ప్రజలు టాగూర్ శతజయంత్యుత్సవాని పెద్దఎత్తున జరుపడానికి సన్నాహమవుతున్నారు. దేశమంతటా జయంత్యుత్సవాలను జరపడానికి ఒక జాతీయ సంఘం యేర్పాటయింది. అందులో ప్రముఖరచయితలు, ఇతరులు సభ్యులుగావున్నారు. ఈసందర్భంగా, రాజధానీనగం సోఫియాలో, ఒక పెద్ద నాటకశాలలో సభ జరుగుతుంది నగరాలలోనూ, గ్రామాలలోనూ శాంతిసంఘాలు, సాంస్కృతిక సంస్థలుకూడా యీ జయంత్యుత్సవాలను జరుపుతాయి. టాగూర్ జయంత్యుత్సవసందర్భంగా "గోరా" నవల చక్కటి ప్రచురణ వెలువడుతుంది.

అంతేకాకుండా టాగూర్ రచనలను కొన్నిటిని ఎంచి రెండు సంపుటాలుగా ప్రచురిస్తారు. ఈ శతజయంత్యుత్సవ సమయంలో, భారతదేశపు పంట అయిన అమరజీవి రవీంద్రనాథ్ టాగూర్ పట్ల బల్గేరియన్ ప్రజలు తమ పరిగాఢ గౌరవాభిమానాలనుమరొకసారి ప్రకటిస్తారు.

టాగూర్ శతజయంత్యుత్సవం జరుపుకోవడంలో భారతీయ, బల్గేరియన్ ప్రజలకు ఒకేవిధమైనభావాలు ఉత్తేజం కలిగిస్తున్నాయి. ప్రతిభావంతులూ, శాంతిప్రియులైన యీ ఉభయదేశాలప్రజలను మరింత సన్నిహితంగా తీసుకురావడానికి యిది తోడ్పడుతుంది.

— —

వ్యవసాయకార్మికుల వేతనాలు

వ్యవసాయఉత్పత్తులధరలగూడా నిర్ణయించాలని

శ్రీ రాజగోపాలనాయుడు

హైద్రాబాద్, మే 13

వ్యవసాయ ఉత్పత్తుల కనీస ధరల నిర్ణయించడం, వ్యవసాయ కార్మికుల కనీసవేతనాలనిర్ణయించడం ఐండికి ముందుగా కాక వెనకాల గుర్రాన్ని కట్టడం వంటిదని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ స్వతంత్రపార్టీ డిప్యూటి లీడర్ సి. రాజగోపాలనాయుడువర్ణించారు.

వ్యవసాయకూలీల వేతనాలగూర్చి ఏదైనా శాసనంచేసేముందు ఈ రెండు విషయాల ప్రభుత్వందృష్టిలోకి తీసుకోవడం అవసరమని వీరన్నారు.

హైద్రాబాద్ ట్రేడ్ అసోసియేషన్

సమావేశ నిర్ణయాలు

హైద్రాబాద్, మే 13

ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్‌టాక్స్ చట్టాన్ని పూర్తిగా పరిశీలించడానికి వీలుగా స్వతంత్ర ప్రతిపత్తిగల సంఘాన్ని నియమించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ హైద్రాబాద్ ట్రేడ్ అసోసియేషన్ నిన్న ఒక తీర్మానంచేసింది. ఈసంఘంలో, వ్యాపారసంస్థలకు చెందిన సభ్యులను నియమించాలని తీర్మానంలోకోరింది.

నిన్న శ్రీ ఆర్. అమలోక్ చంద్ అధ్యక్షతన జరిగిన స్థానిక ట్రేడ్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశములో వర్తకులకు చెందిన సిబ్బంది కోరే కోర్కెలను యెదుర్కొనే ఇబ్బందులను పరిష్కరిస్తూ కార్మిక శాఖ నిర్ణయాలను చేయుటకుముందు అనుకూలురైన అధికారులతో కూడిన సంఘాన్ని కాని, యేజెన్సీనిగాని ప్రభుత్వము నియమించాలని సూచిస్తూ మరో తీర్మానము చేయబడినది.

తీర్మానములో, కార్మిక శాఖాధికారులు వ్యాపారస్తులమంచి భోగట్టాను సేకరించే సమయంలో వాణిజ్యరంగానికిచెందినవ్యక్తులుయిబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొనబడినది.

తర్వాత సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీమహమ్మద్ అయూబ్‌యూనస్ ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీఆర్. అమలోక్ చంద్, కార్యదర్శిసహాయకార్యదర్శులుగా శ్రీయుతులుబనార్సీలాల్ గుప్తా ఎం.యి. హరూన్‌లు కోశాధికారిగా తారాచంద్ అగర్వాల్ ఎన్నికైనారు. ఇంకా 9మంది కార్యవర్గసభ్యులుగా నియమితులైనారు. — —

వనపర్తి బ్లాక్ సమితి అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక

వనపర్తి, మే 13

వనపర్తి బ్లాక్ పంచాయతీ సమితికి చెందిన 48 మంది సభ్యులలో 40 మంది సమితి కార్యాలయంలో ఈనెల 10 వ తేదీ ఉదయం రిజిస్ట్రేషన్ డివిజనల్ ఆఫీసర్ అధ్యక్షతన సమావేశమై సమితి అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు శ్రీయుతులు ఎం.జగన్నాథరెడ్డి, ఎం. జయరాములును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

క్రొనీడల పిడుగులు

ఎన్నికల పోటీ - పదవుల వేట!

★

అన్ని రంగాలలో అభివృద్ధి ద్వారాలు పెళ్ళునా విచ్చుకొనేలా చేయడానికి ఈఆధునిక యుగంలో కనిపెట్టబడిన సాధనం ప్రజాస్వామ్యమైతే అట్టి ప్రజా స్వామ్యం సజీవముగా చైతన్యవంతముగా ఉన్నదనడానికి ప్రబల నిదర్శనం పార్టీలలోను ప్రభుత్వంలోను వివిధ పదవులకు అధికారాలకై కాన్పించే కుస్తీపట్లు అని చెప్పాలి. మన భారతీయ ప్రజాస్వామ్యానికి ప్రత్యేకతలు, విశిష్టతలుఉన్నాయి; కావునఈకుస్తీపట్లు ప్రోచ్చన్నంగా సాత్వికముగా అహింసాయుతంగాఉంటాయేకాని రచ్చలండకెక్కవు అన్ని వేళ్ళలా. పోటీతత్వము నేది మంచిది, ఆరోగ్యకరమయినదని నాఅభిప్రాయము. పోటీ అనేది ప్రజాస్వామ్యములో ఖుజలప్రయోగంకుస్తీపట్లద్వారా కాక ఎన్నికలరూపంలో ఉంటుంది. ఈ ఎన్నికలద్వారా ఎవరు లేక ఏ పార్టీ అభ్యుదయగామి, ఏదికాదు? ఎవరికి ప్రజల ఆదరం అభిమానం సానుభూతి ఉన్నది, ఎవరికి లేదు అనేది తేల్చుకోవచ్చును. ఇందువల్ల వాస్తవముగా కన్ను సొట్టపోవడం నడుం విరగడం అనేది ఉండదు ఆర్థికముగా తప్ప.

ప్రజాస్వామ్యం ఓటుహక్కును ప్రసాదించడంతో ప్రజల కోర్కెలకు లోటు లేకుండా ఉన్నది. మెడకాయమీద తలకాయ ఉన్న ప్రతి ఒక్కరూ ఓట్లతో అధికారపుకోటల్లోకి ప్రవేశించాలని చూస్తారు. ఈ కోటలనేవి అంచెలవారిగా గ్రామ పంచాయత్‌లు, సమితులు, జిల్లా పరిషత్తులు, శాసన సభలు, పార్లమెంటు. ఈ విధముగా పైపైకి పోయి చిటారు కొమ్మలపై ఎక్కికూర్చోవాలని ప్రతిఒక్కరు ఆశాంక్షిస్తారు. ఐతే ఇది అందరికిఎలా సాధ్యమౌతుంది? అంతా అధికారపుఅందలాల ఎలా ఎక్కికూర్చొనగల్గుతారు? అందువల్లనే అధికార వికేంద్రీకరణ, కాదు కాదు పరిపాలనా వికేంద్రీకరణ అనే పరమ ఆశయం చేపట్టబడింది.

మనకు నాయకులు, ఉపనాయకులు కొదువ లేదు. అవును ఎందుకు ఉండాలి? ఉండకూడదు కూడా. మన అదర్శాలు ఉదాత్తమయినవి. ఉత్తమమైనవి. సహకారం, సహజీవనం, సహాధ్యక్షత, సమన్వయ భావం, శాంతి సామరస్యాలు ఎప్పుడూ వల్లవేస్తుంటాం. ఇప్పుడు సహ ఉప నాయకత్వాన్ని గూడా సృష్టించబోతున్నాం. ఏకత్వంలో భిన్నత్వం, భిన్నత్వంలో ఏకత్వం అనేది ఈ విధముగా పెనవేసుకొని పోతుండటం శుభ లక్షణమని సంక్షేమరాజ్యస్థాపనసోషలిస్టువ్యవస్థా నిర్మాణంలో ప్రధాన చక్ర అసిలిజ్జులు పేర్కొంటున్నారు. పార్టీలోను ప్రభుత్వంలోను పదవుల పెంచుతూ పోవడంవల్ల ప్రజాస్వామ్యం వట్ల విశ్వాసం ఉత్సాహము శతధా ఇనుమడిస్తున్నది మనకు.

జాతీయ రంగంలో విప్లవాత్మకము ఆశ్చర్యకరమైన పరిణామాలతీసుకోరావడానికి ఈనాయకత్వాలను వీలయినంత విశాలతరముగా విస్తృతపరచడం ప్రజల ప్రయోజనాల రక్షణకు పరమ ఆవశ్యకమని అంతా భావిస్తున్నారు. ప్రజాసేవ చేయడానికి పదవులనేసాధనాలుగా తీసుకోరాదని పదవులలో లేకపోతేనేం నిస్వార్థంగా నిజాయితీతోసేవ చేయవచ్చునని కొందరు అప్పుడప్పుడు అంటున్నా అవి అధికారం కొరకు ప్రయత్నించి విసిగి వేసారి పదవులు లభించనందువల్ల వచ్చిన వైరాగ్యపుమాటలే కాని అన్యథా కాదు.

తమ పార్టీకి జాతికి నిస్వార్థంగా సేవ చేయాలనే ఆశాంక్ష ప్రజాస్వామ్య యంత్రాంగాన్ని యమస్పీడ్‌తో నడుపాలనే ఆతురత నాయకులకు ముఖ్యముగా ఎన్నికలకు ముందు పెరుగడం సహజం. ప్రజా సేవకై తమ జీవితాల అంకితం చేయడానికి దేశానికై ఆత్మార్పణం చేయడానికి వీరు ఇంతగా పోటీ పడటము మనఅదృష్టముగాను, నోములపంటగాను భావించ వచ్చును. ఈ పోటీతత్వంవల్ల దేశ సేవా సమర్థత నూటికినూరుపాళ్ళు పెరుగకమానదు వివిధ స్థాయిలలో పదవులను నాయకత్వాలను పెంచడానికి ఈ మధ్య ఒక నివుణుల కమిటి వేయబడినదని దాని సిఫారసులు వచ్చే ఎన్నికల తర్వాత అమలుపరచబడుతాయని రూఢియైన వార్త. ఇప్పుడే ఈ సిఫారసుల అమలు చేపట్టబడకపోవడానికి వచ్చే ఎన్నికలవరకు వేచిఉండదలవడానికి ప్రధానకారణం ఆఎన్నికలలో ప్రజల నిరక్షరాస్యత మూలముగా ఓడిపోయేవివిధ నాయకోత్తముల అపూర్వ అనుభవాన్ని శేముషీధురీణతనువినియోగించుకొనదలవడమేనని తెలుస్తున్నది. ఆవిధముగా జాతికికలుగబోయే ఘోరమైన నష్టాన్ని నిరోధించడము ప్రతిఒక్కరికి దేశ సేవ చేయడానికి ఛాన్సు ఇవ్వడము జరుగుతుంది అవసరమైతే వివిధ పదవులను రొటేషన్ ద్వారా ప్రతి ఒక్కరు పొందవచ్చు

1962 లో ఎన్నికల తర్వాత కేంద్రంలోను రాష్ట్రాలలోను ఏ పార్టీ అధికారంలోనికి వచ్చినా పదవుల స్వరూప స్వభావాలు ఇలా ఉండగలవని ఊహించబడుతున్నది. కేంద్రంలో ఇద్దరు డిప్యూటి ప్రధానులు, ఉత్తర దక్షిణ తదితరమండలాలకు ఒకొక్క ఉప ప్రధాని నియమింపబడుతారు. ప్రతిరాష్ట్రానికి ఇద్దరేసి చొప్పున డిప్యూటిగవర్నరులు నియమింప బడుతారు. కేంద్రములో ఇప్పటికే కావలసినంత మంత్రి, డిప్యూటి మంత్రులు క్యాబినెట్ స్థాయి లేని మంత్రులు ఉన్నందున, పోర్టుఫోలియోలు లేని మంత్రులు, జాయింట్ డిప్యూటి మంత్రులు, సబ్ డిప్యూటిమంత్రులు, అసిస్టెంట్ డిప్యూటి మంత్రులు, అడిషనల్ డిప్యూటి మంత్రులు వేయబడుతారు. పార్లమెంటరీ సెక్రెటరీల విషయంలోను ఇదే డిప్యూటి, జాయింట్ డిప్యూటి, సబ్ డిప్యూటి, అసిస్టెంట్ డిప్యూటి, అడిషనల్ డిప్యూటి సెక్రెటరీలు వేయబడగలరు.

కేంద్రంలో ఉండే సబ్ సాంప్రదాయాలన్నీ ఎకాయెకి రాష్ట్రాలకు దిగుమతి కావలసిందే కావున రాష్ట్రాలలో గూడా రకారకి ఇట్టి పదవులు సృష్టింప బడతాయని ఎట్టి అనుమానాలు అవసరం లేకుండానే అంచనా వేసుకోవచ్చును. ఏదో కొన్ని రాష్ట్రాలలో తప్ప అన్ని రాష్ట్రాలలో ఉపముఖ్యమంత్రులు లేరు. కావున మన ఆదర్శాన్ని తీసుకొని ఇతర రాష్ట్రాలలో ఉపముఖ్య మంత్రులు వెలియడమే కాక ప్రతి ఉపముఖ్యమంత్రికి ఇద్దరేసి డిప్యూటి ఉపముఖ్యమంత్రులు ప్రతి డిప్యూటి ఉప ముఖ్యమంత్రికి ఒకరో ఇద్దరో జాయింట్ డిప్యూటి ఉపముఖ్యమంత్రులు ఇంకాఅవసరమైతే సబ్‌లు, అసిస్టెంట్‌లు, సబ్ అసిస్టెంట్‌లు, అడిషనల్ సబ్ అసిస్టెంట్లు వెల్లివిరుస్తారు. ఈ విధంగా ఉనికిపుట్టలా ప్రజాస్వామ్యము పదవులసృష్టించి అధికారదాహాన్ని తీర్చి ప్రజాసేవకులత్వప్తిపరచగలరు రాష్ట్రాలలోను కేంద్రంలోను ఉండే చీఫ్ సెక్రెటరీలకు పనిభారం పెరిగిపోతున్నందున సహాయ పడటానికి డిప్యూటిచీఫ్ సెక్రెటరీలుజాయింట్ డిప్యూటి చీఫ్ సెక్రెటరీలు ఎందుకు నియమింపబడరాదు? ప్రతి గవర్నర్‌కు రాజకీయ సలహాదార్లు ఉపరాజకీయసలహాదార్లుసంయుక్త ఉప సలహాదార్లు ఎందుకు ఉండరాదు అన్న ప్రశ్న ప్రబుద్ధుల వేధించుకోతింటున్నది. ఈవిధంగా ప్రభుత్వం నియమించే వివిధ కమిటీలు ప్రభుత్వ నిర్వహణలోనున్న వివిధ కార్పొరేషన్‌లు పారిశ్రామిక సంస్థల్లోను పదవుల సృష్టించాలి. అప్పుడే మనం ప్రజాస్వామ్యంలో మునగానాం, తేలానాం అయి సోషలిస్టు వ్యవస్థా నిర్మాణం సంక్షేమ రాజ్యస్థాపన అరచేతిలో స్వర్గంలా అందుబాటులోనికి వస్తుంది. ప్రజాస్వామ్యపు రైలు ఇండి పకడ్బందిగా యమస్పీడ్‌లో పరుగెత్తుతుంది. జాతీయజీవన రంగం మూడుపూవులు ఆరుకాయల్లా వికసిస్తుంది.

[సి హెచ్]

పంజాబీ సూబా సంప్రదింపులు విఫలం

తమ ఉద్యమం కొనసాగగలదని మాస్టర్ తారాసింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 13

పంజాబీసూబాపై ప్రధాని నెహ్రూ సంత్ ఫతేసింగ్‌లమధ్య జరిగిన సంప్రదింపులు విఫలమయినాయని పంజాబీసూబా పోరాటంకొనసాగింపగలదని శిరోమణి అకాలిదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు వెల్లడిచేశాడు

పంజాబీసూబా సాధనకై తాము కొనస

గోలకొండ పత్రిక

వ్యాసానుబంధం

హైద్రాబాదు. 14 - 5 - 1961 ఆదివారం

సిరిసంపదలకు రాజమార్గం

సహకారం ఒక జీవన పద్ధతిగా స్థిర పడిపోతున్నది. అది సంఘంలోని అన్ని వర్గాలలోకీ, దేశంలోని మూల మూలలా అన్నిమానవ కార్యకలాపాల లోకి వ్యాపించింది. భారతదేశంలో సుమారు 60ఏండ్ల క్రిందట ఆరంభమైన సహకారోద్యమం స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత మరింత త్వరగా వ్యాప్తమవు తున్నది. దేశంలో 1951 ఏప్రిల్‌లో ప్రథమపంచవర్ష ప్రణాళిక ఆరంభ మైనప్పుడు సహకారాన్ని పెంపొం దించడానికి ప్రత్యేక ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రయత్నాలు ద్వితీయ పంచవర్షప్రణాళికాకాలంలో ద్విగుణీ కృతమైనాయి. తత్ఫలితంగా యీ పది సంవత్సరాలలో చెప్పుకోదగిన ప్రగతి సాధించడం జరిగింది.

1959 జూన్ మాసంనాటికి దేశ ములో రు. 880 కోట్ల నిర్వహణ మూల ధనంతో మొత్తం 2.84 లక్షల సహ కార సంఘాలు యేర్పాటైనాయి. వాటిల్లో దాదాపు 25 మిలియన్‌ల మంది సభ్యులుగా వున్నారు. వీటి మూలంగా భారతదేశపు జనాభాలో సుమారు మూడోవంతు ప్రజల అవస రాలను తీర్చడానికి వీలవుతోంది.

పటిష్టమైన ఒక ప్రజాఉద్యమంగా సహకారానికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రముఖస్థానం కల్పిం చారు. దేశంలోని 5 న్నర లక్షల గ్రామాలకు యీ ఉద్యమాన్ని పరి వ్యాప్తం చెయ్యాలని ఉద్దేశించబడింది. మొత్తం రైతాంగంలో మూడువంతుల మందిని సేవా సహకార సంస్థలలో సభ్యులుగా చేర్చాలన్నది తృతీయ ప్రణాళికా లక్ష్యాలలో ఒకటి.

వ్యవసాయ సంఘాలు

సహకారోద్యమ కార్యక్రమం ప్రారంభించిన మొట్టమొదటి నుండి కూడా వ్యవసాయ పరపతి సంఘాల సంఖ్య అధికంగా నేవున్నది. ఇప్పుడు వీటిసంఖ్య 1.83 లక్షలు. వీటిలో సుమారుగా 12 మిలియన్‌ల మంది సభ్యులుగా ఉన్నారు. వీటి తర్వాత పేర్కొనదగినవి సేత పారిశ్రామికుల సంఘాలు ఇతర పారిశ్రామిక సహ కార సంఘాలు. ఇవి రెండూ కలసి సుమారుగా 25,000వరకూ ఉన్నాయి. వీటి తర్వాత చెరుకు సరఫరాసంఘాలు వాడకందార్ల సంఘాలు, మార్కెటింగ్ సంఘాలు, గృహనిర్మాణ సంఘాలు పేర్కొనతగినవి.

వ్యవసాయ సంఘాల మూలంగా సుమారింట 60 గ్రామాలకు, గ్రామీణ జనాభాలో సుమారింట ఇరవైమంది ప్రజలకూ ప్రయోజనం కలుగుతున్నది. వీటిని 402 కేంద్ర సహకార బ్యాంకుల క్రింద వ్యవస్థీకరించారు. ఈ సహకార బ్యాంకులు రాష్ట్రస్థాయిలో ఎపెక్సు సహకార బ్యాంకులకు అనుబంధంగా ఉంటూ పనిచేస్తాయి.

ఇవికాక భూమి తనఖా బ్యాంకులు, ధాన్యపు బ్యాంకులు గ్రామీణ సహకార బ్యాంకులవంటి ప్రధానమైన పరపతి సహకార సంస్థలు కూడా ఉన్నాయి.

గత దశాబ్దంలో వ్యవసాయ పరపతి విధానం చెప్పుకొనదగినంతగా వ్యాప్తిలోకి వచ్చింది. స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాల మొత్తం 1950-51 లో రు. 23 కోట్ల నుండి 1960-61 నాటికి రు. 190 కోట్లకు అంటే 8రెట్లు పెరిగింది. ఆ మొత్తం 1951-52 లో సుమారుగా రు. 4 కోట్లు ఉండేది. అది 1959వ సంవత్సరాంతానికి రు. 22 కోట్లకు పెరిగింది.

సేతా సహకార సంఘాలు

సహకార రంగం విస్తరించబడుతున్నది. గ్రామ ఆర్థిక రంగంలో సేవా సహకార సంఘాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. అవి ఋణాలు ఇవ్వడమే కాకుండా విత్తనాలు, ఎరువులు, ఇనుము; ఉక్కు, సిమెంటు, కిరసనాయిలు, చక్కెర మొదలైన సరుకుల పంపిణీ నిర్వహిస్తున్నాయి. నిపుణులైన సిబ్బందిని, శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయానికి అవసర మయ్యే యంత్రాలనుకూడా అందజేస్తు న్నాయి. ఈ సంఘాలు క్రమంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సమాఖ్యలుగా ఏర్పాటవుతున్నాయి. మంచి వ్యాపార పద్ధతులమీద వ్యవ సాయాన్ని వ్యవస్థీకరి చవలసిన అవస రము చాలా కాలం క్రిందనే గుర్తించ బడింది. భూ కమతాలు చిన్నవిగా ఉండి, లాభసాటిగాలేని మన దేశ ములో వాటికి సంబంధించిన కొన్ని సమస్యలకు పరిష్కార మార్గం సహకార వ్యవసాయమే. ఉమ్మడిగా వ్యవ సాయం చేస్తూ నిర్వహిస్తున్న సహ కార సంఘాలు ఇప్పటికే 1000 ఉన్నాయి. అవి చాలా అభివృద్ధి సాధించాయి. తృతీయ ప్రణాళికా కాలంలో సంయుక్త సహకార వ్యవ సాయ కార్యక్రమాన్ని వ్యాపింప జేసేందుకై ఒక విస్తృతమైన పథ కాన్ని రూపొందించారు. సహకార వ్యవసాయం ఒక స్వచ్ఛంద ఉద్య మంగా వ్యాపించగలదు. ఇందు నిమి త్తమై 200 సమూహ సహకార పద్ధతులు ఏర్పాటు చేస్తారు. అయితే సహకార వ్యవసాయం విషయంలో ఎటువంటి బలవంతంగాని ఉండ బోదనేది మాత్రం పదే పదే స్పష్టీక రించబడింది. అదేవిధంగా ముందు ముందు సహకారానికి సంబంధించిన ఇతర రంగాలలోకూడా చెప్పుకోదగిన వ్యాప్తి సాధిస్తారు.

మార్కెటింగ్, ప్రాసెసింగ్

అధికోత్పత్తిద్వారా మాత్ర మే వ్యవసాయదారుని ఆదాయం పెరు గదు. వచ్చే లాభంలో ఎక్కువ వంతు రాజేసుకునిపోవడమే దళారి లేకపోతేనే రైతులు తాము పండిం చిన అధిక పంటల పలన పయోజ నాలను పూర్తిగా పొందగలుగుతారు. అందుచేతనే తప్పనిసరిగా సహకార మార్కెటింగ్ వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగ్ బాగా అభివృద్ధి చెందాలి. రెండవ ప్రణాళికాకాలంలో దాదాపు 1900 కొత్త ప్రాథమిక మార్కెటింగ్ సంఘాలు ఏర్పాటుచేశారు. రాష్ట్రాల స్థాయిలో యీ సంఘాలు కలిసి మార్కెటింగ్ సమాఖ్యలుగా ఏర్పడినాయి.

వ్యవసాయోత్పత్తుల సహకార ప్రాసెసింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపడంమూలంగా చెరుకు ప్రత్తి విషయంలో చెప్పుకోదగినంత అభి వృద్ధిసాధించారు. లైసెన్సులు ఇచ్చిన 52 సహకార పంచదార ఫ్యాక్టరీలలో సగం ఉత్పత్తి ప్రారంభించాయి. 1961 మార్చినాటికి దేశంలో ఉత్పత్తి అవు తున్న చక్కెర మొత్తంలో చెప్పుకో దగినంత భాగం, సహకార రంగం లోనే ఉత్పత్తి అవుతున్నది.

పారిశ్రామిక సహకార రంగాలు

చాలా పరిశ్రమలలోకూడా సహ కార సంఘాలు తెలిపాయి. ఇప్పుడు దేశంలో అటువంటి సంఘాలు 25,000 దాకా వున్నాయి. వాటిలో ముఖ్య మైనవి చేనేత సంఘాలు. వీటికి నూలు సరఫరా చేయడం దగ్గరనుంచి తయారైన వస్త్రాలు అమ్ముడందాకా అన్ని పనులు చూచిపెట్టడానికి యీ సంఘాలకు ఎపెక్సు సంస్థలుకూడా ఉన్నాయి. కొన్ని సంఘాలు కలిసి సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేసుకున్నాయి. ఈ మిల్లులలో ఆ సంఘ సభ్యులు ఉపయోగం నిమి త్తం నూలు ఉత్పత్తి అవుతోంది.

ఇవికాక గృహనిర్మాణం, ముద్రణ, ప్రచారం, పాడిపరిశ్రమ, మత్స్యపరి శ్రమ, రవాణా కూలీ కాంట్రాక్టులు మొదలైన వివిధ కార్యకలాపాలు నిర్వహించే ఇతర రకాల సహకార సంఘాలుకూడా ఉన్నాయి. దేశంలో 1959 సంవత్సరాంతం నాటికి ఈరకం సంఘాల సంఖ్య మొత్తం 20,000 వుంటుంది. వీటిలో 4,700 గృహ నిర్మాణ సంఘాలు, 7000 వాడకందార్ల స్టోర్సు సంఘాలు, ఒక వెయ్యికి కొం చెం పైచిలుకుగా కూలీ కాంట్రాక్టు సంఘాలూ ఉన్నాయి.

పట్టణ, గ్రామ ప్రాంతాల ప్రజల కొరకై రూపొందిస్తున్న నూతన వ్యవ స్థలో భాగంగా, మున్ముందు విరి విగా అనేక రకాల ప్రత్యేక సహ కార సంఘాలు వాటితోపాటు ఆయా సంఘాల ఎపెక్సు సంస్థలు ఏర్పాటు కాగలదని ఆశించవచ్చును.

రవీంద్రుని కథలు

శ్రీ టి. డబ్ల్యు. క్లార్క్

డజను నవలలూ, వందకంటే ఎక్కువ చిన్న కథలూ కొన్ని సంపుటముల వ్యాసములూ ప్రసంగములూ, జాబులూ ఉన్నయ్-రవీంద్రనాథ్ టాగూర్ రచనలో ఇది నికార్సు లెఖ్ఖకాదు. నా ఎరుకకు వచ్చిని విని భారతదేశంలో సంగతి అట్లా ఉంచండి విదేశాలలోని వారికి పాశ్చాత్య దేశా లలోని వారికి రవీంద్రుని కవితతో ఉన్నంత పరిచయము వచన రచన లతో లేదనడానికి ఇంగ్లీషులో రవీం ద్రుని సాహిత్య ప్రశంసలలో యీ ప్రస్తావన లేకపోవడమే తార్కాణము రవీంద్రుని చిన్న కథలూ, నవలల్లో కొన్నింటిని ఆంగ్లములోనికి అనువ దించి ప్రచురించినారు-కానీ అవి అంత బాగా ఉన్నట్టు కానీ, విశ్వకవికి న్యాయము చేసినట్టుగానీ చెప్పలేము.

శత జన్మదినోత్సవం సమయంలో రవీంద్రుని నవలలనూ, కథలకూ, వ్యాసములనూ ఆంగ్లములోకి అనువ దించి ప్రచురించితే చాలా సమంజ సంగా ఉంటుంది. వారి "వచనముల" లో కొన్ని వారి ఉత్తమ కవితతో సరితూగగల అద్భుత రచనలు కలవు.

సహానుభూతి: 1890 తరువాత సంవత్సరాలలో నీలైదాలో ఉండే రోజులలో కళా రూపంగా కథను రవీంద్రుడు స్వీకరించాడు. కుటుంబము తాలూకు ఎస్టేట్ల పని సందర్భంలో గ్రామీణులతో సన్నిహిత పరిచయము కలిగిన రవీంద్రునికి.

వారి జీవితాలు కదిలించినవి. రవీం ద్రుని దారిద్ర్యం, నిస్సహాయ స్థితి, పేనుకపడిన తనమూ కదిలించినవి రవీంద్ర కవిని. తన ఆ వేదనను ఒక గేయములో వివరించాడు విశ్వకవి. సాహిత్యాలంకరణములేమీ లేకుండా "దారి జీవితాలనూ, బాధలనూ, గాథలనూ" వ్రాయాలనిపించినద న్నారు ఆ గేయములో.

కలకత్తాకు తిరిగి వచ్చిన తరువాత పేదల ఇండ్లలో మళ్ళీ ఆ బాధలే అగా ధలే కనిపించినవి రవీంద్రునికి. వాటిని కూడా చిన్న కథలలో చిత్రించాడు రవీంద్రుడు.

టాగూర్ కథల సంపుటి "గల్ప గుచ్ఛం"లో చాలా గొప్ప ఇతి వృత్త ములున్నవి-గతముయినూ, వర్తమా నంలోనూ, భవిష్యత్తులునూ గృహ జీవితానికీ, మత విషయాలకూ, సమా జానికీ పర్తించే ఇతి వృత్తములున్నవి; స్వాతంత్ర్యంకోసము పరితపించు తున్న భారతీయాత్మను పరిచయము చేసే ఇతి వృత్తములున్నవి. వీటన్నింటి కంటే పోదల బాధలను చిత్రించిన కథలు పాఠకుల హృదయములలో కడకాలం నిలిచిపోతయ్. దాన్సున్ అన్నట్టు "రవీంద్రుని శాశ్వత కీర్తిలో చాలా భాగమునకు ఈ కథలే కార ణము. రవీంద్రుని మాతృదేశ జీవి తాన్ని విశదంచేసే కథలని" వారి ఆ చిత్రణలలో "అంతా అంధకారము-బాధ". అయితే ఆ చిత్రణలోనే వారంటే రవీంద్రునికిగల సహాను భూతి ద్యోతకమవుతుంది. సంఘంలో అన్ని బాధలకు అంత శోచనీయ స్థితికి గురిఅయ్యేట్టు కొంత మందిని తోసి వేసిన వారి పట్ల రవీంద్రునికి కలిగిన కోపం ఆ కథలను చదివేప్పుడు మనకూ కలుగుతుంది.

టాగూర్ ఉన్న లోపములే మో ఉన్నయ్ నవల అయినా, కథఅయినా కవిత అయినా రచయిత పాటించి దిరవలసిన రీతులుంటయ్. ఆ రీతులను అధిగమించే స్వేచ్ఛ రచయితకు ఎటూ ఉంటుంది. ఆ స్వేచ్ఛలోని తళుకుల వల్లనే రచయిత గొప్పవాడవుతాడు. స్థిరమైన యశస్సును సంపాదించి పెట్ట గల తళుకులు రవీంద్రుని రచనలలో పుష్కలం.

సుభాషిత అని పేరుపెట్టడం సృష్టి వైచిత్ర్యం కాదా? ప్రదాస్ ఇన్సే స్నేహితుడితో హాయిగా ఆడు కొంటూ బాల్యమంతా సుఖంగా గడుపుతుంది. పెరిగి పెద్దదవుతుంది. సాంఘిక కట్టుబాట్ల ననుసరించి పెండ్లి చేయవలసి వస్తుంది. మూగదని తెలి యని వాడికి ఆ బాలికనుఇచ్చి పెండ్లి చేస్తాడు ఆమె తండ్రి. ఆ సందర్భంలో రవీంద్రుని కలం చూడండి ఏమి వ్రాసి నదో?

"పంచాంగం చూచి, ముహూర్తం చూచి పెండ్లి చేశారు. మూగ కూతుర్ని ఒక అయ్య చేతులలో ఎట్టి సుభాషిణి తల్లిదండ్రులు ఇంటికి తిరిగి వచ్చారు. హమ్మయ్య! ఈ లోకములో వారి కులమునకూ, పరలోకములో వారి స్వర్గమునకూ ఇక ఏ అవాంత రమూ రాబోదు!!"

ఇంతగంటే కలిగించేట్టు రవీంద్రుడు వ్రాసిన సందర్భాలు చాలా అరుదు.

ఈ కథ ఎట్లా పతి సమాప్తమైనదో చూడండి:

"వధువు మూగదని అందరికి తెలి డానికి పటుమని పదిరోజులైనా పట్ట లేదు.....మాట్లాడగల ఇంకో పని తను చేసుకున్నాడు అమె భర్త."

ఆ తరువాత జరిగించే నని పాఠ కులది!

శేష (జఖరు) రాత్రి: మరణ శైయ్యపైనున్న తన మేనల్లుడి పక్కన మామి మేనల్లుడి ఆరోగ్యంకోసము చేయగలిగినవన్నీ చేసినది. అతతి జబ్బు సంగతి ఇసుమంతయినా పట్టించుకోని అతని భార్య మాటి గురించి అబద్ధాలు కూడా చెప్పింది. భార్య సంగతి తెలిస్తే ఎంత బాధపడ్తాడోనని. "నీ బాధ చూడలేదురా నాయనా అందుకని నువ్వు నిద్రపోయేప్పుడు మాత్రమే వచ్చి చూస్తోంది నిన్ను. పగలంతా మాటా, పెట్టూ, నిన్ను గురించి బాధా-పాపం, అని చెబుతుంది.

వాస్తవానికి భర్త జబ్బుమీదకాదు మణి ద్వాస తన తండ్రి ఇంట్లో జరగ బోయే ఉత్సవంమీదనే, మేనత్త మాటలు నమ్ముడాడు జ్యోతిన్. తన కుటుంబ ఆస్థినీ, మేనత్త ఆస్థినీ కూడా మణికి రాసేస్తాడు. మేనల్లుడిమీద వాత్సల్యం కొద్దీ నోరెత్తడు మామ్మ అంతలో ఇంటి నౌకరుద్వారా మణి అసలు సంగతి అంతా జ్యోతిన్‌కు తెలుస్తుంది.. మాసీకి జరిగిన అన్యా యాన్ని సరిదిద్దే అలాగనే-మరణించు తాడు. మాసీ ఆఖరు మాటలు-నట నలో అన్ని మాటలు మణికి చెప్పినట్టు అన్ని మాటలు "ఏడవకు ఏడ్చేందుకు కావలసినంత వ్యవధి త్వరలోనే లభిం చుతుంది" పాఠకులలో ఏమి బాధాలు కలిగించుతవి?

మాస్టర్ మాసే: కర్మ బాధితులూ, మానవ దౌర్జన్యానికి గురిఅయిన వారూ ఒక్క మహిళలే కాదు. మాస్టర్ మాసే కథలోని హరిలాల్ సంగతి చూడండి. ఈ కథలోని పాత్రలు-పీనాసి తండ్రి. దర్పమూ-ఆడంబరమూకల. తల్లి. వారి సుపు త్రుడు బెనూ దరిద్రంతో బాధపడే ఉపాధ్యాయుడు హరలాల్. చాలా తక్కువ జీతానికి బేనూకు ప్రైవేటు పంతులుగా నియమితుడవుతడు హరి లాల్, గురు శిష్యులమధ్య నిజమైన వాత్సల్యం పెంపొందుతుంది. కొంత కాలం అంతా బాగానే జరుగుతుంది. హరిలాల్ అంటే అసూయ ఎక్కువై ఏదో అపనాదు అతని నెత్తినవేసి బర్తరఫ్ చేయిస్తుంది, హరిలాల్‌ను బెనూ తల్లి. ఇక అక్కడినుంచీ ఆగమ్మ కాకిగా తయారవుతడు బెనూ. ఈలోగాహరిలాల్‌కు మంచి ఉద్యోగం దొరుకుతుంది. హరిలాల్‌ను బెనూ మళ్ళీ కలుసుకొని, హరిలాల్ వద్ద నున్న సంస్థ తాలూకు డబ్బు పెట్టెను ఎత్తుకుపోతాడు. అంతా చీకటి! బాధ! అవమానం. అయినా తన శిష్యుడ్నే తనను మోసం చేశాడని హరిలాల్ అనుకోలేకపోతాడు. ఒక జట్కాలో ఎక్కి మైదానంచుట్టూ తీసుకు వెళ్ళ మంటాడు. ఈ విషాదాంతాన్ని టాగూర్ ఎట్లా చిత్రించాడో చూడండి:

"చర్చి గడియారం ఒంటిగంట కొట్టినది. చీకట్లో ఆ మైదానంచుట్టూ చాలాసార్లు తిప్పాడు, జట్కాను జట్కా మనిషి; ఆలాడికి ఓపికా అంతా అయిపోయి "హూ" గుఱ్ఱాలు ఇక కాలు కదపలేవు. మీరు ఎక్కడికి వెళ్ళాలి" అన్నాడు. సమాధానం రాలేదు. దానిమీదట కూర్చున్న చోటునుంచి లేచాడు. హరిలాల్‌ను కదలించాడు-ఒక ఊపు ఊపాడు. ఎక్కడికి వెళ్ళాలండీ అన్నాడు. సమా ధానంలేదు, భయంవేసింది. లోపలికి తొంగి చూచాడు. హరిలాల్ శరీరం కొయ్యమాదిరిగా ఉన్నది. శ్వాస ఆగిపోయినది".

"ఎక్కడికి వెళ్ళాలి" అనే ప్రశ్నకు హరిలాల్ నుంచి సమాధానం ఎవరూ పొందలేదు.

ఇక తరువాత అంతా నిశ్శబ్దం! భయంకరమైన నిశ్శబ్దం. "హృద యం, పగిలిపో! పేడుకొంటున్నా పగిలిపో. చీకటిని చీల్చి వెలుగు కిరణం లేదు".

"మౌనాంజలి"

శ్రీ కె. యాదవరెడ్డి

రవీ! మానవిశ్వజ్ఞ అశ్రు అంజలి.
నూరేళ్ళ ఆయువును ఉహించుకొని,
కాలా వధుల పరిధుల చేధించుకొన్న
నీ అనంత ఆత్మకి;
మా పదదళితుల-పతితుల
అవమానితుల కన్నీళ్ళతో
చరిత్ర నింపుకొన్న మాళ్వానలతో
శ్రమ జీవుల గర్మజలంతో
నిత్య చైతన్యాభిషేకం.
శతాబ్దాలను దాటి
మానవుని అంతరంతర అంతస్సుల
తమస్సులను,
ప్రకృతి ప్రతి వాస్తవాన్ని
నీ మేధస్సు ఊర్ధ్వభావకాంతి పటిమతో
ఉహతో ఊహకందని కవితతో
సౌందర్య రసాభినివేశాన్ని
లోకం కట్టిన హద్దుల్ని కూల్చి
విశ్వజనీనతను తేల్చి
రవిమించిన కవీంద్రుడిగా
కవిమించిన మానీంద్రుడిగా
మానాన్ని మనస్సుకి వ్యక్తీకరించిన
అవ్యక్త అమరలోక వాసివి.
కవితామయ జీవనగంగాధారవి.
బాణభట్టుని వాగ్జీషను
కాళిదాస ప్రకృతి దర్శన రవిని,
నీలో కవీంద్ర కవీంద్రుణ్ని
కవి బ్రహ్మగా దర్శించిన మేము,
మా శ్రమకి మా ఎక్కల ఒరిపిడికి
మా కలల మూగ కరంతాలలో
కవిత్వ అమృతము చిలికిన
నీకు మాటనిలేని మా భాష
మౌన అంజలి ఘటిస్తోంది.

విశ్వకవి రవీంద్రుడు

శ్రీ యు. శ్రీనివాసరావు

ప్రపంచంలో ప్రచండ కవితా వాహినుల ప్రవహింపచేసి, ప్రపంచానికే ప్రభాకరునిలా ప్రకా శించిన ప్రఖ్యాత పురుషుడు శ్రీ రవీంద్రనాథ టాగూర్. మహోన్నత మైనటువంటి ఆశయాలతో, ఉత్కృ ష్టమైన భావనలతో ప్రజల పురోభి వృద్ధికి తోడ్పడిన ఆదర్శజీవి రవీంద్రుడు భారతదేశానికేకాదు ఘార్తి ప్రపంచా నికే రవి.

రవీంద్రుని బాల్యదశ

రవీంద్రనాథ టాగూరు 1861 వ సంవత్సరము మే నెల 7వ తారీకున కలకత్తాలో జన్మించిరి. వీరితండ్రి దేవేంద్రనాథ్. తాతగారు ద్వారకా నాథ్. వీరు భక్తితత్వముకలవారగుట చేతను, ఉదాత్తమైన భావనా సంప న్నులగుటచేతను మహర్షి దేవేంద్ర నాథ్ అను నామముగూడా కలదు. రవీంద్రనాథ్ వీరికి పదువాల్గవ సంతా నము. అతడు తన చిన్నతనమంతయు చాలవరకు ఒంటరిగానే గడిపెను. రవీ అన్నగారగు "సోమేంద్రనాథ్" అక్కగారి కుమారుడగు "సత్య" తప్ప మరి ఏ బాల్యమిత్రుడును అతనికిలేరు. రవీ తన ఆటవస్తువులను తానే సమ కూర్చుకొనవలసియున్నది. ఏ విధమైన టువంటి ఆటవస్తువులును దేవేంద్ర నాథ్ అతనికి సమకూర్చినవాడుకాడు. అట్లు తమంతట తామే ఆట పరికర ముల కూర్చుకొనుటవలన బుద్ధివికాసం కలుగునని మహర్షులవారి ఉద్దేశ్యము.

రవీకి చిన్ననాటినుండియు కథ లన్న ఆశక్తి మెండు. కథలను రవీ తల్లిగాని, పనిమనిషి బ్రాజేస్వరుగాని చెప్పెడివారు. కొన్ని పర్యాయములు దేవేంద్రనాథ్ వద్దపనిచేయు "కైలాస్" కూడా చెప్పుచుండెడివాడు. రామా యణమునందలి కథలన్న రవీకి మక్కువ ఎక్కువ.

రవీ తన చిన్నతనమున బాహ్య ప్రపంచమునే చూచినవాడు కాడు. తమవాకిలి దాటివెళ్లుటకు అతనికి అను మతిలేదు. ఇంటిలోనున్న పల్లకియందు కూర్చొని తానొకరా కుమారుడనని, ఎక్కడనో తాను విహరించుచున్నట్లు వూహించుకొని కాలము గడుపు చుండెడివాడు.

ఒకమారు కలకత్తాలో అంటురోగ ములు చాలా ఉధృతముగా ఉండుట వలన వారి కుటుంబమంతయు కొంత కాలము గంగానది ఒడ్డున ఒక తోట యందు కాపురముండిరి. అదే రవీకి మొట్టమొదటిసారిగా నదిని, తోటను చూచుట. అచ్చట తానెంతయో సుఖము ననుభవించుచున్నట్లుగా రవీ తలంచెను. కాని అచ్చటను అతని తండ్రి నియమించిన పరిధిని దాటి వెళ్లుటకు అధికారము లేకుండెను.

రవీంద్రుని విద్యార్థి దశ

రవీంద్రుని బాల్యమిత్రులను సత్య' సోమేంద్ర పాఠశాలకు వెళ్ళునప్పుడు తనూ వెళ్ళవలెనని ఎంతయో యువ్వి ళ్ళూరెడివాడు. నాటి వరకు తన జీవిత మంతయు ఇంటియందే గడుపుట వలన అతనికి ఇల్లు ఒక బంధిఖానావలె తోచుచుండెడిది. పాఠశాలకు పోవుట వలన యీ బంధిఖాననుండి బయలుపడ వచ్చునని, విశాల ప్రపంచమున విహ రించవచ్చునని అతని వూహ. కాలము గడిచిన పిదప అతడును పాఠశాలలో చేర్పించబడెను. అతని వూహలన్నియు వ్యర్థములయ్యె. ఇంటియందైనను కొల దిలో కొలది స్వాతంత్ర్యము, విరా మము లభించెనుగాని, పాఠశాలయం దంతమాత్రమును లభింపలేదు. ఆది వార మొక్కటితప్ప మరి ఏ ఇతర దినములందును అతనికి విశ్రాంతి లభించెడిది కాదు.

ప్రతి రోజు ఉదయమునే అతడు మల్లయుద్ధము, కుస్తీపట్లు నేర్చుకొనెడి వాడు. ఏడు గంటల నుండి తొమ్మిది గంటల వరకు బెంగాలీ భాషలో పాఠములు చెప్పించుకొనువాడు. పది గంటల నుండి నాలుగు గంటల వరకు పాఠశాలయందుండెడివాడు. సాయం కాలము ఒక గంట సాము చేయుట, బొమ్మలు వేయుట నేర్చుకొనెడి వాడు. రాత్రి ఇంగ్లీషు పాఠములు చెప్పించుకొనువాడు. రవీకి అన్ని పాఠములును ప్రత్యేకముగా ఉపా ధ్యాయుల నింటికి రప్పించి చెప్పించెడి వారు. రవీకి ఇంగ్లీషు పుస్తకమన్నను, దానిని బోధించు ఉపాధ్యాయు డన్నను తగని కోపము. ఆ పాఠముల నెట్లయినను చెప్పించుకొనకుండ తప్పించుకొనవలెనని ఎన్ని యో యుపాయముల నాలోచించుచుండెడి వారు. జ్వరము వచ్చిన బాగుండునని, వర్షములో తడిసి జ్వరము రప్పించు కొనుటకు ప్రయత్నించుచుండెడివాడు. కానీ ఎన్నడును జ్వరము వచ్చినది కాదు.

ఒకనాటి సాయంకాలమున కలకత్తా నగరమంతయు మోకాలు లోతు నీరు ప్రవహించునంతగా వర్షము కురిసినది. తనకు నాటిదినమున ఉపాధ్యాయులువారసి అతడెంతయో సంతోషముగా వర్షమును చూచుచు, ఆనందించుచు వర్షము తగ్గిపోకుండ వుండుమని మదిలో భగవంతుని ప్రార్థించుచుండెను. కానీ కొలది సేప టికి వర్షము తగ్గుముఖము పట్టెను. ఇంతలో గొడుగు వేసుకొని ఉపాధ్యా యులవారు వచ్చుట రవీకి కన్పడెను. రవీకి ముచ్చటలు పోసినంత పని యాయెను. నిజముగా ఆనాడు రవీకి స్వతంత్రముండినచో ఆయన నేమి చేసియుండెడివాడో తెలియదుగాని, చేయునది లేక తనకు అమితమైన కడుపునొప్పి వచ్చెనని సాకుచెప్పి తన తల్లియొద్ద కూర్చుండెను. నిజమే కాబోలునని అతని తల్లి పంతులుగారిని ఇంటికి పంపివైచెను.

రవీకి చిన్ననాటినుండియు సైన్సు పాఠమన్న ఎంతయో ఇష్టము. సైన్సు పాఠములను చాలా శ్రద్ధగా నాల కించుచుండెడివాడు. ఏ కారణము చేతనైన సైన్సు పాఠము జరుగకున్న అతడెంతయో బాధపడెడివాడు.

రవీ పాఠశాలకు వెళ్ళు దినములందు ఒక విచిత్ర సంఘటన జరిగినది. అతడు చాల శ్రావ్యముగా పాటలు పాడెడి వాడు. ఇది చూచిన అతనితోటి విద్యార్థి అతనిని పరీక్షించదలచి తరగతియందలి ప్రతి విద్యార్థిని బల్ల మీదనుండి క్రిందకు దుముకుమనెను. రవీతోసహా అందరునుదుమికిరి. దీనితో ఆ విద్యార్థి తనయోహ నిజమేననితలంచి రవీని తన ఇంటికి ఒకమారాహ్వానించి ఫలహారము నిచ్చెను. నలుగురిలో తినుటకు సిగ్గుపడిన రవీ అందరికన్న చాల తక్కువ తినెను. దీనితో అతడు ఒక నిశ్చయమునకు వొచ్చెను. అంతటి కోమల కరంతమును ఆడువారు మాత్రమే కలిగియుందురనియు, దుముకునపుడు ఆడవారు ఎడమకాలుపై ఎక్కువ బలము మోపుదురనియు, మొగవారి పలె వారు ఎక్కువగా దేనిని తిన లేరనియు, ఇట్టి గుణములన్నియు రవీ కల్గియున్నందున రవీ ఆడపిల్లయని అతడు రూఢి చేసుకొనెను. చదువు కొనుటకొరకై రవీ మొగవేషము వేసె నని తలంచి రవీకి ప్రేమలేఖ ఒకటి వ్రాసెను. దానిని చూచిన రవీ, అతని కుటుంబములోనివారు పొట్ట చెక్కలగునట్లు నవ్వుకొనిరి.

రవీ ఈ చిన్న వయస్సునందే కవిత్వము వ్రాయుట మొదలిడెను. ప్రపంచమన్న ఏమిటో తెలియని రవీ ప్రపంచములోని విషయాలనుహించి కవిత్వము వ్రాయుచుండెడివాడు. అతనిలోని ఈ ప్రజ్ఞకు దేవేంద్రనాథ్ సంతసించుచుండెడివాడు. రవీ శక్తి తెలిసిన ఆ పాఠశాల ముఖ్యోపాధ్యా యుల ఆదేశానుసారము తినిబోధించు గీతిక నొకదానిని వ్రాసి అందరికిని విన్పించెను. ఆ గీతమువిన్న తోటి విద్యార్థులందరును అతనేదేదో పుస్త కమునుండి తెచ్చి తనదనుచున్నాడని హేళన చేసిరి.

రవీంద్రుని పదమూడవ ఏట అతనికి వడుగు జరిగెను. పెళవలు గడిచిన పిదప సెంట్ క్సావియర్స్ కాలేజీకి పంపిరి. కానీ పాఠశాలయందలి అతని విముఖతను చూచి చదువు మాన్పించిరి. నాటితో అతని పాఠ శాల జీవితమంతమయినదనే చెప్ప వచ్చును.

రవీ మొట్టమొదటిసారిగా కలకత్తా నగరమును వదలి పెర్భుట తటస్థించి నది. రవీ తన తండ్రి వెంట శాంతి నికేతనమునకు వెళ్ళెను. అచ్చట రవీకి కావలసినంత స్వేచ్ఛ లభించినందువల్ల పంజరము నుంచి బయలుపడ్డ పక్షిలా తన ఇచ్ఛవొచ్చినట్లు విహరింప జొచ్చెను. అచ్చట నుండి సిక్కుల పుణ్యక్షేత్రముగు అమృతసర్ వెళ్ళి సిక్కుల దేవాలయమును దర్శించిరి. నాడే రవీ ఇతర మతములను సైతము తన మతము వలె గౌరవించవలెనని, అన్ని మతములయొక్క అభిమతము ఒక్కటియేయని తెలుసుకొనెను. అచ్చట నుండి హిమాలయములలోని డాల్ హౌసీకి వెళ్లిరి. అచ్చట నేవారు నాలుగు మాసములు గడిపిరి. ప్రతి ఉదయమున ఆ తండ్రికొడుకులిద్దరు కొంత దూరము నడుచుట నొక అల వాటుగా పెట్టుకొనిరి. అట్లు నడుచు చున్న సమయమున రవీకి ఆంగ్లము నందును, సంస్కృతమునందును దేవేంద్రనాథ్ పాఠములు చెప్పుచుం డెడివాడు. దానితో అతనికి సాహిత్య మందు ఆసక్తి మెండై కాళిదాసు వ్రాసిన "మేఘసందేశము"ను చదివెను అదియే రవీ హృదయమునందు హత్తు కొని సాహిత్యాభిలాషినిగా చేసెను.

రవీ ఐదవ అన్నగారగు జ్యోతీంద్ర నాథ్‌కు నాటకములన్న ఆసక్తి మెండు. వారి మూలముగానే రవీ నాటకములందు పాల్గొని మంచి నటు డనికూడ పేరు పొందెను.

ఆ చిన్న వయస్సునసే అతడు బెంగాలీ రచయిత బన్‌కిమ్ చంద్ర ఛటర్జీ వ్రాసిన నవల లన్నియు చది వెను. జ్యోతీంద్రనాథ్ బెంగాలీ భాషయందు "భారతి" అను సాహిత్య పత్రిక నడిపిరి. ఆ పత్రికకు ద్విజేంద్ర

(6 వ పేజీ చూడుడు)

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

చార్టర్డ్ బ్యాంకుకు అనుబంధించ బడినది.

రిజిస్టర్డు ఆఫీసు:
14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్
కలకత్తా.

అధికారము పొందిన మూలధనము
రు. 1,00,00,000
చందా మూలధనము
రు. 60,00,000
చెల్లించబడిన మూలధనము
రు 45,50,000
రిజర్వుఫండ్-
రు. 1,08,00,000

హైదరాబాద్ ఆఫీసు :-
జవహర్‌లాల్ నెహ్రూరోడ్.

అన్ని విధములైన బ్యాంకు వ్యాపారములు నిర్వహించబడును
ఇండియా అంతట బ్రాంచీలు
మరియు ప్రపంచములోని
ముఖ్య పట్టణములలో ప్రతినిధులు
కలరు.

ఎం. జె. మ్యాక్‌లారెన్
జనరల్ మేనేజర్.

SABA

బృహత్కథ:

ఆ వీడేనా?

శ్రీమతి రమాదేవి

(3)

రెండో రిహార్సలు అయ్యాక ముఖం ముడుచుకొని వెళ్ళిపోయింది. సుబ్బలక్ష్మి తల నొప్పిగా ఉందంటూ. "తనకి మెయిన్ రోల్ ఇస్తారను కుంది...రోగం బాగా కుదిరింది. రెండోసారే అయినా బాగాచేశా వమ్మా, మహామిడిసిపడి పోయిందిలే" అని సావిత్రమ్మ వెళ్ళింది. ఫ్యూను వచ్చి "మిమ్మల్ని వెంటనే రమ్మంటు న్నారు. ఏదో పనుందట" అని చెప్పి తీసుకువెళ్ళాడు. "కూర్చోండి" అని కుర్చీ చూపారాయన మర్యాదగా. "ఎందుకని భయపడ్డారట మెయిన్ రోల్ వేయడానికి...క్రొత్త అయినా చాల బాగా చేశారు" అన్నారాయన. "భయపడ్డానని ఎవరు చెప్పారండీ" అంది రజని. "సుబ్బలక్ష్మి గారు చెప్పారు మొదటి రిహార్సల్ అవగానే వచ్చి...ఆ సంగతి నాతోవచ్చి చెప్పడానికి మీరు భయపడి ఆవిడతో అంటే సరే నేను చెబుతానులే అని చెప్పారట కదా ఆవిడ" అన్నారాయన. "అబ్బే లేదండి నేనసలేమీ అనలేదు. నీవు కోడలు పోర్షన్ వేయాలి అని చెప్పారు.....నిజమే ననుకున్నాను. మళ్ళీ ఈళళ మార్చు కోవాలనుకున్నాను మీరు నన్ను మెయిన్ పోర్షన్ వేయమనగానే" ...అందిరజని. "అదీ...అలాచెప్పండి నాకు తెలుసు ఆవిడ సంగతి..... అందుకే నేనంత త్వరగా నమ్మను ఆవిడమాట. నిజం మిమ్మల్నే అడిగి తెలుసుకుందామని పిలిచాను" అన్నారాయన. రజని నమస్కారంచేసి వెళ్లిపోయింది. రజని మనస్సులో "పోనీ మెయిన్ రోల్ ఆవిడకే ఇస్తే పోయేది.....ఆవిడకంత గ్లామర్ ఏమిటో మెయిన్రోల్ అంటే..... చాలా సిల్లీగా ఉంది" అనుకుంది.

తరువాత నాలుగయిదు రోజులకి రజని సుగుణ ఇంటికి వెళ్లింది..... "ఏమిటి మన కామన్ ఫ్రెండ్ సంగతులు" అంది సుగుణ మాటల సందర్భంలో. "ఏమీలేవు" అంది రజని నవ్వుతూ... "ఏమీ లేదనకు...చాల గొడవయిందటగా మొన్నడ్రామాలో" అంది సుగుణ. "ఊహూ! నీవరకుకూడ వచ్చిందన్నమాట..... వార్తావాహులెవరు" అంది రజని. "ఇంకెవరు మన కామన్ ఫ్రెండే..... నీకెలా గైనా మెయిన్ రోల్ వేయాలని ఉందని చెప్పావట..... ఆవిడవెళ్లి ఆయనతో నాకు వేయాలని లేదు ఈసారి. చిన్నదేదైనా ఇవ్వండి... రజని కొత్తగా వచ్చినా బాగా వేస్తుందని చెప్పి నీ కిప్పించిందట" అంది సుగుణ..."హరి భగవంతుడా! ఇదెక్కడి ఘోరం" అని తెల్లబోయి జరిగిన సంగతంతా చెప్పింది సుగుణకి. "నాకు తెలుసులే అప్పుడే అనుకున్నాను ఏదో అయిందని...ఇంకా ఏమందో తెలుసా... నీవేమీ బాగా వేయలేదట. క్రోతల దగ్గరనుండి ఉత్తరాలుకూడా వచ్చాయట. ఎవరు ఇంతఅసహ్యంగానీవేం దావిడ"అంటూ. "పోనీలే నేను బాగా వేయలేదనుకో ...అయినా అక్కడకు ఉత్తరాలు వచ్చిన సంగతి ఆవిడకెలా తెలుసు... ఎవరు చెప్పారు ఆవిడకి" అంది రజని. "నేనా సంగతడిగితే మాట మార్చేసింది... రజనీ నాకో అనుమానంకూడా ఉంది..... ఒకవేళ ఆవిడగాని అలాంటి ఉత్తరాలు వ్రాయించిందేమోనని"అంది సుగుణ. "అలాంటి పనులు చేస్తుందంటావా" అ ది ఆశ్చర్యంగా రజని. "ఇంకా నీకావిడ సంగతి తెలియదు ఎంతటి దరిద్రపు పనైనా చేయగల సమర్థురాలు అంది సుగుణ.....ఇంతలో ప్రకాష్ వచ్చాడు. "ఓ మీరు కూడా ఇక్కడే ఉన్నారే" అంటూ. సుగుణ రజని, ప్రకాష్ కాఫీ త్రాగుతూ ఉండగా సుబ్బలక్ష్మివచ్చింది. "సరిగ్గా సమయానికిపచ్చా"నంటూ ప్రకాశ్‌ను పరిచయం చేసింది సుబ్బలక్ష్మికి సుగుణ. "చాలా బాగాచేశావ్ మొన్న డ్రామాలో" అంది సుబ్బలక్ష్మి. రజని సుగుణ వంకచూచి నవ్వి ఊరుకుంది. ప్రకాష్ లేచి"వస్తాను మీ వారితో చెప్పండి పొన్నగారు ఒకసారివచ్చి కలుసుకోమన్నారని" అని సుగుణతో చెప్పి, అందరికీ నమస్కారంచేసి వెళ్లిపోయాడు..... "ఆవిడమిటి! వెకిలి చూపులూ తనూ .....అలా తినేసే టట్టే చూస్తాడేం రజని వంక" అంది సుబ్బలక్ష్మి. "అతను మాకు చాలా కావలసినవాడు. అతనిని గురించి ఏమీ అనకండి... తినేసినట్టూ చూడలా, కొరికేసినట్టూ చూడలా" అంది సుగుణ కొంచెం కోపంగా ఖాలీ కప్పులు తీస్తూ.

"సుగుణకు కోపం వచ్చినట్టు దే... మీ అందరూ కావలసినవాళ్ళని నాకు తెలియక అన్నాను" అంది సుబ్బలక్ష్మి.

ఇంతలో సుగుణ భర్త రామారావు వచ్చాడు. సుగుణ సుబ్బలక్ష్మిని పరిచయం చేయకుండానే లోపలికి వెళ్ళింది. సుగుణ కోపంమీదఉందని తెలిసి రజనే పరిచయం చేసింది రామారావుకి. సుగుణ ఒక కప్పే తీసుకొచ్చి రామారావుకిచ్చింది. "మీ అందరికేపీ?" అన్నాడు రామారావు. "మా అందరికీ అయినాయి. ఖాలీ కప్పులు తీసుకెళ్ళడం చూశారుగా" అంది సుగుణ. "ఫరవాలేదు కొంచెం కొంచెం తీసుకోండి మళ్ళీ. నాకు కంపెనీ ఇస్తూ" అన్నాడు రామారావు. సుగుణ లోపలికి వెళ్ళింది కాఫీ తెచ్చేటందుకు. "సుగుణకూ, మీకూ ఎంత భేదం... ఎంతైనా మీకు తగదు సుగుణ" అంది సుబ్బలక్ష్మి చటుక్కున. రజనీ, రామారావు తెల్లబోయారు. "అదేమిటి?" అంది రజని నుదురు చిట్లిస్తూ... "క్షమించండి. నేను మనస్సులో ఏదీ దాచుకోలేను. ఉన్నది ఉన్నట్టు అనేస్తాను... వస్తాను, చెప్పండి సుగుణతో వెళ్ళానని" అని లేచి వెళ్లిపోయింది సుబ్బలక్ష్మి. రజని అడ్డు చెప్పలేదు. "ఎవరావిడ?" అన్నాడు రామారావు సుబ్బలక్ష్మి వెళ్ళినవైపు చూస్తూ. "సరిగా తెలియదు... మొత్తానికి ఎలాగో పరిచయమయింది"అంది రజని. "ఖర్మకొద్దీ మా పాలిట పడింది" అంది సుగుణ లోపలినుంచి వస్తూ. రజని కాని, రామారావుకాని సుబ్బలక్ష్మి అన్న మాటలు సుగుణతో చెప్పలేదు. "ఆవిడ ఉద్దేశమేమిటి?... ప్రకాష్ మనకు దగ్గరవాడని తెలుసుగదా ... అలా అంటుందేమిటి అతనిని గురించి మన దగ్గరే. మనకు బాధగా ఉంటుందనైనా తెలియదూ?"అంది సుగుణ. "సరేలే... భార్యను గురించి భర్తకు, భర్తను గురించి భార్యకుకూడ చెప్పడానికి వెనుదీయదు" అంది రజని. "ఆ బౌర్భాగ్యపు గుణంకూడా ఉంది...మరీ అంత జ్ఞానంలేని మనిషేమిటో...అలా అంటే తను వాళ్ళకు దగ్గరవుతానని ఉద్దేశ్యమేమో... ఏ భర్త మాత్రం మెచ్చుకుంటాడు తన భార్యను గురించి అసహ్యంగా మాట్లాడుతూఉంటే ... మరింత అసహ్యించుకుంటాడు అలా చెప్పేవాళ్ళని చూస్తే అని తెలియక్కర్లా" అంది సుగుణ చీదరించుకుంటూ. రజని, రామారావు ఊరికే కూర్చున్నారు... ఏమీ మాట్లాడలా. మరి కాసేపు కూర్చొని రజని వెళ్లిపోయింది.

మరో వారం రోజులకు సుగుణ ఆదివారం బాదరా వచ్చింది సాయంత్రవేళ రజని దగ్గరకు. "ఏమిటింత హడావిడిగా వచ్చావు" అంది రజని "ఈవిణ్ణి ఏంచేస్తేపాపంఉండదంటావ్" అంది సుగుణ క్రోధం పట్టలేక. "సంగతి వివరంగా చెప్పు" అంది రజని చేయి పట్టుకొనిలాగి సుగుణను మంచ మీద కూర్చోబెట్టి "బహుశా సుబ్బలక్ష్మిని గురించే" అనుకుంటూ. "నీకు పరళ తెలుసుగా. మా స్కూలులో పని చేస్తూంది" అంది సుగుణ ఉపోద్ఘాతంగా. "అవును మీ ఇంట్లో రెండు, మూడు సార్లు కలుసుకున్నాం" అంది రజని. "వినుచెబుతాను...మన కామన్ ఫ్రెండ్ సుబ్బలక్ష్మి బస్‌స్టాప్‌లో నుందని ఎవరో ఒకాయనతో గట్టిగా నిన్ను గురించి చెబుతోందట... మొన్నటి డ్రామాలో చాలా ఛండాలంగా వేశానని ... బి. ఏ. చదువుతున్నానంది కాని ఎంతవీరకు నిజమో తెలియదని"... రజని నవ్వుతూ "అంతేగదా" అంది. ఇంకా విను. "పెళ్ళి కాలేదింకా... ఎవరో ప్రకాశ్ అట. ఆతనిని చేసుకుంటుందట" అని అందిట, రజని తెల్లబోయింది' కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "ప్రకాశ్‌కు పెళ్ళయింది కదూ?" అంది రజని. "ఏడాది క్రితమే అయింది. ఆ సంగతి పరళకి కూడా తెలుసు. తనూ, నేనూ కలిసే వెళ్ళాం పెళ్లికి... పరళకి తెలియదు ఈ సుబ్బలక్ష్మి ఎవరో... ఏదిటా అని తెల్లబోయి నింటోందట... ఇంతలో ఆవిడకు తెలిసినాయన బస్ వస్తే వెళ్ళిపోయాడట. ఆయన వెళ్ళాక ఇటు తిరిగిందట పరళ వైపు. "మీరెక్కడికి వెళుతున్నారు,మీ పేరు ఏమిటి?" అని అడిగిందట. పరళ చెప్పి. "రజని మీకు తెలుసునా?" అందిట. "ఏమందట దానికి" అందిరజని. "నాకు అంత బాగా తెలియదు. సుగుణ నాకు బాగా స్నేహితురాలు. ఆవిడ భర్త కూడా నాకు బాగా తెలుసు. వాళ్ళింటికెళ్ళినప్పుడే పరిచయం అయింది రజనితో" అందట అంది సుగుణ. "బాగానే ఉంది" అ ది నిట్టూరుస్తూ రజని ..... "అప్పుడే ఎక్కడ యిం ది.....పాం రామారావు గారు సుగుణని అంత ప్రేమగా చూస్తున్నట్టుగా కనపడరు..... మొన్న నాదగ్గిరచెప్పి ఏడ్చింది... ఏదో ఓదార్చాను.....అయినా రజని ఎలాంటిది.....ఊరికే సుగుణ వాళ్ళింటికి ఎందుకు వస్తుంది అందిట" ఇక పరళ ఉండాలేక "సుగుణని రామారావుగారు సరిగా చూడకపోవడమేమిటి!.....సుగుణ నాకు దగ్గరి స్నేహితురాలు - బంధువుకూడా... ఒకవేళ- ఒకవేళ చూడకపోయినా అలాచెప్పుకునే మనిషికాదు సుగుణ.....మీరు పొరబడుతున్నారు" "అందిట"... "ఊ!అంటే" అంది రజని ఉత్సాహంగా "ఓ పోనుగుణ మీకు కూడా బాగా తెలుసు నన్నమాట.....మళ్లీ అనకండి సుగుణతో.....పాపం బాధా పడుతుంది.....ఏదో కష్టంలో ఉండి హృదయం విప్పుకుని చెప్పుకుంది" అందిట. పరళవచ్చి ఆవిడ్ని కనుక ఈసారి ఎప్పుడైనా మీ ఇంటికివచ్చినట్టుగా తెలిస్తే నేనొచ్చి స్వయంగా బయటకు గెంటుతాను, జాగ్రత్త అని చెప్పింది. సంగతేమిటంటే ఈ భాగవతం అంతా చెప్పింది— ఆవిడ నలుగురి మనిషేనా.....ఏమిటి బస్‌స్టాప్‌లో అలా గట్టిగా మాట్లాడుతూ ఉంటే అక్కడున్న వాళ్ళందరికీ కాలక్షేపమేగా..... పరళే కనుక సరిపోయింది.....ఇంకెవరైనా అయితే" అంది సుగుణ....."డబ్బు ఖర్చులేని ప్రోపగాండా....."అంది రజని కాసేపాగి" "చాలా భయంకరమయిన మనిషి, పిచ్చిదనిచెప్పి జాలి పడాల్సిన మనిషికాదు" అంది రజని. "ఛీ! తలుచుకోవడానికి కూడా అసహ్యంగా ఉంది.....ఇన్నిబద్ధాలేమిటి?.....నా కష్టసుఖాలు చెప్పుకోవడానికి ఇక పాపం ఈవిడొక్కతే దొరికింది నాకు" అంది సుగుణకసిగా. "ఆయనతో చెప్పావా?" అందిరజని. "ఆ! చెప్పాను నవ్వి అందరూ నీలాంటి వాళ్లు రజనిలాంటివాళ్ళు, పరళలాంటి వాళ్ళే ననుకున్నావా.....మనమొద్దనుకున్నా ఇలాంటివాళ్ళు తటస్థపడుతూ ఉంటారు.....పట్టించుకోకూడదు.....నీకు ఇంకా ఇలాంటి అనుభవాలు క్రొత్త కనుక బాధగా ఉంది కాని.....ముందు ముందు నీవు నాలాగే ఇలాంటివి విని నవ్వి ఊరుకుంటావ్! అంతకన్న మనం చేయగలిగింది కూడా ఏమీ ఉండదు అన్నారు "అంది సుగుణ ..... ఆయన చెప్పింది నిజమే అని "ఎస్తోంది" అందిరజనిఆలోచనగా... "అలాగే నవ్వి ఊరుకుంటా..... ఈ సారి రానీ చెప్పుదీసుకుకొట్టి పంపిస్తా" అంది సుగుణ ఉద్రేకంగా. "అలాంటి పనులు చేయకు..... ఆ విడ్ని భూషించినా, దూషించినా కూడా చూచేవాళ్ళకు ఎబ్బెట్టుగా ఉంటుంది .....ఆవిడే మా నాభిమానాలు, సిగ్గుబడియం అన్నీ ఒదులుకున్న మనిషిలా కనపడుతోంది" అందిరజని.....మరికాసేపు కూర్చుని సుగుణ వెళ్ళిపోయింది... రజనికి కూడ రెండు మూడు రోజుల వఱకు చాల బాధగా ఉంది ఆ విషయము తలుచుకుంటే. నాలుగోరోజు సుబ్బలక్ష్మి వచ్చింది. రజని ముభావంగా ఊరుకుంది.....సుబ్బలక్ష్మి చేతులపంక చూచుకుంటూ కాసేపు ఊరుకుంది. రజనికి తలెత్తి సుబ్బలక్ష్మి వంక చూడడానికే అసహ్యంగా ఉంది. "నాకు తెలుసు.....నీకు నామీద కోపంగా ఉంటుందని సుగుణ ఏదో చెప్పి ఉంటుంది అది నా మీ ద.....నీవు నమ్మేసి ఉంటావ్" అంది సుబ్బలక్ష్మి. "ఏమీ చెప్పలేదు....." అంది రజని ఎటో చూస్తూ "నాకు తెలుసు... నీవింకా చిన్నపిల్లవు... ... నాకున్న అనుభవంనీకులేదు.....నేను చాలా ఢక్కా మొక్కీలు తిన్న మనిషిని. నేను మళ్ళ పెళ్ళిచేసుకున్నప్పుడు నలుగురూ నన్ను నానా మాటలు సూటీ పోటీగా అన్నారు ..... చాలా కష్టగా ఉండేది వాళ్ళమీద.. తరువాత క్రొద్ది రోజులకే, ఆయనకి క్కడికి ట్రాన్స్ఫరయితే వచ్చేశాము నుతో.....ఆయన చాలా మంచివారనుకో.....అయినా ఆయనకు కూడ సరిగా తెలియదమ్మా.....కట్టె విరిచినట్టు మాట్లాడుతారు.....అందుకే మిమ్మల్ని మా ఇంటికి రమ్మనడానికి వెనుకాడతా.ను ఆయనను మానర్స్ తెలియవనుకుంటారని. అంతెందుకు మొన్ననెవరో ఇలాగే నలుగురు స్నేహితులు వచ్చారు. ఏదో ఊరి నుంచి వెళుతూ చూచిపోదామని... ఇంట్లో పాలులేవు టీ పెడుదామంటే ...అయినా ఏదో మర్యాదకి టీపుచ్చుకుని వెళ్ళండి అన్నాను.....వాళ్లు అక్కర్లేదంటూనే ఉన్నారు. బతికానా అనుకున్నా...ఇంతలో ఈయన ఏదో మునిగిపోయినట్లుగా పాలు అయిపోయా వన్నారుగా ఇంబాక అన్నారు...బచ్చానుకో సర్దిచెప్పలేక ఆ లాంటి మనిషి" అంది సుబ్బలక్ష్మి. రజనికి నవ్వొచ్చింది. "భర్త పాపం ఈవిడలాంటి మనిషికాదు కాబోలు ఏదోఆశయంతోసమా ఈవిడంటే జాలిపడో "చేసుకుని వుంటాడు" అనుకుంది..... "రజనీ నువ్వుంటే నాకు ఏదో తెలియని అభిమానం...నీవు స్నేహం చేయొద్దన్నా నిన్నొదిలి వెళ్ళేదిలేదు. నీకు కోపం వచ్చినాసరే.....నాకు తెలియదు. ఒక్కొక్కళ్ళనిచూస్తే అలా అతికిపోతుంది మనస్సు...సుగుణతో నిన్ను గురించి అన్నమాట నిజమే కాని...చెడుగా మాత్రం అనలేదు... నిద్రలోలేపి అడిగినా రజని చాలా మంచిది...చిన్నదైనా నాకంతో గౌరవం ఆ అమ్మాయంటే అనే అంటాను.....ఒకవేళ ఏదైనా సందర్భంలో నాకు తెలియకుండా నేనేదైనా నిన్ను గురించి అన్నట్టుగా వినా ఆది మనసులో పెట్టుకోవద్దు ...నీకు నిజంగా నామీద కోపంవస్తే నన్ను తిట్టు. అడిగేయి. కాని ఇలా ముభావంగా ఉండొద్దు"అంది సుబ్బలక్ష్మి కళ్లల్లో నీళ్లు నింపుకుంటూ. రజని కళ్ళల్లోనూ నీళ్లు తిరిగాయి. "బాబుకి ఒంట్లో బాగాలేదు. నెలఖరు- రజనీ నీదగ్గర 15 రూ॥ లుంటే యియ్యి. డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్లాలి.....నిజానికి నాకు దగ్గర స్నేహితులెవరూగూడా లేరు- ఎరివనైనా అడుగుదామన్నా...చాలా జ్వరంగా ఉంది బాబుకి...పెళ్ళయిన ఆయి దేళ్ళకి పుట్టాడు. ఇక పిల్లలు పుట్టరనుకుంటూ ఉండగా" అని ఏడ్వటం మొదలు పెట్టింది. రజని మనస్సు కరిగింది. "ఊరుకోండి. జ్వరమేగా నయమవుతుంది" అనిచెప్పి లోనకువెళ్లి కాలేజి ఫీజు కడదామని పెట్టుకున్న డబ్బులోనుంచి 15రూ॥లు తీసుకొచ్చి ఇచ్చింది. సుబ్బలక్ష్మి తీసుకువెళ్ళిపోయింది. "పాపం పిచ్చావిడ అనుకుంది రజని.

(సశేషం)

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

14-5-1961 ఆదివారము నుంచి 20-5-1961 శనివారము వరకు

గ్రహగతి: మేషములో 14వరకు రవి-వృషభములో బుధుడు 14నుంచిరవి-కర్కాటకములో కుజుడు - సింహములో రాహువు - మకరములో శని, గురులు - కుంభములో కేతువు - మీనములో శుక్రుడు- మేష, వృషభ, మిథున, కర్కాటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆరోగ్యముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. విశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము యెడతెగకుండా ఉంటుంది. కాని హాని, శత్రుభీతి, వైరము, ధన నష్టము సంప్రాప్తమవుతవి. 14 వరకు స్థానచలనము 14 నుంచి భీతి, 17, 8, 19 తేదీలు మంచివి. అశ్విని- 14వరకు యత్నీకృత కార్యాలస్యము 15 నుంచి వంచకులైన మిత్రులవల్ల మోసము. 14 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము 15 ఇష్టమిత్రగోష్ఠి ధననిక్కచ్చి. 19 బంధుదర్శనము, నాట్యదర్శనము. భరణి- 14 వరకు ధనవిషయమై ప్రయత్నము 15 నుంచి కించిద్ధనలాభము. 15 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ ఇష్టమిత్రగోష్ఠి, కార్యాటంకము 20 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము. కృత్తిక- 14 వరకు నూతన వ్యాపార ప్రయత్నము 15 నుంచి వ్యవసాయములయందు ఆసక్తి. 16 బంధుదర్శనము రాజజన సల్లాపము, 18 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ 20 బంధుదర్శనము, మతిమరపు.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంతానశ్రేయస్సు ఒనగూడుతుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కుటుంబ అరిష్టము, కలహము, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి. 14 వరకు వ్యయము 14 నుంచి చలనము. 20 వ తేదీ మంచిది. రోహిణి- 14 వరకు ఆకస్మిక రాజసన్మానము 15 నుంచి రాజకీయ వ్యవహారాటంకము. 16 బంధుదర్శనము అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. మృగశిర- 14 వరకు యత్నీకృత కార్యసాధనము 15 నుంచి మిత్రజనవశ కార్యానుకూల్యము. 16 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము. 17 ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,

ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని ఆరోగ్యము బాగుండదు. కలహము, హాని, అవమానము, దుఃఖము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 14 వరకు ఆరోగ్యము 14 నుంచి ఇనుమడించిన వ్యయము. ఆర్ద్ర- 14 వరకు స్వాధికారాభివృద్ధి 15నుంచి నష్టధనప్రాప్తి. 17 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. పునర్వసు 15వరకు ప్రయత్నముతో కార్యసాధనము 15 నుంచి యత్నీకృత కార్యసాధనము. 17 బంధుదర్శనము సాధుజన సందర్శనము 18 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్త్ర సందర్శనము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆరోగ్యం మేలుగా ఉంటుంది. స్త్రీ లాభము సమకూరుతుంది. కాని దండుగలు, ఖేదము, కలహము, హాని సంప్రాప్తమవుతవి. 14 వరకు జయము 14 నుంచి ఇనుమడించిన ఆరోగ్యము. 14వ తేదీ మంచిది. పుష్యమి - 14 వరకు ఆకస్మిక ధనవ్యయము 15 నుంచి స్వాధికారాభివృద్ధి. 14 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 18 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము ఇష్టమిత్రగోష్ఠి ఇతిరులవలన క్రమ. ఆశ్లేష 14 వరకు ఆత్మబంధువైపువ్యయము 15 నుంచి మిత్రజనసల్లాపము. 14 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము 18 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము 19 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారం వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కాని దుఃఖము, త్రిగుణీకృత భీతి,సంతాపము సంప్రాప్తమవుతవి. 14 వరకు దరిద్రదశ 14నుంచి జయము. 15, 16 తేదీలు మంచివి. మఘ- 14 వరకు వ్యవసాయములందు ఆసక్తి 15 నుంచి ఆకస్మిక ధనవ్యయము. 14 బంధుదర్శనము, మనఃకాఠిన్యము. 15 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష 19 బంధుదర్శనము, జ్యోతిషవిద్యాప్రసంగము. పుబ్బ- 14 వరకు క్రయ విక్రయమూలక ధనలాభము 15 నుంచి ఆత్మబంధు వైషమ్యము! 15 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాదరణము, 20 ఇష్టమిత్రగోష్ఠి, వినోదక్రీడాసక్తి; ఉత్తర- 14 వరకు మిత్రజనవశ కార్యానుకూల్యము. 20 బంధుదర్శనము, అన్యస్థల నివాసము.

కన్య:

ఉత్తర 2, 3, 4, పాదములు,

హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని కార్య విఘ్నములు, క్లేశము, హాని, పీడ సంప్రాప్తమవుతవి. 14వరకు అనారోగ్యము 14 నుంచి దరిద్రదశ. 17, 18, 19 తేదీలు మంచివి. హస్త- 14 వరకు నష్టధనప్రాప్తి. 15 నుంచి క్రయ విక్రయమూలక ధనలాభము. 16 బంధుదర్శనము, అప్రియవార్తాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. చిత్త- 14 వరకు మిత్రజన సహాయము. 15 నుంచి రాజకీయ వ్యవహారజయము. 16 బంధుదర్శనము, తొందరమాటలు. 17 ఇష్టమిత్రగోష్ఠి, నీచకార్యప్రీతి.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,

విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఇనుమడించిన క్లేశము, ధన నాశము, ఇనుమడించిన ఆరోగ్యము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 14, 20 తేదీలు మంచివి. స్వాతి- 14 వరకు నూతన కార్యనిర్మాణము 15 నుంచి రాజకీయ వ్యవహారజయము. 17 బంధుదర్శనము, చంచల మనస్సు. ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. విశాఖ- 14 వరకు మిత్రజన సల్లాపము 15 నుంచి మిత్రజన సహాయము. 17 బంధుదర్శనము, కఠినసంభాషణ 18 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వంతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని విరోధము, ఆపద, హాని, వ్యసనము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 14 వరకు శత్రునాశము 14 నుంచి ఆరోగ్యము. 14, 15, 16 తేదీలు మంచివి. అనూరాధ- 14 వరకు అకారణ శత్రుత్వము 15 నుంచి సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 14 ఇష్టమిత్రగోష్ఠి, శౌర్యము. 18 బంధుదర్శనము, దేవతాభక్తి, ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వివాద. జ్యేష్ఠ- 12 వరకు కించిద్ధనలాభము 15 నుంచి స్వప్రజ్ఞాకార్యాలోచనము.14 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము. ఇష్టమిత్రగోష్ఠి, కార్యవైకల్యము. 18 బంధుదర్శనము, సంఘములో గౌరవము. 19 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ

1 పాదము.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఆధరణ ప్రాప్తి యుండగలదు. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శుభయోగము కొనసాగుతుంది. కాని సంతాపము, హాని, భీతి సంప్రాప్తమవుతవి. 14 వరకు చిత్తచాంచల్యము. 14 నుంచి శత్రునాశము. 14, 20 తేదీలు కిట్టు తక్కిన అన్ని రోజులు మంచివే. మూల- 14 వరకు రాజకీయ వ్యవహార భీతి 15 నుంచి అకారణ శత్రుత్వము. 14 బంధుదర్శనము, ధనలాభము. పూర్వాషాఢ- 14 వరకు రాజకీయ వ్యవహారాటంకము 15నుంచి ఈప్సితకార్యవిఘ్నము. 15 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, కామచింత. 20 ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్రధారణ. ఉత్తరాషాఢ- 14 వరకు రాజకీయ వ్యవహార జయము. 15నుంచి రాజకీయ వ్యవహార భీతి. 15 బంధుదర్శనము, ధనలాభము. 16 ఇష్టమిత్రగోష్ఠి, మధురపదార్థ భక్షణము. 20 బంధుదర్శనము, సంగీత సరస సల్లాపములు.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు

శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈ వారము ఆరోగ్యముతో ప్రారంభమైలాభంతోఅంతమవుతుంది. దరిద్రదశ, త్రిష్టట, అపరాధము, కలహము, ఆపద, సంప్రాప్తమవుతవి. ఇట్టున్నా సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. 14 వరకు లాఘవము 14 నుంచి చిత్తచాంచల్యము. 17,18,19 తేదీలు మంచివి. శ్రవణం- 14వరకు రాజకీయ వ్యవహారజయము 15 నుంచి ధన విషయమై ప్రయత్నము. 16 బంధుదర్శనము, అధిక వ్యయము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. ధనిష్ఠ- 14 వరకు సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి. 15 నుంచి నాటకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి. 16 బంధుదర్శనము, వ్యర్థముగా తిరుగుట. 17 ఇష్టమిత్రగోష్ఠి, వృథాశ్రమ.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం,

పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. లాభము ఎడతెగకుండా ఉంటుంది. అదృష్టము కలసివస్తుంది. కాని శోకము, ఇనుమడించిన భయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 14 వరకు సంపద 14 నుంచి లాఘవము. 14, 20 తేదీలు మంచివి. శతభిషం- 14 వరకు సంగీత సాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి 15 నుంచి ఆకస్మిక రాజసన్మానము. 17 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి. పూర్వాభాద్ర - 14 వరకు స్వప్రజ్ఞాకార్యాలోచనము 15 నుంచి సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి. 17 బంధుదర్శనము, పుణ్యకథాశ్రవణము 18 ఇష్టమిత్రగోష్ఠి, మందవ్యవహారములు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము,

ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. లాభము ఇనుమడించియుంటుంది. కాని క్లేశము, విడువని వ్యయము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 14 వరకు భీతి 14 నుంచి సంపద. 15, 16 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- 14 వరకు వంచకులైన మిత్రులవల్ల మోసము. 15నుంచి నూతన కార్యనిర్మాణము. 14 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము 18 బంధుదర్శనము నీతిక సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. రేవతి - 14 వరకు ఈప్సితకార్య విఘ్నము 15 నుంచి ప్రయత్నముతో కార్యసాధనము. 14 బంధుదర్శనము ధననిక్కచ్చి ఇష

శ్రీనాథభారతము

శ్రీనాథుని కాలపు మత, సాంఘిక, రాజకీయ పరిస్థితులు (4)

కుమారి బి. విజయభారతి

శైవ, వైష్ణవాలయములందు పరివార దైవములసంఖ్య యధికము కాజొచ్చినది. విష్ణ్వాలయమున ద్వాదశాళ్వారుల విగ్రహములుండుట ఆచారమైనది. ప్రొక్కుబడులు చెల్లించుట సర్వసాధారణమైనది. సిద్ధులను వారి మానవాతీత శక్తులను జనులు పూర్తిగా విశ్వసించుచుండిరి.

రాజమహేంద్రవరము, ఓరుగల్లు నగరములందు మహమ్మదీయుల కొఱకై మసీదులు నిర్మింపబడినవి.

కళలు - శాస్త్ర విద్యలు

ఈ కాలమున కళాపోషణ ఉచ్చస్థితినందెను. రెడ్డిరాజులు వసంతరాయ బిరుదాంచితులు. కుమారగిరిరెడ్డి వసంతరాజీయమను నాట్యశాస్త్రమును, నాట్యవేమును కుమారగిరి రాజీయమను పేర కాళిదాస నాటకత్రయమునకు వ్యాఖ్యానమును పెదకోమటి వేమారెడ్డి సాహిత్యచింతామణి, సంగీత చింతామణి, అమరుకమునకు వ్యాఖ్యలను వ్రాసెను. బాలసరస్వతి, త్రిలోచనాచార్యుడు, కోలాచల పెద్దిభట్టు వామన భట్టబాణుడు, మల్లికార్జునూరి, మొదలగు విద్వాంసులు ఆ కాలమునందలివారు. కవిసార్వభౌముడగు శ్రీనాథుడు రెడ్ల ఆస్థాన విద్వాంసుడు. మామిడిసింగన శ్రీనాథునిగూర్చి,

"బ్రాహ్మీదత్త వరప్రసాదుడ వురు ప్రజ్ఞా విశేషోదయా
జిహ్మ స్వాంతుడ వీశ్వరార్చన కళాశీలుండ వభ్యర్హిత
బ్రహ్మాండాది మహాపురాణచయ తాత్పర్యార్థ నిర్ధారిత
బ్రహ్మజ్ఞాన కళానిధానమవు నీ భాగ్యంబు సామాన్యమే!

అని ప్రశంసించినాడు. ఇతడు, సంస్కృత ప్రాకృత శౌరసేనీ ముఖ్య భాషా పరిజ్ఞాన పాటవముగలవాడు. ఈతనిచే నోడింపబడిన డిండిముడు అష్టభాషా విశారదుడు. కవులు రత్నాంబరములు, కనకాభిషేకములు, కస్తూరి శాదానములు, హేమ పాత్రాన్నములు అనుభవించుచుండిన రోజులవి. వారు కేవలము కవితాగోష్ఠియందే దనులొక్కొనక ప్రభుత్వ కార్యనిర్వాహకులుగను ఉండిరి.

వైద్యము, జ్యోతిషము, తర్కము, వేదాంతము, ధర్మశాస్త్రము' ఆగమములు మొదలగు శాస్త్రవిద్యలును, నృత్యము, సంగీతము, శిల్పమువంటి లలిత కళలును వృద్ధినొందినవి. పెదకోమటి వేమని ఆస్థానమున సింగవార్యునివంటి భిషగ్వర్యులును, మామిడి సింగనవంటి దైవజ్ఞ శిఖామణులును ఉండిరి. వీరభద్రారెడ్డి భార్య అని తల్లి, పరహితాచార్యుడను వైద్యునకు కలువచేరు గ్రామమును దానము చేసినది. లకుమాదేవి కుమారగిరిరెడ్డి ఆస్థాన నర్తకి. సమకాలీన విజయనగర రాజ్యమున మాధవ విద్యారణ్యుల వారు అనేక శాస్త్ర గంథములను రచించిరి. పెదకోమటి వేమారెడ్డి, వీర నారాయణ చరితమును భాణమును రచించినట్లు తెలియుచున్నది. విద్యలన్నియు బ్రాహ్మణులయందు కేంద్రీకృతములై యుండినవి. వారు సర్వసాధారణముగా వేదములు చదివి, తదర్థము లెరిగి, ధర్మశాస్త్రంబులు పఠించి, పురాణము లధిగమించి, యంగంబు లభ్యసించి, తర్కంబు లాలోడించి, ధనుర్వేదంబవగాహించి, నాట్యవేదంబు గ్రహించి, అర్థశాస్త్రంబు ప్రాపించి, మంత్రశాస్త్రంబులు తెలిసి, భాషలు గఱచి, లిపులు నేర్చి శబ్దార్థంబుపార్జించుచుండిరి అని శ్రీనాథుడు కాశీఖండమున తెలిపియున్నాడు. ప్రజలకు పురాణములు బ్రాహ్మణులే వినిపించుచుండిరి.

మంత్రులును బహుభాషా విశారదులు. అన్నయామాత్యుడు, అరబీ భాష, తురుష్కభాష, గజకర్ణాటాంధ్ర భాష, గాంధార ఘూర్జరభాషలు, మళయాళము, శకసింధు సౌవీర బర్బర కరహాట భాషలయందు ప్రవీణుడై యుండెను.

విజయనగర రాజవంశమునకుచెందిన కంపరాయని భార్య గంగాదేవి సంస్కృతమున మధురా విజయమును రచించెను. శ్రీశైల మఠాధిపతియగు ముమ్మడి శాంతయ్య తల్లి ముమ్మనాంబ సకల విద్యా పారంగతురాలు.

వ్రాత విశేషముగా తాటాకులపైననే జరుగుచుండెను. తాటాకులపైన అక్షరములు గుండ్రముగా వ్రాయవలెను. అందువలన ఆ కాలపువారి వ్రాతలు సుందరములై యుండినవి; కాటయ వేమని వ్రాయసకాడు బాచమంత్రి వడిగానను, గుండ్రముగాను వ్రాయుటకు పేరెక్కినాడు.

"కలయ పసిండి.....మేలు మేలన్"

"కన్నుల పండువై యమరు కాగితము దలి వర్ణ పద్ధతుల్" అనుటచే ఆనాడు కాగితములును ప్రచారమునందున్నట్లు తెలియుచున్నది. కరణములు లెక్కలు వ్రాయుచుండిరి. వారు ఆసాధ్యులనియు దుర్గ్రహులనియు పేరు పడిరి. వ్రాత కానిని నమ్మరాదను అపఖ్యాతి వారికుండెను.

వ్యాపారము - పరిశ్రమలు

దేశము శాంతిసౌభాగ్యముల ననుభవించుచుండుటచే వర్తకవ్యాపారము లుద్ధృతముగా సాగుచుండినవి. వ్యాపారము చేయువారిలో బలిజలు, కోమట్లు ముఖ్యులు. పెద్ద పెద్ద గ్రామములందు వారమున కొకమారు సంతలు జరుగుచుండెను. రూక, పసిడి టంకము, నిష్కము, గద్దె (గద్యాణము) దీనారము, మాడ ఆనాటి నాణెములు. నూనె సంతలవంటి ప్రత్యేక సంతలుండెడివి. అత్రిపాచీన కాలమునుండియు, ఆ ప్రదేశము నాకాయానము చేసినవారు. రెడ్డి రాజుల కాలమున తూర్పు తీరమందలి మోటుపల్లి రేవు నుపసిద్ధమైనది. అనపోతారెడ్డి దీనిని అభివృద్ధి పరచెను. దీనికే ముసుళ పురమను నామాంతరము గలదు. ఈ రాజు సరుకులపై సుంకములు నిర్ణయించి, కొన్నింటిపై తగ్గించి, కొన్నిటిపై తొలగించి వానిని దరకు తెలియజేయుటకై క్రీ. శ. 1358లో తెలుగు, తమిళ భాషలలో శాసనము వ్రాయించి. మోటుపల్లి తీరమున వేయించెను. విదేశ వ్యాపారములకు రక్షణ నిచ్చెను. సముద్రపు దొంగలవలని భయములేకుండ నిరాటంకముగా వర్తకము సాగినది. బర్మా, మలయా, ఇండోనేషియా, చీనా, పర్షియా, అరేబియా, సింహళ ద్వీపములనుండి ఓడలు తూర్పు తీర పట్టణములకు వచ్చుచు పోవుచుండెను. ఈ కాలపు వైశ్య కుటుంబములలో అవచి వారి కుటుంబము ప్రసిద్ధిపొందినది

కుమారగిరిరెడ్డి వసంతోత్సవారులకై అవచి తిప్పయసెట్టి ద్వీపాంతరములనుండి చందనాగురు కర్పూర హిమాంబు కుంకుమ రజః కస్తూరికా ద్రవ్యములు మాణిక్య ఆది వస్తువులు చయమును తెప్పించుచుండెను.

"పండువా నురధాణి.....క్షేత్రజములు"

ఇండోనేషియా దీవులనుండి సుగంధ ద్రవ్యములు సింహళమునుండి ఏనుగులు, పర్షియానుండి గుఱ్ఱములు, సింహళమునుండి ముత్యములు, చైనానుండి పట్టుబట్టలు దిగుమతి అగుచుండెను. తెలుగు దేశమున సన్నూలు బట్టలుత్పత్తి యగుచుండెను. వీనినే విదేశములకు రేగుమతి చేయుచుండిరి.

నూనె పరిశ్రమ, పాత్ర పరిశ్రమ నూలువడుకుట, ఆభరణ పరిశ్రమ మొదలగు కుటీర పరిశ్రమలు విస్తారముగా నుండెను. రెడ్డిరాజ్యము నిరంతరము ఇరుగు పొరుగు రాజ్యములతో యుద్ధములు చేయవలసి వచ్చుచుండుటచే యుద్ధమునకు వలయు కత్తులు, ఖురికలు, ఈటెలు, బల్లెములు విరివిగా తయారు చేయుచుండెడివారు. తెలంగాణములోని నిర్మల్ కత్తులు జగద్విఖ్యాతములు. అచటి ఉక్కుకత్తులు "డెమస్కస్"కు యెగుమతి యగుచుండెను. అద్దములను తయారు చేయుచుండిరి. కాగితపు పరిశ్రమకూడ నున్నట్లు తెలియుచున్నది.

ప్రతి గ్రామమునందు కంసాలులు, కమ్మరులు, వడ్రంగులు, తాపీ పనివాండ్రు కంచరి పనివాండ్రు కుమ్మరులు, సాలెలు, అద్దకపు పనివారు ఉండిరి. ఇందు మొదటి అయిదు తరగతుల వారును, తాము విశ్వకర్మ సంతతివారమని తలంచుచు, ఆచారి, ఒజ్జ అను గౌరవ నామములు వాడుకొనుచుండిరి. బంగారు నగలు చేసి, వానిపై వివిధములగు రత్నములను తాపటము చేయుట, దేవస్థానములకు రత్నస్థగిత పాత్రములు, ఆభరణములు చేయుట, వారి శిల్పము రాగి, కంచు, ఇత్తడి, ఇనుము లోహములతో వివిధములగు వస్తువులు తయారగుచుండెను. దంతపు పరిశ్రమ వ్యాప్తియందుండెను. దంతపు నగిషీలు నిపుణముగా చేయబడుచుండెను. నీలిమందు తయారు చేయబడుచుండెను. ఇది చాల ప్రాచీన పరిశ్రమ. మంజిష్ఠ, లక్క, పసుపు, ఇనుము వానితో రంగులు తయారు చేయుచుండిరి.

వర్తకము

ఆనాడున్న ప్రధాన ప్రయాణ మార్గములంతగా తెలియవచ్చుటలేదు. కంచినుండి నెల్లూరు, ఓరుగల్లులమీదుగా అయోధ్యకొక మార్గముండెనని కేతన ఆంధ్రభాషా భూషణము వలన తెలియుచున్నది.

కృష్ణా, గోదావరులవంటి నదులను దాటుటకు "పుట్టి" అను సాధనమును ఉపయోగించుచుండిరి.

సముద్ర యానమునకై కప్పలి జోగు, వల్లి, పలిక, సమ్మన అను పడవల నుపయోగించిరి. గారడి విద్యలు ప్రచారమందుండినవి. ఇందు జలస్తంభన, శిలాస్తంభన, స్థల స్తంభన, అగ్నిస్తంభన, వాయుస్తంభన, రక్తస్తంభన, ఇంద్రజాల, మహేంద్రజాల, అదృశ్యకరణ, అదృశ్యాకర్షణ, నష్టవస్తు సముద్ధరణవంటి విద్యలుండెను.

ఈవిధముగ శ్రీనాథుని కాలపు చరిత్ర చరిత్రయందజరామరమై వెలుగొందుచున్నది. దేశమున శాంతి - భద్రతలు నెలకొల్పి, ప్రాచీన హైందవమత సంస్కృతులను తురుష్కుల కాహుతి కాకుండ కాపాడిన వారు రెడ్డిరాజులు. వాఙ్మయ పోషణమునను, విదేశ వ్యాపారమునందును, సంస్కృతి వికాసమునను ఈ కాలము ఎన్నదగినది.

ఏవిధముగ జూచినను యీ శతాబ్దము ఆంధ్రదేశ చరిత్రమునందు దేదీప్యమానమగు అధ్యాయమని చెప్పవచ్చును.

(ఇంకా వుంది)

పోషణకు అనుసరించే శాస్త్రీయ పద్ధతి

[ఆచార్య ఓల్గా మొల్చనోవా]

ఆహార పోషణకి శాస్త్రీయమైన ఒక పద్ధతిని రూపొందించడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు కొన్ని సంవత్సరాలుగా పరిశోధన సాగిస్తున్నారు. పరిశోధకులు, గనులకు, ఫ్యాక్టరీలకు, కర్మాగారాలకు, పాఠశాలలకు, శిశు శిక్షణాలయాలకు, వ్యవసాయ క్షేత్రాలకు స్వయంగా వెళ్ళి పరిస్థితులు పరిశీలిస్తారు. దేశంలో విభిన్న వాతావరణ మండలాలకువెళ్లి, వివిధ వృత్తులలో పనిచేసే విభిన్న వయస్సులలో వారు పరిశ్రమించడంలో ఎంతెంత శక్తి వెచ్చిస్తారో గమనిస్తారు. ఈ పరిశీలన ఫలితంగా ఆహార పోషణ ప్రమాణాలలో, కూర్పులను అనుగుణమైన విభిన్న రీతులు నిర్ణయమైనాయి.

నాలుగు తరహాలు

ఈ పరిశోధన ప్రకారం దేశంలో వయోజనులను వారి వారి వృత్తి వ్యాపకాల తీరులనుబట్టి నాలుగు తరహాలుగా విభజించారు. మొదటి వర్గంలో వైద్యులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, కార్యాలయాలలో పని చేసేవారు మొదలైనవారున్నారు. వీరికి కండరాలు వంచి పాటుపడవలసిన అవసరంలేదు. ఇటువంటి వారికి రోజూ పోషణలో 3100 కాలోరీల పటిమి అందితేచాలు. రెండో వర్గంలో ఎలెక్ట్రీషియన్లు, తరిమెన త్రిప్పేవారు, మగ్గాలవద్ద పనిచేసేవారు మొదలైన వారున్నారు. వీరికి కొంత శరీర పరిశ్రమ, నైపుణ్యం అవసరం. వీరికి రోజూ 3600 కాలోరీలు అందాలి, మూడో వర్గంలో కమ్మరులు, ఫిట్టర్లు, వ్యవసాయ కార్మికులు మొదలైన వారున్నారు. వీరికి దేహ పరిశ్రమ అధికం. 4000 కాలోరీలు అవసరం, నాలుగో వర్గంలో అత్యధికమైన పరిశ్రమ చేసేవారున్నారు. వీరికి రోజూ 4600 కాలోరీలు అందాలి.

ఈ విధంగా శాస్త్రీయమైన పద్ధతిలో, సోవియట్ ప్రజల పోషణావసరాలను నిర్ణయించారు. ఈ ప్రకారం ఆహార పదార్థాల అవసరాలు కూడా నిర్ణయమైనాయి. ఉదాహరణకి, వయోజనులను దామాషాని ఒక్కొక్కరికీ మాంస కృత్తులు రోజుకి 100 గ్రాములు లభించాలి. ఆరోగ్యకరమైన జంతు మాంసాలద్వారా నూటికి 60 వంతులు లభించేలా చూడాలని సోవియట్ శాస్త్రజ్ఞులు సూచించారు.

అయితే ఇతర ఆహార పదార్థాల పోషణనిబట్టి మాంస కృత్తుల నిష్పత్తి ఆధారపడి ఉంటుందని అందరికీ తెలిసినదే. సోవియట్ శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధన ఫలితంగా, ఆహారంలో పోషక పదార్థాల నిష్పత్తి మొత్తం కాలోరీలలో నూటికి 14 వంతులు మాంస కృత్తులు, 30 వంతులు కొవ్వు పదార్థాలు, 56 వంతులు పిండి పదార్థాలు ఉంటే, అది ప్రశస్తమైన నిష్పత్తి అని కనిపెట్టారు. అంటే కొవ్వు పదార్థాలు పిండి పదార్థాలు మాత్రమే కాకుండా, మాంస కృత్తులు పెంచితే కూడా కాలోరీ ప్రమాణం పెరుగుతుందన్నమాట.

వివిధ రకాల ఆహార పదార్థాలు

ఆపైన ఆహార పదార్థాల వాడకంలో నికరమైన ప్రమాణాలు నిష్పత్తి నిర్ణయించాలి. శరీరానికి అగత్యమైన సకల పోషణ పదార్థాలూ అందేలాచూసి, మళ్ళీ రుచిలోనూ పదార్థాలలోనూ వైవిధ్యానికి కూడా ఉండేలా చూడాలి. ప్రజల అలవాట్లకి ఆచారాలనీ కూడా గమనించి వాటి సరిపడిన పద్ధతిలో ప్రమాణాలు నిర్ణయించాలి. ఇదిగాక ప్రత్యామ్నాయ పదార్థాలూ, అసలు ఆహార పదార్థాల ఉత్పత్తి, ధరలు, ప్రజలకి వాటి అందుబాటు మొదలైన అంశాల గురించి శ్రద్ధ వహించాలి. మాంసం, చేపలు, కూరలు, పళ్ళు మొదలైన ఆహార వస్తువులలో ఒక్కొక్కటి లేకపోతే, వాటి లోటు తీర్చడానికి మిగతా వాటిని ఏ విధంగా వినియోగించాలో పరిశీలించాలి.

ఈ విధంగా శాస్త్ర పద్ధతిలో రూపొందించిన పోషణ విధానంలో, మాంసం, పాలు, పెరుగు మజ్జిగలు, కోడిగుడ్లు పళ్లు కూరగాయలవంటి ప్రశస్త పోషక వస్తువులు అత్యధికంగా, ఉండేలా నిర్ణయించారు. వీటిలో పాలు, పెరుగు మజ్జిగలు, వెన్న-వీటికి అత్యంత ప్రాముఖ్యం ఉంది. వీటిలో పుష్కలంగా మాంస కృత్తులు, విటమిన్లు, ఖనిజ లవణాలూ ఉన్నాయి. తేలిగ్గా అరిగే శాల్షియం ఉంది. మాంసం ఏ ప్రమాణంలో ఎలా ఆహారంలో అందులో పరిశోధించడంలో, అందులో మాంస కృత్తులు అపారంగా లభిస్తాయనే అంశాన్ని లెక్కలోకి తీసుకున్నారు. పంటకి సౌలభ్యాన్ని కూడా గమనించారు. పైగా మాంసంతో రుచికరమైన ఆహార పదార్థాలు అనేక రకాలు తయారు చెయ్యవచ్చు. రొట్టెలు మొదలైనవి సోవియట్ దేశంలో ప్రజలకు పరం పరగా వస్తున్న ప్రధాన ఆహార వస్తువులు ప్రశస్తమైన పిండితో చేసే రొట్టెలో "బి" విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. కొవ్వు పదార్థాలు కూడా వచ్చినట్లయితే, రొట్టె మంచి పుష్టికరమైన ఆహారం అవుతుంది.

పోషణ ప్రమాణం కల ఆహార పదార్థాలలో, బంగాళ దుంపలు, కాయగూరలు, ఫలాలకు ముఖ్యమైన స్థానం ఉంది, వీటిలో ముఖ్యంగా విటమిన్లు, ఖనిజ లవణాలు లభిస్తాయి. రోజూ మనిషికి ఇవి ఒక కిలో అయినా అవసరమౌతాయి. కొవ్వు పదార్థాలకోసం కూడా రకరకాల వస్తువులు ఎంచుకునే వీలుంది. ఉదాహరణకి, వెన్న మనిషికి రోజుకి సగటున 20 గ్రాములు కావలసి ఉంటుంది.

ఈ మోస్తరు పోషక ప్రమాణాల నిర్ణయంవల్ల కాణ్యంలోనూ,పరిమాణంలోనూ అవసరమైన తీరులో ఆహార పదార్థాలు లభ్యం కావటమేకాదు, రకరకాలవస్తువుల రూపంలో అనేక రుచులుకూడా సమకూడుతాయి.

భిన్న వాతావరణాలకు అనువైన భిన్న పోషణ ప్రమాణాలు

అతి విశాలమైన సోవియట్ దేశంలో అనేక రకాల వాతావరణం తీరులుగల మండలాలున్నాయి. ఉత్తర ధ్రువ మండలం మొదలు దాదాపు ఉష్ణ మండలాలు అనతగిన ప్రాంతాలు కూడా అన్ని రకాలు ఉన్నాయి. అనేక రకాల ఆచార సంప్రదాయాలూ, విశిష్ట జాతీయ స్వభావ లక్షణాలూ ఉన్నాయి. అందుచేత ప్రతి ఒక్క ప్రాంతానికీ ప్రత్యేకంగా ఆహార పోషణ ప్రమాణాలు నిర్ణయింపవలసి వచ్చింది. కొద్ది ఉదాహరణలు ఈ దిగువ ఇవ్వబడినాయి.

దేశం అంతటికీ పనికివచ్చే విధంగా అనేక రకాల కాయగూరలు సూచించారు. అయితే వివిధ ప్రాంతాలకూ విభిన్న రీతుల కాకాలు విడి విడిగా సూచించారు. ఉత్తర ప్రాంతాలలోనూ, మధ్య ప్రాంతాలలోనూ బీట్ దుంప, గుమ్మడి, కాబేజి ముఖ్యం అన్నారు. దక్షిణ ప్రాంతాలలో అభినూన పాత్రమైనవి టామేటోలు, పుచ్చకాయలు, మొదలైనవి. లైలో రష్యాలోను బాల్టిక్ రిపబ్లిక్‌లలోనూ బంగాళ దుంపలు ఎక్కువగా వాడాలనీ, మధ్య ఆసియా ట్రాన్స్-కాకేషియా ప్రాంతాలలో కొంత తక్కువగా అవి వాడాలనీ నిర్ణయించారు. వివిధ రకాల మాంసాలను నూరించడంలో కూడా వివిధ ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉంటుంది. మధ్య ఆసియా, ట్రాన్స్-కాకేషియాలలో గొర్రె మాంసానికి ప్రాధాన్యం ఇస్తే, ఉక్రేన్, బాల్టిక్ రిపబ్లిక్‌లలో పంది మాంసానికి ప్రాధాన్యం ఇచ్చారు.

సోవియట్ శాస్త్రజ్ఞులు నిర్ణయించిన పోషణ ప్రమాణాలనుబట్టి ఏడేళ్ళ ప్రణాళికలో ఆహార వస్తూత్పత్తి లక్ష్యాలు నిర్ణయమైనాయి. ఆ పేజీ చరిత్రలో మొట్టమొదటిసారిగా శాస్త్రీయమైన పద్ధతిలో ప్రజల పోషణ విధానం నిర్ణయమయిందన్న మాట. సోవియట్ ఆర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధం కావటంవల్లా, సోవియట్ వ్యవసాయం, పరిశ్రమలూ అతి శీఘ్రంగా వృద్ధి చెందుతున్నందువల్లా, కొద్ది సంవత్సరాలలో ఈ సమస్య పరిష్కారమవుతుందని రూఢిగా చెప్పవచ్చు.

కథానిక:

చీకటి బాటలు

శ్రీ యన్. శంకరనారాయణ

రాజ్యం కుబురంపింది. తల్లకిందులయానను; జీవిత సమస్య ఆమూతపు తమోగర్భములో తారట్లాడుతోంది!. మేమిద్దరం కలిసి రెండడుగులు వేస్తే లోకం మంట లార్చటానికి సిద్ధంగాఉంది. కానీ- జీవితపు తతిన్మాత్ర విలువలన్నీ తుచ్ఛములుగా తోచేంత గొప్ప స్నేహక్షణాల్లో, మనో లోకాలలో లక్షల మైళ్ళు ప్రయాణించాం!.

ఈ జన్మవల్ల లోకంతో నాకేం పని? నాకున్న గరిష్ఠ బాంధవ్యము రాజ్యంతో సంబంధం! ఆమెను వదులుకొని, ఆమె లేంది జీవితాంతం శూన్య సంచారంలో ఎలా గడిపేది? చుక్కలన్నీ కక్షగట్టి, చంద్రుడుగూడా ఇకరానని జారిపోతే లోకం ఏమంటుంది? ఈ భూమి భ్రమణాన్ని విరమించి ప్రకృతి పచ్చదనాన్ని కోల్పోతే?!

మనుష్యులందరికీ ఎందుకింత మాత్సర్యం! నవ్వుతూ కళ్ళల్లో దుమ్ము కొట్టేవారిని, పగలు అంతస్థులలోంచి నీతి పాఠాలు వప్పజెప్పి చీకటి వ్యసనాలకి సంఘాన్ని హింసించేవారిని మెచ్చుకొని,అభిమానం వొలకపోస్తూ,- అందరికీ దూరమై అనీ పోగొట్టుకొని మనస్సు వెతుక్కున్న సౌందర్య కిరణానికి జ్ఞానం, గడుస్తున్న జీవితం, చెప్పే హృదయ తీర్పుకి జీవితాంతము అణిగివుంటానంటే లోకం పగబట్టి వెంటబడ్తుంది. ఆచారాల్నీ, సాంప్రదాయాల్నీ వెలికి లాగి- సంకెళ్లు బిగించి, దీవాన్ని పిండి, మనిషిని మరగా మార్చి వొంచుకుంటుంది! సంఘములో పుట్టి సంఘాన్ని మలినపరిచే కళ్మలాలివి. తెలివి మెదళ్ళలో పుట్టి కాటు వేస్తున్న ఊహా సర్పాలివి. వాటిని చంపే శక్తిని వంచుము పోగొట్టుకుంది!!

ఈ నాగరికతలలో, మర్యాదలలో పుట్టినందుకు సిగ్గుపడుతున్నాను. అరణ్యాలలో ఆకులు తిని, నీడలలో గాలులమధ్య అడ్డాలూ, ఆజ్ఞలూ లేని దారులలో రాజ్యంతో కలిసిన బ్రతుకెంత హాయి! స్వప్నానుభవమవ్వక! సృష్టి స్వచ్ఛంగా కని దుమ్ములలో పెంచింది నన్ను!...యీ ధూళి వదిలిపోదు. ఏ విలయంతోకానీ యీ మనుషులు మారరు. మారినా, చెడుకి మరో రూపం. వికృతానికి అందమైన పరజాలు. భయపడి వొకర్నిండి ఒకరు పోటీ పడి, మనోనేత్రాలకి కట్టుకున్న రంగుటద్దాలు. ఛ్ఛ! పదోజనం లేరు. అయినా ఆశ శాలో.

అడిగాను "...కడుపు కోసుకొని, రక్తం పోసి పెంచావు నన్ను. ఎందుకమ్మా యింత ద్వేషం యీ విషయంలో?"

"పెంచటంవల్లనే ద్వేషం" అన్నది ముక్తసరిగా.

"కలం కానందువల్ల రాజ్యాన్ని వొదులుకోవల్సిందేనా"

"వొదులుకోక చావు. నీ చదువూ సంధ్యా యింత దూరం తెచ్చినాయి నిన్ను. అంతేనా?"

"అది కాదమ్మా. లోకం అంతా నడిచినట్టు నడవాలని ఎక్కడా లేదు" అన్నాను.

"ఊఁ. ఎక్కడా లేదేం? తల్లీ, తండ్రీ పడ్డన్నా పని చేయాలని వుందా?" కోపంగా చెందింది. అన్నం వండుతోంది. మంటలు గిన్నెని ఎక్కి వళ్లు విరుచుకుంటున్నాయి. దీపము, నీడా ఆమె ముఖాన్ని కేరు చేస్తున్నాయి. లోయలలో నెలుగుల్లా ఆమె కళ్ళనుండి బలహీనమైన చూపులు. అవి నన్ను కృతఘ్నుణ్ణిగా అనుమానిస్తున్నాయి.

"అది కాదమ్మా, ఇంగులో తప్పేమిటి! ఆలోచించరేం?"

"ఏమాలోచించాలి. నువ్వు చెయ్యదల్చుకున్న దేమిటో శీఘ్రం చెయ్యి. మళ్ళీ తరిగి రాక. ఒక్కసారే ఏడుస్తాం" అనేసింది. మౌనం మురచేసింది నన్ను. మాటలు గుండెల్లో కొట్టుకుంటున్నాయి. అవిడ విశ్వాసాల తిరుగుబాటు కామోది.

"నాశనం చుట్టూ అల్లుకున్నాక సరే, ఆమెకు వొదులుకోలేనమ్మా. నాన్నతో చెప్పు" అన్నాను.

"దచ్చేవాడు చెప్పటం ఎందుకు- ఇష్టంవచ్చినట్లు చెయ్యి. నాకు చిన్నప్పుడు కొంతమంది పుట్టిపోయారు. నువ్వూ పోయా....." అవిడ మాటలు వినలేకపోయాను. అవిడ తిట్టడం యిదే మొదలు. కుళ్ళానికి కానంత బొట్టు పెట్టి ఎర్రి చీర చివరతో కళ్లు తుడుచుకుంటోంది. విషయాన్ని గురించిన ద్వేషంతో ముఖం ఎర్రిబారి నూర్యుణ్ణి చంపుకుంటున్న చడమటి ప్రొద్దులా వుంది. గిన్నెదించి, లాంతరు తీసుకొని ఎదట్నించి వెళ్ళింది.

నాలో, బయటా చీకటి. తగుల్తుందని తెల్సినా తగిలింతర్వాత మెదడు మొద్దుబారి వూరుకుంది.అహం ఏడ్చి మనస్సుమీద తిరుగుబాటు చేస్తుంది. కానీ- మనస్సు వెనక్కు తిరక్క పరుగెత్తుతూనే వుంది. రాజ్యం తాలూకు మనోతీరుల్ని, శరీర అందాల్ని ఎర వేసి లాక్కుపోతోంది. ఆమె కోలముఖంలోని గుండ్రని పెద్ద కండ్లు, సిగ్గు దొంతరల గుండ్రని బుగ్గలు, చంద్రుణ్ణి కోసి అతికినట్టుండే పచ్చని నుదురు!. జీవితము కోరే మధుర క్షణాలు, అనుభవాలు కావాలనే ఆనందమైన హద్దులూ, లోకమూ, ఆత్మీయులు చేసే దండయాత్రలలోంచి ఆమె శరీర అందాల దౌన్నత్యాల్నీ,మనోతీరుల మధురాల్నీ వెతికి యేరుకొని భద్రపరుచుకుంటున్నాయి! మరణ వాజ్మూలం "న్యాయం" గొంతు నొక్కేసినా వాంఛ ఆత్మతో ప్రయాణించి ఆమెకు చేరువవుతుంది.

దొడ్డి గుమ్మం నుండి వాకిట్లోకి నడిచాను. ఇంటిముందుకి మేళాలు వస్తున్నాయి! ముత్తైదువలు పట్టు చీరలు కట్టుకొని లైట్ల వెలుగులలో నడిచొస్తున్నారు మా ఇంట్లోకి. పట్టు చీరల బుసబుసలు, సెంటు వాసనలు, వాళ్ళల్లో యేదో ఉత్సాహం. చిన్నప్పుడు నేనెరిగున్న ఒకరిద్దరు అందులో, జీవితంలో, సంసారాలలో స్థిరపడి ఎదురుగాలి వొరవడిలేని నీటిమీద తెరచాప దించిన నావలు వాళ్లు. మనస్సుని నమ్మక చేసుకునే పెళ్లిచాటింపుని మరో ఇంటికి తీసుకుపోతున్నారు. ఆలోచనలు వేధిస్తున్నాయి నన్ను. ఇంట్లో నిశ్శబ్దముగా వుంది.రాత్రి గడుస్తోంది. అన్నం తిన్నాను. కానీ తిన్నట్టుగా లేదు ఆందరిలో నేను వొంటరిని.

స్త్రీతో సంబంధం కల్గి, ఆమోతపు అంచులకో, ఔన్నత్య శిఖరాలకో ఎడా పెడా లాగేసే సమస్యనాది. ప్రళయం రేపి, హోరుమనే నడిగుండాలు ధ్వంసం చేసి, భయంకర నిశ్శబ్దాల్ని చేసే గాలి తుఫాన్లు నాతిర్కం చుట్టూ నాట్యము చేస్తున్నాయి.

లోకం కోసం హృదయం చంపుకోనా? హృదయం కోసం లోకాన్ని వదులుకోనా? రెండవదానిలోని లోకపు కాఠిన్యం! దాంతో కుళ్ళున కూలి, విరిగి ముక్కలైపోతుంది జీవిత భవనం. ఆ పెంకులలో, నుట్టలలో నాశనం తర్వాత ఆశల్ని ఏరుకొని దులుపుకొని శుభ్రపరుచుకోవాలి! ఈ విశ్వం ఎప్పటికీ నలుపును ధరించి మనిని మేస్తూ, నిశ్చలమైనట్టు అనిశ్చలత్వపు అంధకారంలో, కాటుక పూసుకున్న కాలగర్భంలో నన్నగా సందు చేసుకొని చరిత్ర ప్రసరించే శాంతి రేఖ. దాన్ని నమ్ముకొని ముందుకు వెళ్ళాలి.

రాత్రి మరీ పెరుగుతోంది. ఇంట్లో అందరూ పడుకున్నారు. నేను వాకిట్లో పడుకున్నానే నమ్మకంతో అమ్మ నాన్న పిల్చిన పెళ్లికెళ్ళారు. నాకెవ్వరూ అడ్డులేకున్నాడు. చీకటిగా వున్నా, లేనట్టుగా వుంది. బజారులో దూరంగా మక్కల అరుపులూ, ఏడ్పులూ! డిసెంబరుగాలి కొరికేస్తోంది. పరిసరాలన్నీ పరిస్థితులూ, ఏకముగా సాధించని బలహీన శక్తులూ, ఆదిమిపట్టి ఆగమన్నా - ఆ జ్ఞల్ని అమలుజరిపే అయోమయపు కాళ్ళు ఆమె దగ్గరకు లాక్కుపోతున్నాయి నన్ను!

రోడ్డు దాటి, చెట్ల క్రిందుగా చెరువు ప్రక్కనే నడిచి అనుకున్న చోటుకి చేరుకున్నాను. మట్టిలో పెన వైచుకొని నిలబడి తలలు కదిలిస్తున్న జంట తాడిచెట్లు! వాటి మధ్యలో కూర్చున్నాను. ఆమెకోసం వేచికాను.

రాజ్యం లేదక్కడ! శూన్యం నవ్వుతోంది. చీకటి రాజేసిన తారకల గుడ్డి వెలుగు. శాస్త్రవళలకి చూసే శక్తి మాపుకి. పెకంట్లు యుగాలుగా సాగి బాధిస్తున్నాయి!. ఆమె వస్తుందనే నమ్మకం- వెళ్లిపోయిందనే నిరాశ, తల లాంచుకున్న యీ చిన్ని చెట్లు యేం చెప్తాయి? ప్రకృతి తపోనిష్ఠ మునిలా వుంది.

రాజ్యానికి తల్లీ, తండ్రీ అడ్డవడ్డారేమో! పిల్చి నిద్ర పోలేదుగద! లేక భయం ఆవరించిందా? మెదడులో ఊహల రణరంగం. కొద్దినేపట్లో- చీకటి ఆకారమై నిలబడ్డట్టు - నీడలా ఆకారం! నీడ కదిలి ముందుకొస్తోంది. నెత్తిమీద ముసుగు. దగ్గరకొచ్చింది ఎడం మరీ అంతమైంది.

"నువ్వు రావేమోననుకున్నాను" నవ్వింది. జ్వరంతోలా ఎండిపోయిన నవ్వది.

"ఇప్పుడే వచ్చాను. ఎలా అనుకున్నావ్; రానని?"

"ఏమో కాలింతర్వాత కానీ కాగితము పట్టవు నువ్వు"

"ఏం కాలింది రాజ్యం? ఏం జరిగింది?"

"ఏం కాలిందా? జీవితం కాలుతోంది"

"జీవితం కాలదని రుజువేసుంది! ఏమయింది రాజ్యం?"

"ఏమవుతుంది. సంబంధం నిశ్చయమవుతోంది. వెళ్ళారు"

"ఇవ్వాళా?" అన్నాను. ఆమె తల దించుకుంది. కళ్ళల్లో కనిపించినంతవరకూ శోకం కారిపోతోంది. ఆలోచించి తేలని దిగులులోనుంచి లేచివచ్చినట్టుంది. ఇష్టంతో నిమిత్తం లేకుండా గుంజుకుపోయే పరిస్థితుల్ని ఎదిరించాలనే ధైర్యపు నీడలు ఆమె ఆకారంలో.

"అందరూ కాలిపోతారు రాజ్యం కానీ... మనం బ్రతుకుతూ కాలిపోతాం. అదే తేడా!" అన్నాను.

అంతేనా? ఏం చెయ్యలేమా?" శాస్త్రనిరాశా, శాస్త్ర ప్రయత్నము ఆ ప్రశ్నలో. ఆ ప్రశ్నకి సమాధానమేది? దానికి అర్థం ఇంకా రాక మహాగ్రంథాలలో పేజీలు తిరిగిపోయినాయి. సామ్రాజ్యాలు నాశనమైనా

అభాగ్య జీవులు

శ్రీ కిషాంబి కృష్ణకుమార్

మర్నాడు మహాశివరాత్రి. ఏటా శివరాత్రికి కోటప్ప కొండకు లక్షలకొలది ప్రజలు వెళ్ళారు. రకరకాల మనుష్యులు, అన్ని తెగల వాళ్లు చేరుతారు. అన్ని కులాల వాళ్లు, హరిజనులు, సాహెబులు, క్రైస్తవులు, వితంతువులు, గురాచారవయలు, దుష్టవర్తనులు ఇల్లాటివాళ్లు ఎంతమందో! మూరెడు పొడుగు గడ్డాలు పెంచుకొన్న సాహెబులకు కూడా తిరుణాలయే. ఇంక అక్కడ తిరుణాలకు వచ్చేవాళ్ళలో దొంగతనాలకు, వ్యభిచారానికి మితిలేదు. కాకు ఆ సలు ఆటువంటి క్రిక్కిరిసిఉండే ప్రదేశాలకు పోవటం పరమ అసహ్యము. కాని మా లాడ్జిలోఉండేవాళ్ళంతా మ్మనమంటే యిష్టం లేకపోయినా రబయలుదేరాను. మురళి చెప్పినట్లు రాత్రి బండికి వెళ్ళటానికి అంతా తమ అంగీకారాన్ని సూచించారు. రాత్రంతా ఎవ్వరికీ కంటిమీద కునుకు కూడ లేదు. పన్నెండు గంటలకల్లా స్టేషన్‌కు చేరుకొన్నాము. ప్లాటు ఫారంనిండా చాలా జనం వున్నారు, ఇనుక వేస్తే రాలకుండా. పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ముసలివారూ కొండకు పోతున్నారు. అంతా కేవలం అమాయకపు జనమేగాదు. విద్యార్థులు సహితము దేవానంద్ క్రాపులు దువ్వుకొని తిరుణాల సరదా చూట్టానికి కాబోలు ప్లాటుఫారంమీద పచార్లు చేస్తున్నారు. నైలాన్ చీరలు కట్టుకొని, పై పమిటను సొగసుగా సర్దుకొంటూ నిలుచుని యున్నారు కాలేజి విద్యార్థినులు. వులెన్ సూట్లు వేసుకొని, వారి కోటును సరి చేసుకొంటూ విద్యార్థినుల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నారు యువకులు. నైలాన్ చీరలు కట్టుకొన్న స్త్రీలు, ఉలెన్ సూట్‌లోవున్న యువకులు కేవలము భక్తికొరకే వస్తున్నారంటే నమ్మదగ్గది కాదు. ఇంకా జేబుదొంగలు, అల్లరి జనం, అందరూ రైలు కోసం ఆతుర్దాగా ఎదురు చూస్తున్నారు. ఇంతలో రైలు కాళీడబ్బు కుటూ నడుస్తున్న తిరుపతి డోలీ కూలీలా వచ్చి ఆగింది. పెట్టె తెరవటానికి కూడా చోటు లేదు. రైలు కిటకిటలాడుతోంది. జనం ఒకరిమీద నొకరు. తోసుకొంటున్నారు. చంటి పిల్లలు ఒక్కమాటుగా "కేరు" మన్నారు. ముసలివాళ్లు ఆ బాధ భరించలేక "అమ్మయ్యో" అని కేకలు పెడుతున్నారు. ఇంతలో రైలు కూత కూసింది. జనం అంతా రైలులో వచ్చిపడ్డారు. నిర్లక్ష్యంగా భోజన కుమారుడు మాత్రం పెట్టెలోనికి రావటానికి ప్రయత్నిస్తున్నాడు. రైలు సాగిపోతోంది. పెట్టెలో ఒక మూలనుంచి "నిన్ను నేనెరమ్మి యున్నానురా, మా విన్నపమాలకించుము దేవరా" అనే పాట వినవచ్చింది. జనం అంతా అటు ప్రక్కకు చూచారు. "రెండు కళ్లులేని గుడ్డివాడనయ్యా, కటాక్షించాలి బాబూ" అని ఒక మూలనుండి అంధ భిక్షుకుని దీనాలాపము వినవచ్చింది. అతని మాటలో మాధుర్యం లేదు. లయ, భావం వీటిని అసలే పాటించటంలేదు. ఆపాట మనుష్యులను పరపశ్యులను చేయటానికి పాడటంలేదు. కేవలం జనం దృష్టిని తనవైపు త్రిప్పుకొంటానికే అతని ప్రయత్నం.

నడుముకొక గుడ్డ, నెత్తిన మరి ఒక చిరుగుల గుడ్డ చుట్టుకొనియున్నాడు. కడుపు వెన్నంటుకొని వుంది. చేతిన యొక కర్ర. ఇదియే అతని జీవితనావ. ప్రక్కన పడియే డ్డ్ల బాలిక. ఆమెయే అతనికి జీవన జ్యోతి. వారిని చూడటంతోనే గుర్తుపట్టగలిగాను. చూసిన రెండు ఏండ్లలో అతనిలో ఏమీ మార్పులేదు. అతని పేరు అప్పుడు...నివాసం మంగళగిరి. కాని పూర్తిగా కాదు అతనుండటం. ఊరి బయటనున్న మర్రివృక్షమే అతని పొగరాజము. ఏకాలమందైనా అతని నివాసం అక్కడే. బాగున్నప్పుడు పాపం ఊళ్ళోగుడిసెలో ఉండేవారు. కాని పాపం మనూచికమువలన కుటుంబమంతా చితికిపోయింది. తన రెండేళ్ళ కూతుర్ని గుడ్డతండ్రిచేతుల్లో పెట్టి ప్రాణం వదిలాడు ముసలాయన కొడుకు. అప్పటినుంచిఆ గుడ్డితాతయే ఆమెకు దిక్కు. ఆమెను పోషించుటకొరకే అతను జీవించుట. ఆమెయే అతని మార్గదర్శి. రైళ్ళలో తిరిగి ఏ అణాలో సంపాదించి చీకటివేళ కిల్లా తన పూరిమర్రిచెట్టు క్రింద విశ్రమిస్తూవుండేవాడు. ఆదే అతని దిన చర్య. రాత్రిళ్లు ఊళ్ళోకి మాధుకరంకి పోతుండేవాడు అప్పుడప్పుడు. కాని కొండ తిరుణాలదగ్గర కొచ్చిన దగ్గరనుంచీ రాత్రుళ్ళుకూడా రైళ్ళలోనే తిరుగుతున్నాడు.

... ...

"అమ్మా! కాళ్లు నొప్పులా"అన్నాడు. వృద్ధుడు తన మనమరాలితో "పరారవాలేదు తాతా! మెల్లగా నడుస్తానులే!" అంది పిల్ల. పోనీ నడవలేకపోతే కూర్చోమ్మా. కర్రపట్టుకొని వూళ్ళోకివెళ్ళి, నాలిగిండ్లు అడుక్కొస్తా. నిన్నటినుంచి అన్నం తినలేదుగదా పడుకోమ్మా! అన్నాడు. అంధ భిక్షుకుడు. బిడ్డ కన్నీరు కార్చటం మొదలుపెట్టింది. కాని గుడ్డితాతకు అంతా అంధకారమే. దగ్గరకు లాక్కొన్నాడు తన మనుమరాలిని. రెండు అశ్రుధారలు చేతిమీద వెచ్చగా పడ్డాయి. పిల్ల రెండు కళ్ళూ తుడిమి చూచాడు. కరిగిపోయింది హృదయం. తానుకూడా ఏడ్వటం మొదలెట్టాడు. పిల్ల కన్నీరు తుడుచుకొనుచు "తాతా పోదాము, మళ్ళా అంతా తలుపులేసుకొని పడుకుంటారు" అని తన తాతను లేవదీసి కర్రచేతి కందించింది. ఇద్దరూ ఊళ్ళోకి మాధుకరభళం అడుక్కోవటానికి బయలుదేరాడు.

"మాధుకోళం అమ్మగారండీ" అని ముసలివాడు అరుస్తున్నాడు. పిల్లదారి చూపుకోంది. ఊరంతా దిమ్మతిరిగారు. కాని పట్టెడు మెతుకులుకూడ దొరకలేదు. ఈ సంఘజీవుల హృదయాలల్లో జాలి, ప్రేమ ఎప్పుడో ఎండిపోయాయి. పిల్లకాళ్లు తడబడుతున్నాయి. వారిద్దరూ వూరి చివరకు చేరుకొన్నారు. నేను చల్లగాలికోసం వసారాలో కూర్చుని "నోల్కొండ" తిరగేస్తున్నా. పిల్ల కూలబడింది. ముసలివాడు "అమ్మా" అని పిల్చాడు. కాని పిల్ల పలకలేదు. ముసలివాడు గొల్లుమన్నాడు. లాంతరు బయటికి తెచ్చి చూచాను. పిల్ల రోడ్డుమీద పడి వుంది. దారినపోతున్న జనం ముసలివాని యేడ్పును ఆనందంగా వింటూ, విచిత్రం చూస్తున్నారు. అల్లరిపిల్లలు రాళ్ళు రువ్వుతున్నారు. ఇంట్లోకి పరిగెత్తి కాసినీపాలు ఆ పిల్లనోట్లో పోసాం. పాపం కొంచెం సేపటికి తెప్పరిల్లి, దీనంగా దృష్టులు ప్రసరిస్తోంది. రాత్రి కాస్త అన్నంపెట్టి వాళ్ళ నిద్దరిని బయట అరుగుమీద పడుకోపెట్టాను. ఇది రెండేడ్లక్రిందటి విషయం—

+ × ×

రైలు ప్రతి మూల తిరిగాడు. ఆ రెండు పదాలే మరల మరల పాడుతున్నాడు. మధ్య మధ్య ఆ పిల్లగూడ తన సన్నటి మధురమైన కంఠముతో అందుకుంటుంది, బాండుకు సన్నాయి చేర్చి వాయించినట్లు. పెట్టెలో 60, 70 మంది యాత్రకు పోతున్నా ఒక్క దమ్మిడీగూడ ఎవ్వరూ ఇవ్వలేదు. అదే మానవ పాషాణ హృదయం.

"బాబూ! పోయేది కొండకు గుడ్డివాడికి ఒక్క దమ్మిడీ దానము చేయండి బాబూ!. ఇవ్వాళ ఏమీ దొరకలేదు. కనికరించండి" అని హెచ్చరించాడు. కాని అతనిమీద జాలెందుకుంటుం .

మేము కూర్చున్న బల్లదగ్గరకు వచ్చారు. పిల్ల నన్ను చూచి గుర్తుపట్టింది. ఆమె సంతోషానికి మీరలేదు. "తాతా! కుమార్ బాబుగారే" అంట. వెదబడనే అప్పుడు నా రెండు కాళ్లు పట్టుకొని విడవలేదు." ఆనాడు పిల్లను రక్షించారు" అని తనకున్న కృతజ్ఞతంతా వెలిబుచ్చాడు. ఆప్రయత్నంగా నా చేతులు జేబులోకి పరిగెత్తాయి. ఒక అణా తీసియిచ్చాను. ఇంట్లోకే ఒక నూతన వ్యక్తి మా పెట్టెలోకి వచ్చాడు. అతన్ని చూడటంతోనే "తాతా! వచ్చాడే" అంది పిల్ల మెల్లగా. ఇద్దరూ మూలకెళ్ళి నక్కి కూర్చున్నారు.

అక్కా గూడకట్టులోపలికి వేసి, పైన పాతబెట్టు బిగించాడు. వాసన కొడుతూ ఏ రంగో తెలియకుండా వున్న కోటు, జుట్టు ముడిముడిసి టైటికి పదిలిపెట్టి ఒక రంగు టోపీ వుంది. ఎర్రగా గారకట్టిన, పాచి పట్లు, నోట్లో తమలపాకు నములుతూ వచ్చాడు టికెట్ కలెక్టర్ యమకింకరుడిలాగ కంపార్టుమెంటులోకి. "ఈ పెట్టెలో వుండావు దిగిపోడా" అన్నాడు అరవ తెలుగు అప్పుడిని చూచి. అప్పుడు కాళ్ళు పట్టుకొని ప్రహ్మాస్త్రం వేశేశాడు. అతను దిగిపోయాడు. ఒక అరగంట జరిగింది. ఇంతట్లోకే ఇంకో కలెక్టర్ తయారు. "తాతా! ఆ తెల్లాయన వచ్చాడే" అంది నింపాదిగా. అప్పుడు గజగజలాడిపోయాడు. బూటు కాళ్ల దెబ్బల రుచి పాపం- ఇంకా మరచిపోలే. ఇతనంటే చిట్టిగాళ్లకు హడల్. బహు క్రూరుడు. ముసలివాడని కాని. ఆ ధుడనిగాని వదలేవాడు కాడు. ముందు తన్ని మాట్లాడేవాడు.

"అమ్మా! ఇవ్వాళటికింకా ఏమి లాభంలేదు. మనం చేసికొన్న దురదృష్టము. బయటికి త్వరగా దిండు" మని తన మనుమరాల్ని తొందర పెట్టాడు.

బయట చీకటి గాఢాంధకారంగా వుంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనబడటంలేదు. చలిగాలి రివ్వున కొరికేసేటట్టుగా వీస్తుంది. గగన మండలమంతా నల్లని కారుమబ్బుల సముదాయముతో ఆవరించి ఆకాశం కంట తడిపెడుతున్నట్లు సన్నటి తుంపరగూడ పడుతూంది. ప్లాటు ఫారంకి రెండవవైపు తాను దిగి తర్వాత తాతను మెల్లగా దింపింది! ఇద్దరూ పట్టాలు దాటుతున్నారు. అంతే! మదనపల్లినుంచి వస్తున్న రైలు రివ్వునవచ్చి వాళ్లిద్దర్ని కబళించి వారి కష్టాలనుంచి గట్టెక్కించింది. నాల్గు రోజులపాటు ప్రయాణీకులు ఈ విషయంగూర్చి విచారించారు. కాని తర్వాత అంతా మరచిపోయారు ఇది సహజమేగా!!!

చీకటి బాటలు

(5 వ పేజీ తరువాయి)

కొండల నున్నతనంమీద నిద్రించే పాముల్లా, నుదురుమీద అతుక్కున్న ముంగురులు- కళ్ళ కాటుక కరిగి క్రిందికి జారి బుగ్గల ఎరుపుని చంపేసింది. పెళ్లి ముహూర్తంలోనే ఆగిపోయి ఏడుస్తున్న పెళ్ళికూతురులా వుంది రాజ్యం.

ఆ టోంది- "నేను చావనైనా చస్తాను. వాళ్ళయిష్టాలకివప్పుకోను నేను"

"వప్పుకోక- చచ్చిపోతావి రాజ్యం. ఎవరికోస ?"

"ఎవరికోస మేముంది. బ్రతకలేక- ఇష్టంలేకపోతే ఏం చెయ్యాలి?"

"మనస్సుని చంపుకోవాలి రాజ్యం. లేకపోతే అందర్నుండి ముఖం తిప్పుకొని పారిపోవాలి. మన ప్రత్యేకత ఏముంది! యీ లోకం పుట్టినప్పటి నుంచీ హృదయానికీ, సంఘానికీ తగాదా! హృదయం ఓడిపోతున్నా, రోజూ తయారవుతోంది పోటీకి" కొద్ది మౌనం ఏర్పడింది. తర్వాత-

"మీ ఇంట్లో ఏమన్నారు?" నెమ్మదిగా, నిశ్శబ్దంగా అడిగింది.

"ఏమంటారు! నీకు తెలియదా?" అన్నాను. దూరం నుంచి మేళాలు విన్పిస్తున్నాయి. లేచి ఆణగారుతున్న కేకలు.

"అందరూ వప్పుకున్న పెళ్ళి జరుగుతోంది రాజ్యం. మనల్ని వాళ్ళు దూరంగా వుండే ఏడ్పిస్తున్నారు కదూ!"

"అందరూ వొప్పుకోకపోతే యేం. చేసుకోకూడదా ఏమిటి? అనేసింది; అందులోని కష్టాల్ని కోపంతో ఆలోచించక్.

"ఎలా చేసుకోగలం, మనముబలహీనులం. సంఘాన్ని ఎదిరించిన వ్యక్తుల తాలూకు పొగల్ని చూసేదాకా అది నిద్రబోదు"

"బలహీనులం అనుకుంటే, బలహీనులమే. అసలు తప్పేమిటి?"

"ఏం చేద్దాం రాజ్యం?" ప్రశ్నించాను నిశ్చయంగా.

"ఏముందీ, అందర్నీ సంతోషపెట్టటానికి మనం చచ్చిపోదాం-సరేనా?" అన్నది; చివరివరకూ యోచించనివని పరిస్థితి కల్పిస్తున్న వుద్రేకంతో.

"నువ్వు ఆలోచించి చూడు రాజ్యం! మనం జయించటానికి కొంత తిరుగుబాటు- లేక కొంత నాశనాన్ని నిశ్చయంగా స్వీకరించే మనోబలము అవసరం. మనం యిక్కడ అందరికీ దూరమై దూరాలకు వెళ్ళిపోవాలి" అన్నాను. వేళ్ళాడే చుక్క ఎందుకో శూన్యంలో ప్రయాణిస్తోంది. మరో చుక్కని చేరింది. చుక్కలన్నీ మావేపు చూస్తూ గుసగుసలాడుతున్నట్టుగా వున్నాయి. మనుషుల్ని తిప్పే శక్తేదో భూమిని పదిలి దిగంతాలలో ప్రయాణిస్తోంది. చెవులు అంచుల్ని మూగ జీవాల గోల.

కేవలం మనస్తత్వాలు తొందరపడి కట్టుకున్న ఉద్రేక సంబంధంవల్ల, చెరిగే పిచ్చి ఆకర్షణలకి పరస్పరము లోబడ్డ దువల్ల సమస్య దయలేకుండా జీవితంమీద సవాలు చేస్తోంది. ఇద్దరం కలిసి యీ అర్ధరాత్రిన యే నిర్ణయాలు చేసుకోగలం? ఒక ఆలంబనదూరంగానైనా కన్పించే ఒక కరుణ కిరణం మాకు కావాలి. ఏదీ? ప్రతి కంఠ్ఠీ, పుటా నీతిపేరట క్రమశిక్షణల పేరట కోర్కెల్ని విడిచి బళం చేసుకునే శాసనాల సమాజపు స్వంత గ్రంథం, అనుశృత ఆచారాల్ని, వెంటాడే సాంప్రదాయాల్ని, వాదించే సంఘపు స్వంత గుంపు, వలయాలు మన్ని. దూరాలకు విసిరి ఎండఎడారిని సృష్టిస్తాయి. ఎడారిలో వేడి గాలుల మధ్య ఆడుగులు వేస్తూ దగ్గరవాలి! మండే శూన్యం క్రింద, జీవం కన్పించని భూమిమీద బ్రతుకు పరుచుకొంటుంది.

"ఎక్కడికని వెళ్ళాం మనం. ఎంత దూరం వెళ్ళుతాం?" అంది.

"ఎంత దూరమైనా వెళ్ళాలి"

"వీళ్ళందరికీ ఎందుకింత కత్తి. మనమేం చేశాం చెప్పు?"

"ఎందుకు చెయ్యలా? ప్రేమ గొప్ప నేరం రాజ్యం. లోకంలోని నేరాలన్నీ యీ నేరానికి దాసోహమంటాయి. గ్రంథాల్లో యీ నేరాన్ని పూజిస్తారు. యథార్థం దాన్ని శిక్షించి గౌరవిస్తుంది".

"నీ మాటలు నాకేం అర్థం కావటంలేదు. ఎన్నయినా చెప్పు; నేనీ సంబంధాన్ని వప్పుకోను. మీ యింట్లోనూ చెప్పు".

"నువ్వు తేలిగ్గా ఆలోచిస్తున్నావ్ మన జీవితాలకి ఇదో గొప్ప మలుపు. దీని ప్రభావం.....అయినా ఇంత వ్యతిరేకతల మధ్య జయించలేం!" అన్నాను.

"ఎందుకు జయించలేం. ఓడిపోయే వాళ్ళం ఎక్కడయినా ఓడిపోతాం. శిక్షలేవో అనుభవిద్దాం".

ఆమె కళ్ళల్లో కొత్త కాంతేదో ప్రజ్వరిల్లుతోంది. ఆ వెలుగును చూడలేను. కోర్కెల్ని తీర్చుకునే దారుల్లో, మనుషులు చేసే మహాప్రస్థానాలు- పరుగెత్తినా ప్రయోజనంలేని సమయంలో క్రూర జంతువుతో జరిపే ఆఖరి పోరాటాలు; చదివాను, విన్నాను. ఆ అనుభవాలు అందని అంతస్తులై, పిరికితనం, ఆధైర్య సంస్కారం, హృదయం చెప్పే పిడిలేని తీర్పు నాకు స్వాగతం పల్కుతున్నాయి. మూర్ఖంగా ప్రేమజరిపే సాహసాలు రాజ్యాన్ని అంతస్థులెక్కించి నన్ను పిలుపిస్తున్నాయి.

"నీ నిర్ణయాలు సధ్యాలేనా రాజ్యం?"

"సాధ్యాలు కాకపోతే ఆ దారులలోచద్దాం" అనేసింది. వెళ్ళటానికి ఉద్యుక్తమవుతోంది. దూరంగా జరిగింది. భూమితో సంబంధం పీడిగాలి నడిపిస్తున్న పువ్వుల మొక్కలా రెండడుగులు వేసింది. చీర పమిటని వొంటినిండా కప్పుకుంది. దగ్గరకు పిల్చాను. ఉద్రేకం ఆవరించిన ఉచ్ఛ్వాసా, విశ్వాసలామెలో మట్టి ఎండి తడిసిన వింత వాసన. మందారాలు కాలుతున్న పచ్చి వాసన.

"రాజ్యం!-వేరు పడటం నాకూ యిష్టమే. అంతవి నాశనం జరిగినా ఆ విధ్వంసంలో ప్రేమను యేరుకుంటామంటే నేనే మీ వ్యతిరేకించను. నీ యిష్టం" అన్నాను.

"ధ్వంసంలేదూ, ఏమీలేదు. ఆలోచిస్తే అవే కన్పడతాయి. నే వెళ్తున్నాను". అంటూ తొందర చూపిస్తూ వెళ్ళిపోతుంది. వెన్నెల, వెళ్ళే ఆమెని దూరంవరకూ చూపించింది. క్షణంలో వెళ్లిపోయింది. ఆమె చివరి మాటల ధైర్య వేదాంతాలు, బ్రతుకు బాటలు చీకట్లయి నా ప్రయాణించాలనే పట్టుదలలు తల్లకిందులు చేస్తున్నాయి నన్ను.

నాలో వివేకం చచ్చిపోయింది. తర్కం అరిపోయింది. కాళాలని చేసుకొని దాచుకున్ననిప్పింది. రగిలి రాజుకొని దహించి వేస్తుంది. పరిగెత్తితే ప్రమాదం. నుంచున్నా లాభంలేదు. ఎవరోకాక స్వయంగా చేసుకున్నది కాబట్టి ఆ "స్వయం" అనే అనుభూతి కాలి మిగిలిన భాగాన్ని ఓదార్చాలి. మిగలటం అంటూవుంటే అప్పుడూ ఓదార్పు! ఉంటుందా?

విశ్వకవి రవీంద్రుడు

(3 వ పేజీ తరువాయి)

నాథ్ సంపాదకులుగా పని చేసేరీ. దానికి రవీ తను వ్రాసిన గీతములు, వ్యాసములు, వివర్ణనలు ఇవ్వ మొదలిడెను. నాటి నుండియు రవీ రచనలన్ను ప్రజలెంతయో ఆసక్తితో చదువుచుండెడివారు.

రవికి సంగీతమన్నను యిష్టమే. సాయంకాలమందు జ్యోతీంద్రనాథ్ త్రొత్తి రాగమును ఆలాపించుచుండ, రాగమునకు తగినట్లు రవీ పాటలు వ్రాయుచుండెడివాడు. శ్రీకాత్ బాబు, ఆళాచౌదరి అను వారి ఇద్దరు స్నేహితులుకూడా రవీకి కలరు. వారును సంగీతమువందు అందె వేసిన చేతులే. ఆళాచౌదరి చెప్పిన నొక ఉదాహరణము నాధారముగా చేసుకొని ఆతని ప్రోత్సాహమున భారతియందు కొన్ని గీతములను బెంగాలీలో పేరుమోసిన "భానుసింహా" అనుపేరిట పంపి నిజముగా ఆతడు వ్రాసినవియేనని నమ్మించగలిగెను. దీనితో ఆతని ఖ్యాతి నలుదిశల మారుమ్రోగెను. తన పదునారవ ఏట ఆ చతుర కార్యవర్గ సభ్యులలో ఒకడాయెను.

ఎవరు ఎంతవారయినను విధికి అందరును వశులేగదా. రవీ తన పదునాల్గవ యేట తనతల్లిని కోల్పోయెను. నాటినుండియు రవీ తన వొదినగారగు "స్వర్ణకుమారి" (జ్యోతీంద్రుని భార్య) వద్ద పెరిగెను.

రవికి 1883 వ సం॥లో మృణాలినీ దేవి అను కన్యతో వివాహముజరిగెను. తరువాత కొన్ని నెలలకే తనను అతి ప్రేమగా పెంచిన వొదిన స్వర్ణకుమారిని కోల్పోయెను. మృణాలినీ రవీంద్రుల పదిహేను సం॥ల దాంపత్య జీవితములో ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మొగపిల్లలు సంతానము.

స్వాతంత్ర్య సమరంలో రవీంద్రుని పాత్ర

రవీంద్రుడు దేశసేవాళిలాషి కావున స్వాతంత్ర్య సమరంలో పాల్గొనెను. 1898 వ సం॥నాటికి మనదేశమున స్వాతంత్ర్య పోరాటము ఉద్ధృతముగా నుండెను. దేశభక్తి నినుమడింపచేయు గీతములవాతడు ఈ సమయముననే వ్రాసెను. ఎన్నియో ఉపన్యాసముల నిచ్చెను. 1905వ సం॥మున "భాండార్" అను రాజకీయ పత్రిక నొకదానిని నడిపెను. ఆతడు నిర్భయముగ బ్రిటిష్‌వారి పరిపాలన గురించి విమర్శించెను.

బెంగాలును రెండు భాగములుగా విభజించవలయునని బ్రిటిష్ వారి సంకల్పమై యుండెను. అందుకై ఆతడు తిరుగుబాటుచేసి యెన్నియో ఉద్యమముల నడిపెను. ఆదరును సోదర భావమున మెలగుచు శాంతి మార్గము ననుసరించవలయునని ఆతని ఆశయము. స్వాతంత్ర్య సాధనకు నాటి ప్రజలనుసరించుచున్న మార్గ మాతనికి నచ్చనందున అందుండి విరమించుకొనెను.

రవీంద్రుని సాహిత్య కృషి

రవీంద్రుని రచనలు ధారాళముగా కొనసాగినవి. తన 19వ ఏట "వాల్మీకి" ప్రతిభయను నాటకము వ్రాసెను. ఇందంతయు చెవులకింపైన సంగీతముతో నిండి వినువారల నోడలు పులకరింపచేయును. ఆయన వ్రాసిన నాటకములందు "పాత్రిఫైస్", "చిత్రంగడ", "అచలాయతన్", "ఛాత్ ఫుర్" అనునవి చాలా ఉత్తమమైనవి. 1922 వ సం॥లో వ్రాసిన "ముక్తధార" అను నాటకమునందు సాంఘిక పరిస్థితుల గురించి అత్యుత్తమముగ చిత్రించియున్నారు. 1927 వ సం॥మున వ్రాసిన "నాతిర్ పూజ" అను నాటకమన్న రవీంద్రునకెంతయో ఇష్టము. ఆరోజులలో ఆడవారు బయటకువచ్చుటయే బహుకష్టము. అట్టి ఆచార నిబంధనలు దిగ్బంధన చేసియున్న సమయములో, కలకత్తాలో మొట్టమొదటిసారిగా గౌరవనీయులైన కుటుంబములకు చెందిన ఆడపిల్లలు నాటకమందు పాత్రధారులగుటయే కాక, రంగస్థలముపై నృత్యము చేసిరి. మతమునందలి నమ్మకముపై తన ప్రాణములను ధారవోసిన నర్తకి గాథయే ఈ నాటకమందలి ముఖ్యాంశము. "సన్యాసి" అను నాటకమునందు ప్రజలందరును భగవంతుని ఆజ్ఞలు పాటించవలయునని వ్రాసిరి.

రవీంద్రుడు చాందర్ నగరులో నున్న సమయమున ప్రకృతిని తిలకించుచు కాలము తన కాలమున గడుపుచుండెడివాడు. ఆ సమయమునే "ఈ వినింగ్ సాంగ్స్" అను గీత సంపుటిని రచించెను. దీనివలననే ఆతడు బెంగాలీరచయితలలో మంచి పేరుగాంచెను. 1882 వ సంవత్సరమున తాను కలకత్తాలోనున్న సమయమున ఉదయించుచున్న భాస్కరుని చూచి "ది యవే కింగ్ ఆఫ్ ది ఫౌంటైన్" అను గీతమును వ్రాసెను. హిమాలయా పర్వతములలో బంధించబడియున్న మంచునీటి బుగ్గ సూర్యరశ్మి తగులుటతోడనే బయలుపడి, పగలెల్లను అత్యుత్సాహముతో ప్రవహించి సముద్రములో కలియుటనయిందు వర్ణించియున్నారు. వర్షాకాలమన్నను, వర్షమన్నను మహా సంతోషము కావుననే "ది క్లౌడ్ మెసెంజర్" అను గీతిక నంతా చక్కగా వ్రాసిరి. మతమన్న అభిమానము కల్గిన వీరు "నైవేద్య" మను పేర గీతములు వ్రాసిరి మాతృభూమియన్న ఆయనకున్న ప్రేమను "సోనార్ బెంగాల్" అను గీతికను బట్టి తెలుసుకొనవచ్చును. దేవేంద్రనాథ్ మొదలగువారు స్థాపించిన బ్రహ్మసమాజ మత వార్షికోత్సవ సందర్భమున రవీంద్రుడు తాను రచించిన "జనగణమన" అను గీతమును పాడి, ప్రజల మెప్పులు బడసెను. ఈ గీతికయే నేడు భారతదేశములోని ప్రతివారును ప్రతిరోజు స్మరించునట్టిది. ఇదియే మన "జాతీయ గీతము". రవీంద్రుడు వ్రాసిన గీతాంజలిని ఎవ్వరునూ, ఎప్పుడునూ మరువరానిది; మరువలేనిది.

1911వ సంవత్సరమున వ్రాసిన "మై రెమిని సెన్సెస్" అను దానియందును, "మై బాయ్‌హుడ్ డేస్" అనుదానియందును తన చిన్ననాటి జీవితమును వర్ణించుకొనియున్నాడు. "దిస్కెలిలైస్" అనుకథలో, ఒకకవి ద్యార్థిగదియందు వ్రేలాడుచున్న అస్థిపంజరము రాత్రియందు ఆతనికి కలలో కన్పించి తాను అందమైన ఆడపిల్లగా నున్నప్పటి కథను చెప్పుకొనును. "బాబూల్ వాలా" అను కథలో చిన్నపిల్లల మనస్తత్వమును, బిడ్డలపై తండ్రికి వుండు మమకారమును చక్కగా వర్ణించియున్నారు. "హంగ్రీ స్టోన్స్" అను కథయందు ఉద్యోగ నిమిత్తమై పర ప్రదేశమునకేగిన యువకుని గాథ. రవీంద్రుడు వ్రాసినవానిలో చాలమట్టుకు దుఃఖాంతములే. ప్రతి చదువరుల హృదయమును ద్రవింపజేయును.

రవీంద్రుడు వ్రాసిన నవలలయందు "గోరా" వొకటి. ఇందు కలకత్తా ప్రజల ఆచార వ్యవహారముల వర్ణించియున్నారు. దేశసేవ, స్వదేశీ ఉద్యమములయందలి తన ఆశయములను "ది హోమ్ అండ్ ది వరల్డు" అను దానియందు చక్కగా వ్రాసియున్నారు. "ది రెడ్" అనునది కేవల మొక కుటుంబమునకు సంబంధించిన గాథ.

శీతాకాలములందు ఆయన నాటక రచన చేయుచుండెడివారు. మిగతా సమయములందు నాటకములు తప్ప మిగిలినవి వ్రాయుటకు మంచిదని ఆయన నమ్మకము.

1912, 1913 సం॥లందు వీరు అమెరికా, ఇంగ్లాండు దేశములందు పర్యటించిరి. అప్పటికే వీరి ప్రతిభ నలుదిశలపాకినందున అందరు ఘనముగా ఆహ్వానించిరి. 1913 సం॥ నవంబరు నెలయందు వీరికి నోబులు బహుమానం ప్రపంచ సాహితీవేత్తలలో ఉత్తమునిగా నిర్ణయించి యిచ్చిరి. 1913 వ సం॥మున డిసెంబరు నెలయందు కలకత్తా యూనివర్సిటీవారు "డాక్టర్ ఆఫ్ లిటరేచర్" అను బిరుదు నొసంగిరి. 19 వ సం॥మున జూన్ నెలయందు "నైట్‌హుడ్" నొసంగిరి. నాటినుండియే వారు "సర్ రవీంద్రనాథ టాగూరు"గా పిలువబడిరి.

1930 సం॥ నాటికి ఆస్ట్రేలియా, న్యూజీలాండు, ఆఫ్రికా (ఈజిప్టుతప్ప) కాక మిగిలిన దేశములన్నిటను పర్యటించిరి. 1940 సం॥మున ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీవారు "డాక్టర్ ఆఫ్ లిటరేచర్" అను బిరుదు నొసంగిరి. 1941 సం॥మున మే నెలలో ఆయన 80వజన్మదినోత్సవ సందర్భమున త్రిపుర మహారాజు "భారత భాస్కర్" అను బిరుదునిచ్చి సత్కరించిరి.

సాయంకాలము ప్రార్థన చేయుదురు. పదిహేను నిముషములపాటు మౌనమును వహించుదురు. బుతువులు మారినప్పుడును చరిత్రలో చెప్పుకొనదగిన మార్పులు కలిగినప్పుడును వీరుపండుగ చేసుకొందురు. ఇందలి ఉపాధ్యాయులు విద్యార్థుల మనస్తత్వమునుబట్టి పాఠములు బోధింతురు. విశాల ప్రదేశములందును, చెట్లక్రిందను వీరు పాఠములు చెప్పుకొను స్థలము. ఇట్లు ప్రకృతి సహజ సౌందర్యమును తిలకించుచు ఆరాధించుచు గాన, సంగీతములందు కాలము గడుపుచు విద్యనభ్యసించుచున్న విద్యార్థుల ఆనందమునకు కొదువయేమి; ఆనందమే మహాభాగ్యముకదా!

సహజముగా మానవులకు మనోదౌర్బల్యమెక్కువ. అందుచేతనే ఆతడనుకొన్న వానినన్నిటిని కార్యరూపమున చూపలేడు. ఏ కార్యము చేయవలయునన్నను నిశ్చలమైన మనస్సుంతయో అవసరము. తనకెదురగుచున్న కష్టముల నెదుర్కొని పోగల్గినవాడే ఆతడెందైనను సఫలత పొందగలడు.

రవీంద్రుడు 1901 వ సం॥ న శాంతి నికేతనమును స్థాపించెను. నాటినుండియు ఆతడెన్నియో కష్టములు నెదుర్కొనవలసి వచ్చినది. మొట్టమొదలుగా ఆయనకు డబ్బు తరుగుబడెను. రవీంద్రుని సహధర్మ చారిణియగు "మణాలినీదేవి తన నగలన్నింటిని అమ్మి తనభర్త ఆశయములు నిర్విఘ్నముగా కొనసాగుటకై తోడుపడెను. 1902 వ సం॥ న రవీంద్రుని భార్య చనిపోయెను. 1908 వ సం॥ న మే నెలలో రవీంద్రుని చిన్న కూతురు "రేణుక" మరణించెను. 1904 వ సం॥ న తనకు సహాయపడును, మిత్రుడును ఐన "సతీష్‌చంద్రరాయ్"ని కోల్పోయెను. 1905 వ సం॥ న రవీంద్రుని తండ్రి "దేవేంద్రనాథ్" పరమపదించెను. 1907 వ సం॥ రవీంద్రుని చిన్న కుమారుడు "సోమేంద్రనాథ్" కలరా తగిలి మరణించెను.

ఇట్టి ఘోర కష్టములెదురైనను ఆతడు తన ఆశయముల విడవాడినవాడుకాడు. అన్నిటిని ధైర్యముతో నెదుర్కొని తన ఆశయముల నిర్విఘ్నముగా కొనసాగించుకొన్న మహా పురుషుడు "రవీంద్రుడు"!

విశ్వభారతి

1919 సం॥ న రవీంద్రుడు విశ్వభారతిని స్థాపించెను. ఇందలి విద్యా విధానమును మూడు భాగములుగా విభజింపవచ్చును.

మొదటిది హిందూదేశములోని అన్ని ప్రాంతములలోని ప్రజల ఆచార వ్యవహారములు వారి కట్టుబాట్లు నాగరికత మొదలగు వానిని గురించి బోధించుట. అన్ని ప్రాంతములయందలి సాహిత్యము, శిల్పము, చిత్ర లేఖనము, నృత్యము, ఇతర కళలనన్నింటిని ఇచ్చట నేర్పుదురు. రెండవ భాగము ఆసియా ఖండమునందలి అన్ని దేశముల ప్రజల ఆచారములు, కళలు, భాష, మొదలగునవి నేర్పుదురు, ఇందు వస్తు ప్రదర్శనశాలయు కలదు. అందు అన్ని దేశములలోని వింత వింత వస్తువులు ఇచ్చట భద్రపరచిరి. 1921 సం॥ న యూరోపియన్ స్కాలర్సువచ్చి రవీంద్రుని ఈ ఉద్యమమునకు చేయూత నొసంగిరి. మూడవ భాగము పడమటి దేశముల నన్నిటినిగురించి చెప్పుదురుఇట్ల

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యా శాఖ

ప్ర క ట న

ఈ క్రింద పేర్కొన్న పనులలో యోగ్యతా పత్రాలు ఇవ్వడం కొరకై కాకినాడలోని ఆంధ్ర పాలి టెక్నిక్‌లో 1961 జూన్ 24 వ తేదీ మూడు పరీక్షలు జరుపబడతాయి.

1. ఆటో సర్విసింగ్
2. ఆర్క్, గ్యాస్ వెల్డింగ్
3. వడ్రంగం, క్యాబినెట్ తయారి
4. ఎలక్ట్రిక్ వైరింగ్
5. జనరల్ మెకానిక్స్
6. చేనేత

ఎలక్ట్రిక్ వైరింగ్‌తప్ప ఇతర పనులలో ఆరు సంవత్సరాలపాటు అనుభవం పొందిన ప్రయివేటు అభ్యర్థులుకూడా ఆయా పరీక్షలకు కూర్చొనవచ్చును. ఎలక్ట్రిక్ వైరింగ్ పరీక్షకు కూర్చొనదలిచిన అభ్యర్థి మాత్రం ఆ పనిలో రెండు సంవత్సరాలు అనుభవం గడించివుంటే చాలు.

నిర్ణీత దరఖాస్తు ఫారములను కాకినాడలోని ఆంధ్ర పాలి టెక్నిక్ ప్రిన్సిపాల్ వద్దనుంచి స్వంత చిరునామా వ్రాసిన కవరుపై 15 న. పైసల తపాలా బిళ్ళలు అంటించి పంపుతూ లిఖిత పూర్వకంగాకోరి తెప్పించుకోవచ్చు.

నిర్ణీత ఫారములలో దరఖాస్తులువ్రాసి పై పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌కు 1961 మే 31వ. తేదీ వరకు చాఖలు చేయవలెను. ఆ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలింపబడవు. సక్రమంగా పూరించబడని దరఖాస్తులు త్రోసివుచ్చబడతాయి. ఒక పర్యాయం పరీక్ష ఫీజు చెల్లించిన తరువాత ఆ మొత్తాన్ని వాపసు చేయడంగాని లేదా మరుసటి పరీక్షకై సర్దుబాటు చేయడంగాని ఎట్టి పరిస్థితుల్లోనూ జరుగదు.

(సం.) ప్రిన్సిపాల్,
ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ.

విజయవంతమైన 9 వ వారం

జెమినీ వారి

ఘుంఘుట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైద్రాబాద్
(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి

అద్భుత సాహస కృత్యములు, అసమాన ప్రేమైక కథావస్తువు

అరబ్బీ వీరుడు

(తెలుగు)

రీగల్ - ఖైర్తాబాద్.

ఆటలు: 3-15, 6-30 మరియు 9-30 గం॥

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

పాతివ్రత్య మాహాత్మ్యములను నిరూపించే మహోజ్వల చిత్రము.

శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి:

సతీ సులోచన

(ఇంద్రజిత్)



తా: అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, చలం.

సాగర్ - హైద్రాబాద్. అలంకార్ - సికింద్రాబాద్. రామా - వరంగల్.

ఆటలు: 2-30, 6-00 9-30. ఆటలు: 3-00, 6-15, 9-30

(Trupix) —విజయ విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

సోమవారం, మే 15

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: కాలపురుష ప్రశంస, 7-00 తె-వా, 7-15 థీమ్ సేన్ జోషి: ఖయాల్ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 ఎ. గోపాలం, 1-30 విశ్వవిద్యాలయాలకు 1-45 విరామసంగీతం 1-50 తె-వా, 2-00. వేణువు: నిలయ విద్యాంసుడు, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బివలె, 2-50 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 శంభునటనం, రూపకము (హిందీ), 7-00 తె-వా, 7-15 ఘజల్: నిలయ విద్వాంసుడు, 7-30 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడనుండిరిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జె. ఎమ్. డొమింగో: వయొలిన్, 9-45 రసమయి సారస్వత కార్యక్రమము, 10-00 విజయవాడ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హాయిదాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 ఎ. గోపాలం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 లలిత సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 కర్రాఉమామహేశ్వరరావు, 1-30 హైదరాబాద్ నుండి రిలే, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, టి. కేశవులు: వయొలిన్, కె. హనుమంతరావు: మృదంగం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో ప్రసంగం, 9-30 కర్రా ఉమామహేశ్వరరావు, 9-45 రసమయి (హైద్రాబాదు నుండి రిలే), 10-00 భక్తిరంజని, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

శ్రీ ఎం. వి. నారాయణమూర్తికి వీడ్కోలు

(స్వ. వి.)

విజయవాడ, మే 18

విజయవాడ పురపాలకసంఘంలో 30 సంవత్సరాలు ఉపాధ్యాయవృత్తిలో వుండి గవర్నరుపేటలోనూ, పాతబస్తీలోనూ గల ఉన్నతపాఠశాలల హెడ్మాస్టరుపదవినినిర్వహించిఇప్పుడు సత్యనారాయణపురంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు మున్సిపల్ హైస్కూలు హెడ్మాస్టరుగా పదవీవిరమణ చేస్తున్న శ్రీ మంథా వెంకటనారాయణమూర్తిగారికి ఈ నెలమూడవతేదీన గాంధీజీమునిసిపల్ హైస్కూలులో ఉపాధ్యాయబృందం వారు ఘనమైనవీడ్కోలు సన్మానం చేశారు.

పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంలో నేను35సంవత్సరాలు లెక్కల మాస్టరుగా మున్సిపల్ హైస్కూలులో పనిచేసి రిటైర్ అయిన శ్రీకానుకొల్లు రాజశేఖరరగారికూడా ఉపాధ్యాయులు సన్మానించారు.

గాంధీజీమున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీతూనుగుంట్లరంగనాథంఅధ్యక్షతవహించారు శ్రీయుతులు మోచర్ల సూర్యనారాయణమూర్తి, గవర్నరుపేట మున్సిపల్ హైస్కూలు హెడ్మాస్టరు మహమ్మద్ ఖైరుల్లాసాహెబ్, శేషశర్మ ప్రభృతులు సన్మానితులగుణగణాలను ప్రశంసించారు.

సన్మానితులు కృతజ్ఞత తెలిపారు.

జూన్ ఆఖరుకు మూసీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

నల్లగొండ, మే 18

రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతంగా పరిగణించ బడుచున్న నల్లగొండ జిల్లాలో ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో ఆర్థికాభ్యున్నతికై వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపబడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వ సమీక్ష దృష్ట్యా ద్వితీయ ప్రణాళిక పథకములు అమలుపరచుటకు యీ జిల్లాకు రూ. 4.48 కోట్లు కేటాయించ బడ్డాయని వీనిలో 80శాతము 1960 సెప్టెంబరు ఆఖరు నాటికి వివిధ అభివృద్ధిపథకములకు చెందిన కార్యక్రమాలు నిర్వహించుటకు వెచ్చించటం జరిగిందని తెలుస్తున్నది.

నల్లగొండ జిల్లా విస్తీర్ణం 5885 చదరపు మైళ్ళు, దీని జనాభా 12 52 లక్షలు. తెలంగాణా జిల్లాల జనాభా విషయంలో యిది 5 వ స్థాన మాక్రమించుకొన్నది. ఇక్కడి ప్రజలలో 70 శాతం వ్యవసాయమే జీవనాధార వృత్తిగా పెట్టుకొని కాలక్షేపం చేస్తున్నారు. తెలంగాణా జిల్లాలలోని సాలుసరి వర్షపాతంతో పోల్చుకొంటే యిక్కడ పడే వర్షం 26 అంగుళాలని అంచనా వేయబడింది. జిల్లాలోని జనాభాలో చాలభాగం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కారణాన అభివృద్ధి పథకముల అమలుకు కేటాయించిన మొత్తములో 72 శాతం వ్యవసాయ, నీటి వనరుల అభివృద్ధి పథకములకే వినియోగించటం జరిగింది. జిల్లాలోని ప్రతి డెవలప్‌మెంట్ బ్లాకుకు విత్తనాల ధాన్యములు నిల్వ చేయుటకు స్టోరు, విత్తన ధాన్య క్షేత్రము యేర్పాటు చేయాలనే వుద్దేశ్యంతో రూ. 4.51 లక్షల వ్యయముతో 19విత్తనాల ధాన్యక్షేత్రాలు, 12 విత్తన ధాన్యాల స్టోరులు నెలకొల్పే కార్యక్రమం నిర్వహణకు తీసుకో బడినది. రైతులకు మంచి విత్తనాలు సరఫరా కావడానికి యివి ఉపకరిస్తవి. 225 ఆయిల్ యింజన్లు సరఫరా చేయబడ్డాయి. రూ. 2.61 లక్షలు ఋణాల రూపంలో రైతులకు యివ్వటం జరిగింది. ఈ మొత్తంతో నేద్యానికి లాయకీ అయిన 105 కొత్త నూతులు త్రవ్వబడతాయి. 86 పాత నూతులకు మరమ్మత్తులు చేయటం జరుగుతుంది. 119152 టన్నుల కంపోస్టుఎరువు తయారుచేయబడినది. ఈ జిల్లాలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో చిన్న నీటి వనరు సౌకర్యాలు కల్పించుటకై రు. 35.43 లక్షలు ప్రత్యేకించబడ్డాయి. ఈ మొత్తంనుంచి రూ. 17.60 లక్షలు నిరుపయోగమైన 86 చెరువులను బాగు చేయటం జరిగింది. వీటితో పాటు కొత్త చెరువుల సబ్సిడీ పథకంక్రింద 46 నూతులు తవ్వబడ్డాయి, సూర్యాపేట తాలూకాలో ప్రవహించే మూసీ నదిపై మీడియం సైజుకు చెందిన ప్రాజెక్టు నిర్మించబడుచున్నది, దీని క్రింద రూ. 2 50 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడినది.

ఈ ప్రాజెక్టుద్వారా వీడుగా పడి వున్న 88 వేల ఎకరాలభూమి సాగులోకి వస్తుంది. ఇది 1961 జూన్ నెల ఆఖరుకు పూర్తి కాగలదని భావించ బడుచున్నది.

హుజూర్‌నగర్ తాలూకాలో వేములూరు ప్రాజెక్టు రూ. 12 లక్షల ఖర్చుతో నిర్మించ బడింది. దీనివల్ల 8 వేల ఎకరాల యకరాలు వ్యవసాయోగ్యతను పొందకలుగుతాయి. దేవరకొండ తాలూకాలోని భీమనపల్లి చెరువుకు పడ్డగండినికూడ పూడ్చి బాగుచేయటం జరిగింది. దీనికి రూ. 8 12 లక్షలు ఖర్చు అయింది. తరచూ పశువులకు సంప్రాప్తించే అంటువ్యాధులను నిరోధించే వుద్దేశ్యంతో ఆలేరు, కోదాడలలో విడివిడిగా గ్రామీణ పశువైద్య శాలలు నెలకొల్పబడ్డాయి. భువనగిరిలో స్థానిక పశువైద్యశాల నొకదానిని యేర్పాటు చేయటం జరిగింది. శివన్నగూడాలో మైనర్ స్థాయికి చెందిన ఒక పశువైద్యశాల నెలకొల్పబడినది.

గాళ్ళవ్యాధిని నిరోధించుటకు 6.55 లక్షల మోతాదుల టీకాల మందును పశువులకు వాడటం జరిగింది. రైతులకు 48 మేలు జాతి గిత్తలను సరఫరా చేయటం జరిగింది.

తక్కువ ఆదాయ పరులకు గృహవసతి కల్పించే పథకంక్రింద యిండ్లు కట్టుటకు రూ. 1.59 లక్షలు కేటాయించ బడ్డాయి. నల్లగొండ, భువనగిరి, సూర్యాపేటలలో 15 ఒంటిగది యిండ్లు నిర్మించ బడ్డాయి. సహకార విభాగం క్రింద మరో 20 యిండ్లు నల్లగొండలో నిర్మించ బడుచున్నవి. ఈ యిండ్లు కట్టుటకు అయ్యే మొత్తాన్ని, నాగార్జున హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ ఋణాల రూపంలో సొమ్ము మంజూరు చేసింది.

నిజామాబాద్ మున్సిపాల్టీ అధ్యక్షులు ఎవరు ?

(మా. వి.)

నిజామాబాద్, మే 18

నిజామాబాదు పురపాలక సంఘం ఎన్నికలు జరిగిన పిదప అధ్యక్ష స్థానానికి అలజడి బయలుదేరినది. ఈ ఎన్నికలలో సిటిజన్స్ కమిటికి 18 స్థానములు లభించినవి. ఒక స్వతంత్రుడిగా ఎన్నికైన శ్రీ గజానంద్ సిటిజన్స్ కమిటిలో చేరారు. ప్రస్తుతము మున్సిపాల్టీలో సిటిజన్స్ కమిటికి 19 స్థానములు జనతా కాంగ్రెసుకు 11, స్వతంత్రులకు 4, ఒకే ఒక స్థానము కమ్యూనిస్టులకు దక్కినది.

సిటిజన్స్ కమిటి సభ్యుల సమావేశమునకు ప్రస్తుత పురపాలక సంఘాధ్యక్షులు మరియు సిటిజన్స్ కమిటి కన్వీనరు శ్రీ ఎ. కిషన్‌దాసు అధ్యక్షత వహించారు. సిటిజన్స్ కమిటిచే పురపాలక సంఘానికి ఎన్నికైన సభ్యులు శ్రీ కిషన్‌దాసు పురపాలక సంఘఅధ్యక్ష స్థానానికి ఎవరు పేరు ఇచ్చిన మొత్తం సిటిజన్స్‌కమిటి సభ్యుల బలపరచగలమని హామీ యిచ్చారు. ఈ అధ్యక్షస్థానానికి సిటిజన్స్ కమిటిలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులైనశ్రీ కె. వి. గంగాధర్ మరియు గీత పారిశ్రామిక సంఘాధ్యక్షులైన శ్రీగంగాధర్ గౌడు పేర్లు ఎక్కువగా వినబడు చున్నవి.

జనతా కాంగ్రెసువారు అధ్యక్ష స్థానానికి తమ వ్యక్తిని నిలబెట్ట వలయునని గట్టిగా ప్రయత్నించుచున్నారు. వీరి తరపున మెజార్టీ సభ్యులు లేరుకాని కొంతమందిని వేరే గ్రూపులనుండి లాగుకొనుటకు ప్రయత్నం చేయుచున్నారు. మే22న మున్సిపాలిటీ అధ్యక్షుని ఎన్నిక జరుగును.

శ్రీరాజ్‌గణేశన్

(మా. వి.)

నిజామాబాదు, మే 18

నిజామాబాదు పురపాలక సంఘ ఎన్నికలలో జనతా పరిషత్తు అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ రాజ్‌గణేశన్ ఒక ప్రకటనలో తాము కమ్యూనిస్టు కాదని తమకు కమ్యూనిస్టు పార్టీతో ఏలాంటి సంబంధములేదని తెలుపుతున్నారు.

పాణేదు వాపపారాలు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, మే 18
(క్వింటల్ ధరలు)

వానకరాంలు	58-00 61-00
గర్కలు	52-00 54-00
పాలకుర్కులు	58-00 60-00
24 నంబర్లు	62-50 64-50
బంగారుతీగెలు	64-50 70-00
గుజ్జలు	59 00 60-50
గొట్టెమియ్యం	50-00 52-00
కుసుమమియ్యం	60-00 61-00
దొడ్డమియ్యం	53-00 55-00
కెంపుర్లు	58-00 60-50
పాంబర్లు	65-00 69-00
కొత్తపాంబర్లు	64-00 70-00
నూకలు	28-00 38-00
వరంగల్ సాం. పా.	74-00 74 50
బన్సీ గోధుమలు	53-00 57-00
శరభతి గోధుమలు	49-00 54-00
కుస్మలు	49-00 54-00
కందులు పెద్దవి	42-00 44-00
కందులు చిన్నవి	38 00 41-50
మిరుములు	52 00 56-50
నవగలు	44 00 46 50
తెల్లం కొ.	25-00 36 00
పెసళ్ళు కొ.	52-00 56-50
జొన్నలు	36-00 40-00
పచ్చజొన్నలు	82-00 84-00
మిరపకాయలు	110-00 170-00
వసువు	83-00 97-00
ఉల్లిగడ్డ కొ.	10-00 13-00
చింతపండు కొ.	85-00 90-00
నల్ల పులువలు	83-00 88-50
తెల్లనువ్వులు	145-00 155-00
సద్దలు	
పెద్ద కందిపప్పు	55-00 58-50
చిన్న కందిపప్పు	52-00 53-50
శెనగపప్పు	52-00 56-00
పెసరపప్పు	70-00 76-00
మినుపపప్పు	71-00 73-50
ఆముదాలు	66-50 68-60
లంకపిండి	44-00 44-50
ఇలాతిచాన చి॥ 18	85-00 90-00
యెర్ర నువ్వులు	110-00 115-00
అల్లం	65-00 70-00
యెల్లిగడ్డ	50-00 65-00
పల్కునూనె	21.87 22-00
ధనియాలు	85-00 98-00
ఆలుగడ్డ	

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించుము గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

ఫోర్డుఫౌండేషన్ కొత్తగ్రాంటులు

దక్షిణ ఆసియా, మధ్యప్రాచ్య ఆఫ్రికాదేశాలకు

న్యూయార్క్, మే 18

ఇండియా సహా దక్షిణఆసియా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికాలకు చెందిన ఏడుదేశాల వివిధప్రణాళికలసహాయార్థం ఫోర్డుఫౌండేషను కొత్తగా కొన్ని గ్రాంట్లను మంజూరు చేసింది.

మొత్తం 7,089,000 డాలర్లు (3,85,92,750 రూపాయల)గ్రాంట్లను గత బుధవారంనాడు ప్రకటించారు. అనేక దేశాల్లోని యూనివర్సిటీలు, పరిశుద్ధాలు, ప్రయివేటుసంస్థలకు వాటిని అందజేస్తున్నారు.

ఇండియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఇరాన్, జోర్డాన్, లెబనాన్, నేపాల్ లోని అనేకపథకాలకు ఆగ్రాంట్లు సహాయపడగలవని ఆప్రకటనలో తెలియజేశారు.

పరిశుద్ధాన్వికి పెద్దయెత్తున ఇచ్చిన గ్రాంట్లు రెండూ ఇండియాకే దక్కినవి. వీటిమొత్తం 80,000 డాలర్లు (38,00,000 రూపాయలు). ఇండియాలో సెంట్రల్ ఇండస్ట్రియల్ టైనింగ్ ఇన్‌స్టిట్యూట్ స్థాపించేటందుకు 600,000డాలర్లు (28,50,000 రూపాయలు), గ్రామీణ గృహనిర్మాణంలో నూతన నిర్మాణ, రూపకల్పనా విధానాలుపరీక్షించిప్రదర్శించే "లేబరేటరీ" గ్రామాలు స్థాపించేటందుకు 200,000 డాలర్లు (9,50,000 రూపాయలు) మంజూరుచేశారు. ఈరెండు పథకాలనూ భారతప్రభుత్వమే నిర్వహిస్తున్నది.

ఈ నిర్దిష్ట పథక గ్రాంట్లతోపాటు 659,500 డాలర్ల (31,32,625 రూపాయల)ను ఇండియా, ఇరాన్, జోర్డాన్, లెబనాన్, యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్ నైజీరియా, బర్మాలలో వేర్వేరు ఉద్యోగాల్లో సలహాదార్లుగా పనిచేసే వారి నిమిత్తం మంజూరుచేసినట్లు ఫోర్డుఫౌండేషను ప్రకటించింది.

అమెరికాను సందర్శించే మధ్యప్రాచ్య, దక్షిణఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఉద్యోగులకు పబ్లిక్ సర్వీసు ఫెలోషిప్పులను ఇంకాఇస్తూనే ఉండేటందుకు 4,81,000 డాలర్ల (20,47,250 రూపాయల)ను కూడా ఫోర్డుసంస్థ గ్రాంటుగాఇచ్చింది.

అన్నపూర్ణ శిఖరారోహకులకు

గాల్‌బ్రేత్ జోహార్లు

న్యూఢిల్లీ, మే 18

అమెరికన్ రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ ఇండియన్ అన్నపూర్ణ శిఖరారోహకులకు, హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు అభినందనలు తెల్పుతూ ఒక సందేశము పంపారు.

ఇండియా రక్షణశాఖా కార్యాలయంలో జాయింటు కార్యదర్శి శ్రీ హెచ్. సి. శరీన్‌కు శ్రీగాల్‌బ్రేత్ ఒక లేఖ వ్రాస్తూ వాటికి నా హృదయపూర్వక అభినందనలు తెల్పడానికి "దూతగా" ఉండవలసిందని కోరారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4690.

హైదరాబాదు, మే 13

బంగారము	139-25
ఆర్నోక్ చీపులు	139-50
సవరన్	92-00
వెండి 100 తు.	232-00
చిల్లర	2-47

ఏలూరులో పరీక్ష కేంద్రముల స్థాపన

ఏలూరు, మే 18

హిందీవిద్యాపీఠం, ఏలూరు తరపున జరిగే పరీక్షలు రాబోవు నెల జులై 22,23,24 తేదీలలో జరుగును. ప్రారంభిక పరీక్షనుండి విద్యాభ్యాసకర్ వరకు కేంద్రములు స్థాపించ దలుచువారు జూన్ 15 వ తేదీలోగా కేంద్ర స్థాపిత ఫారమును నింపి కార్యదర్శి హిందీ విద్యాపీఠం, ఏలూరు అనుపేర పంపవలయునని విద్యాపీఠం ప్రధాన కార్యదర్శిగారు తెలియజేయుచున్నారు.

నేటి నుండి 18 వ తేదీ గురువారం వరకు ప్రతిరోజు సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీ

పెంకి పెళ్లాం

(తెలుగు)

తా॥ ఎస్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

(Nima)

16-5-1961 నుండి ప్రారంభం

రవీంద్రనాథ్ టాగూర్

(పూర్తి నిడివిగల ఇంగ్లీషుచిత్రము)

సత్యజిత్ రాయ్ దర్శకత్వములో రవీంద్రనాథ్ టాగూర్‌కు శ్రద్ధాంజలి.

టివోలీ-సికింద్రాబాదు. ప్రతిరోజు సా॥ 3-30 గం॥

ప్రవేశ రుసుము: 25 న. పై. మాత్రమే.

మిమ్ములముగ్ధులజేయు మహత్తర చిత్రము.

8 వ సంయుక్త వారము!

కని విని ఎరుగని కమ్మని సంగీతము, విసోరముగల ఉత్తమ గాథ.

ప్రసాద్ ప్రొడక్షన్స్: ససురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుస్సేన్, సుభాషిణి, జయశ్రీ గాడ్‌కర్, ధుమల్.

రాయల్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30.

రమేష్ టాకీస్-నిజామాబాద్ రీగల్-లాతూర్.

(Trupix) —ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారము!

పి. కె. ఫిల్మ్స్: మిట్టీ మెసోనా

తా: దిలీప్‌కుమార్, మాలాసిన్హా, నాజీర్ హుసేన్, మనోరమ.

లిబర్టీ - బషీర్‌బాగ్. మనోహర్ - సికింద్రాబాద్. ప్రకాష్ - మంగల్‌హాట్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

రకరకాల మనుష్యుల మనస్తత్వాలూ చూడండి!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి

భార్యాభర్తలు

తా॥ నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం, సంధ్య.

14 వ సంయుక్త వారము!

కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్ శ్రీనివాస్ - వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 —నవయుగ.

4 వ సంయుక్త వారం!

పంచరంగులలో ప్రేక్షకుల తన్మయులజేయు ఉత్తమ వినోద చిత్రము.

యస్. ముఖర్జీ సమర్పించు:

హం హిందుస్తానీ

(ఈస్ట్‌మన్ కలర్ లో)

తా: సునిల్ దత్, ఆషాపరేఖ్, హెలెన్, జాయ్‌ముఖర్జీ, ముబారక్, లీలాచిట్నీస్, ఆగ, నూతన స్టార్ శ్యాంఛటర్జీ.

దీపక్ మహల్ - హైదరాబాద్ అజంతా - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00; 6-15; 9-30 గం॥

(Trupix) —చిత్రకళా పిక్చర్స్ రిలీజ్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

విషయం:- ఎమ్. ఎస్. రౌండ్ల సప్లయి

దిగువ నుదాహరించిన వివరముల ప్రకారము ఎమ్. ఎస్. రౌండ్స్ సప్లయికి స్టాకిస్టులు తమ కనిష్ఠ రేటు పేర్కొనవలెను. ప్రతి మీసు 18 అడుగుల పొడవుకు తక్కువ కాకుండా వున్నట్టి టెస్టు చేయబడినవి, టెస్టుచేయనట్టి ఎమ్. ఎస్. రౌండ్స్‌కు రేట్లు పేర్కొనవలెను. ప్రతి బండిలు యొక్క బార్స్ సమానమైన పొడవు మరియు నెంబర్లు గలిగి యుండవలెను.

డయామీటర్.			తూనిక.	
1"	ఎమ్. ఎస్. రౌండ్స్	...	100 టన్నులు	పొడవు 30
7/8"	ఎమ్. ఎస్. రౌండ్స్	...	50 టన్నులు	అడుగులకు
5/8"	,, ,,	...	50 టన్నులు	తక్కువ లేకుం
3/4"	,, ,,	...	50 టన్నులు	డా వుండ
1/2"	,, ,,	...	200 టన్నులు	వలెను.
3/8"	,, ,,	...	150 టన్నులు	
		—మొత్తం.	600 టన్నులు.	

కోరబడిన డిపాజిట్ పైకం రు. 5000-00 చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ కార్యాలయములో చెల్లించి రసీదుపొంది అట్టి దానిని కొటేషన్‌కు జత పరుచవలెను. కవరుపైన "2-6-61 వరకు పంపవలసిన ఎమ్. ఎస్. రౌండ్స్ సప్లయికి కొటేషనులు" అని పేర్కొని, పర్చేజ్ ఆఫీసర్ (జనరల్) అజమాబాద్ P. O. హైద్రాబాద్ అడ్రసుకు 2-6-1961 ఉ॥ 10-0 గం॥ వరకు అందునట్లు పంపవలెను. గెలుపొందిన టెండరు దారులు చెల్లించిన డిపాజిట్ పైకమును సెక్యూరిటీగా వుంచుకొని, మిగతా వారికి వాపసు యివ్వబడును.

ఆర్డరు పొందిన తేదీనుండి, 3 మాసములలోపు సప్లయిలు పూర్తిచేయవలెను. 600 టన్నుల నుండి ఆర్డరు పొందిన తేది నుండి ప్రతినెల 200 టన్నులు సప్లయి చేయవలసి యుండును. వ్యాగనులు దొరకనట్టి కారణములవల్ల అదనపు టైమ్ అంగీకరించబడదు. పై నిబంధనల ప్రకారము సప్లయి చేయనియెడల పూర్తి డిపాజిట్ స్వాధీన పరచుకోబడును.

విజయవాడవద్ద డెలివరీ చేయుటకు రేట్లు పేర్కొనవలెను. సరైన తూనిక పద్ధతులమీద వస్తువులు అంగీకరించబడును. తూనిక ఖరీదు సప్లయర్లు మాత్రమే భరించవలెను.

గురుప్రసాద్

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

19-5-61 శుక్రవారం నుండి విడుదల

మీకు, మీ కుటుంబములకు ఉత్తమ సందేశమునిచ్చు కథా వస్తువు. ఉద్రేక పూరితమైన సన్నివేశములు గల

కె. ఆర్. ఫిల్మ్స్ వారి

సపన్ సుహానె

తా: గీతాబాలి, బాల్‌రాజ్‌సహాని, కామినీకదమ్, కె. ఎన్. సింగ్, రామ్‌మోహన్, హెలెన్, భగవాన్.

రచన:- పండిత్ ముఖరం శర్మ.

దర్శకత్వం:- కిదార్ కపూర్. సంగీతం:- ఎస్. చౌదరి.

ఒకే పర్యాయం.

ప్రభాత్ హైద్రాబాద్ (Trupix) మినర్వా సికింద్రాబాద్.

—ద్వారకా పిక్చర్స్ రిలీజ్.

4 వ సంయుక్త వారం!

డి. వి. ఎస్. వారి

పెండ్లిపిలుపు (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, కన్నాంబ, సి. ఎస్. ఆర్, సూర్యకాంతం, కె. వి. ఎస్. శర్మ, హేమలత, నాగయ్య, పేకేటి.

అశోక్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్. లక్ష్మి వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30

ముందుగా మీ సీట్లు బుక్‌చేసుకోండి! —పూర్ణా రిలీజ్

త్వరలో విడుదల

సంగీతములో నూతనభావముల చూపిన చిత్రము

ఫిల్మ్‌యుగ్ వారి

ఆస్కాపంచి

తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్‌మెహర, నజీర్ హుస్సేన్, లీలాచిట్నీస్, సుందర్.

సంగీతం: శంకర్ జైకిషన్.

దర్శకత్వం: మోహన్‌కుమార్.

మీ అభిమాన థియేటర్లలో

(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and published by N. Narotham Reddy M-A- for the Golkonda Publications Ltd at the Golkonda printing press Hyderabad A- ప.

లేఖిని

రాజధాని నగరంలో దొంగతనాలు

ఆర్యా,

రాజధానినగరంలో అసంఖ్యాకంగా జరుగుచున్న పగటి, రాత్రి దొంగతనాలనుబట్టి సుస్పష్టమయ్యే విషయం ఏమిటంటే నగరంలోని పోలీసు అధికారులు తగు సమర్థతతో జాగ్రత్తతో పనిచేయడం లేదని, ప్రతిరోజు పత్రికలలో దొంగతనం జరిగిన వార్తలు కనబడుతవి కాని దొంగలను యే పోలీసు అధికారికాని కానిస్టేబిలుకాని కనుగొన్న వార్తలు సాధారణంగా కాన్పించవు దొంగసారాయి భట్టీలపై దాడి, ఫుట్‌బాల్ హాకీల ఆటలకు సంబంధించిన వార్తలు చదువరులకు విసుగు కల్గిస్తున్నాయి. పోలీసు ఉద్యోగుల ప్రథమ కర్తవ్యం నేరాలను అరికట్టుటకు, నేరస్తులను పట్టుకొనుటకు పరిశోధించేకృషి. పోలీసుయాక్షనుకు పూర్వం దర్వాజాలకు తాళము వేయక పోయినా దొంగల భయం ఉండేది కాదు ఎందుకంటే ప్రతిభావంతులైన పోలీసు అధికారులు 48 గంటలలో కూపీతీసి నేరస్థులను పట్టుకొనేవారు. ఇప్పుడు పోలీసు అధికారులున్న మొహల్లాలలోనే ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నాయి. సాధారణంగా పోలీసుస్టేషన్ లలో హెడ్‌కానిస్టేబిల్సే రాత్రిళ్లు సర్వాధికారులు. ఇకవారే రాత్రిళ్లాగిఉంటే దొంగతనాలకు యింకాఅవకాశం, ఫతేమైదానువద్ద జర్నలిస్టుల యూనియన్ ఆఫీసు వద్ద రాత్రిళ్లుకూడ వీధి దీపాల ప్రకాశంతో పగలులా కనబడుతుంది. ఆటువంటిచోటే గోద్రెజ్ తాళాలు బద్దలుకొట్టి దొంగతనం జరిగిందంటే నిటీగస్తీదళం యేంచేస్తున్నది? నిటీలో అనేకచోట్ల గోద్రెజ్ తాళాలు బద్దలు కొట్టే నిపుణులైన గ్యాంగ్ ఉందంటే నిటీ క్రైమ్‌శాఖ యింతవరకు పరిశోధించలేనిఅశక్తతో ఉన్నదన్నమాట. గోద్రెజ్ కంపెని అడ్వర్టయిజు మెంట్ బూటకమని తేలింది. నిటీ పోలీసు కమీషనర్ ఆకంపెనీ దృష్టికి యెప్పుడైనా తీసికొని వచ్చినారా? తూర్పు బజారు సయ్యద్‌జంగ్ గల్లీలో పట్టపగలే కుట్టుమిషన్ పోయిందంటే ఆశ్చర్యకరం కాదా? తూర్పు బజారులో చాలా మంది పోలీసు యిన్స్పెక్టర్లున్న లాభమేమి? బట్టల దొంగతనం, మిఠాయి దుకాణాల దొంగతనం, వస్తువుల దొంగతనాలు వార్తాపత్రికల దృష్టికి రానివి యెన్నో ప్రతిరోజు జరుగుతుంటాయి. పెద్ద పేరుగాంచిన వారింట్లో దొంగతనం జరిగితేతగుశ్రద్ధ కనపరచేఅధికారులుసాధారణ పౌరుల ఆస్తిరక్షణపట్ల ఉపయోగపడే చర్య లేవైనతీసికొనగలిగారా? అంటేలేదు. పోలీసు స్టేషనులో రిజిస్టరు చేయబడిన నేరాలలో కనీస సంఖ్యయైనను అధికారులుజయప్రదంగాపరిశోధించకపోతే వారికి తగు శిక్ష అవసరం. క్రొత్త పోలీసు కమీషనర్ సిటీలో పోలీసు ఉద్యోగులు తగుసమర్థతతో పనిచేయునట్లు సత్వర చర్యలు తీసికొనక పోయిన ప్రజలకు పోలీసుశాఖ పట్ల విశ్వాసం పూర్తిగా పోగలదు.

ఇట్లు

ఒక పౌరుడు

లాల్‌దర్వాజా, హైదరాబాదు

నగర వార్తలు

ఉర్దూ పుస్తక ప్రతుల జప్తు

శ్రీసయ్యద్ అమీనొద్దీన్ చిత్రీకరించిన "కంబఖ్త్ హుకూమత్ పహ్లా ఖతం ఖతం హోగయీ" అనే ఉర్దూ పుస్తక ప్రతులన్నింటినీ జప్తుచేసుకుంటూ రాజస్థాన్ ప్రభుత్వంచేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ గజెటులో పునర్ముద్రింపబడుతున్నది. త్రిచిత్రి కరాచీలోని పాస్తాన్ రెవెన్యూఅకౌంటెంట్ జనరల్ కార్యాలయములో అప్పర్ డివిజన్ గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఈపుస్తకాన్ని కరాచీ ఎడ్యుకేషనల్ ప్రెస్‌లో అచ్చువేశారు.

లౌడ్‌స్పీకర్ల వాడకం

పోలీసువారి అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్లు ఉపయోగించడం, హైదరాబాదు నగర పోలీసుచట్టం 21(1)వ సెక్షన్ ననుసరించి నేరంక్రిందకువస్తుందని, కనుక ఎవ్వరు కూడా పోలీసు వారి అనుమతి పొందకుండా లౌడ్‌స్పీకర్లు ఉపయోగించకూడదని యావన్మందికి విజ్ఞప్తి చేయడమైనది. ఒకవేళ పోలీసువారి అనుమతి పొందినప్పటికీ, అనుమతి పత్రములో ఉదాహరించిన గడువు పరిమితినీ నియమ నిబంధనలను కచ్చితంగాపాటించడం అవసరం లౌడ్‌స్పీకర్లు ఉపయోగించునప్పుడు చుట్టుప్రక్కలవారికి అసౌకర్యకలుగని విధగా వాటి శబ్ద ప్రమాణాన్ని పరిమితంచేసి వాడవలెను.

శ్రీమద్రామాయణ ఉపన్యాసములు

వివేకనగర్—చిక్కడపల్లి ఆటస్థలం మైదానములో 6-5-61 శనివారము నుండి 4-6-61 వరకు ప్రతిరోజు సాయంత్రము గం. 6-45 మొ. 8-45 వరకు శ్రీమద్రామాయణోపన్యాసములు శ్రీమల్లాది చంద్రశేఖరశాస్త్రి (పౌరాణిక సార్వభౌమ, పురాణోపన్యాసకేసరి—శ్రీజగద్గురు శృంగేరి మహా సంస్థాన పండితుల) వారిచే ఉపన్యాస రూపముగా జరుగుచున్నవి. 6-5-61 నుండి శ్రీరామజననముతో ప్రారంభమై నిత్యఉపన్యాస శాలాక్షేపములతో 4-6-61 వరకు శ్రీరామ పట్టాభిషేకముతో సమాప్తమగును. నైతిక ఆధ్యాత్మిక విషయములతో, స్వారస్యముతో ఉపన్యాసరూపముగా జరుగు శ్రీమద్రామాయణ ప్రవచనమునకు ఎల్లరువిచ్చేసి శ్రవణముచేయగలరు.

అఖిలభారత యూత్ ఫెడరేషన్

అఖిలభారత యూత్ ఫెడరేషన్ ద్వితీయమహాసభఆంధ్రప్రదేశ్ యూత్ ఫెడరేషన్‌మహా సభ రాంకోట్‌లోని సరోజినీదేవి హాల్‌లో యీనెల 18, 19, 20, 21 తేదీలలో జరుగుతాయి. ఈసందర్భంలో హైద్రాబాద్ డెమోక్రటిక్ యూత్‌లీగ్ మహాసభలలో పాల్గొనుటకు 10 మంది ప్రతినిధులను ఎన్నికచేసింది దీనిలోలీగ్ అధ్యక్షులు శ్రీ డి. రామస్వామి ఒకరు.

రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ డెంటల్ కౌన్సిల్ వార్షిక సమావేశం గతవారములో వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దంతవైద్య వృత్తికి సంబంధించిన అంశాలను గురించి దంతవైద్య నిపుణులరిజిస్ట్రేషన్ సమస్యను గురించి చర్చలు జరిగాయి. తర్వాత దంతవైద్యుల చట్టానికి చెందిన సిఫారసులను ప్రభుత్వానికి కౌన్సిల్ అందచేసింది.

నగరంలో నిర్మాణంలో ఉన్న కాలనీలు

హైద్రాబాద్, మే 18

కేంద్రప్రభుత్వ పనులు గృహవసతి పరపరా శాఖలమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నగరంలో నిర్మింపబడిన ప్రస్తుతంనిర్మాణంలోఉన్న కొన్నికాలనీల దర్శించారు. డాక్టర్ రెడ్డి వెంట మున్సిపల్ కమిషనర్ లోకనాథమ్, హౌసింగ్‌బోర్డు చైర్‌మెన్ రాఘవ రెడ్డి, చీఫ్ టౌన్ ప్లానర్ ఫయాజుద్దీన్ ఉన్నారు.

గుంతకల్ ట్రాన్‌షిప్ యార్డు కూలీల సమ్మె

హైద్రాబాద్, మే 18

గుంతకల్ ట్రాన్‌షిప్ యార్డులో పనిచేసే 350 మంది కూలీలలో 200 మంది యీనెల 10వ తేదీనుంచి పనికి హాజరుకావటములేదని అనంతపురము నుంచి ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి వార్త చేరింది.

కేంద్ర ప్రభుత్వ వేతన నిర్ణయ సంఘము చేసిన సిఫార్సులను అమలు పరచవలసిందని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్‌ను కూలీలు కోరటము దానికి ఆయన తనవల్ల యేమీ కాదని చెప్పటము జరిగింది. దీని పర్యవసానముగా కూలీలు నిరసన సూచకముగా సమ్మె ప్రారంభించారు. సమ్మె ప్రశాంతముగా సాగుతున్నదని తెలుసున్నది.

గ్రామాధికారుల వారసత్వ హక్కులు

కొనసాగింపబడాలని స్వతంత్ర పార్టీనాయకుని ప్రకటన

హైద్రాబాద్, మే 18

అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్. జి. రంగా ఎం. పి గ్రామాధికారుల వారసత్వ హక్కుల కొనసాగించాలని నేటి ఉదయం బేగంపేట విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఢిల్లీనుండి మద్రాసు వెళ్ళుతున్న ప్రొఫెసర్ రంగాను విమానాశ్రయంలో స్థానిక స్వతంత్ర పార్టీ నాయకులు కలసి స్వాగతం చెప్పారు.

గ్రామాధికారులది ప్రభుత్వానికి లభించే అతిచౌకైన సమర్థమైన సర్వీసని రైతులకు వారి ఆసామీలకు గ్రామాధికారులు పెట్టనికోటవంటి వారని వారే రంగంనుండి తొలగించబడిన గ్రామరికార్డులు అవసరతవసరగా తయారయి ప్రభుత్వానికి పెద్దతలనొప్పి ఏర్పడగలదన్నారు శ్రీ రంగా.

కేంద్రం కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యపై నియమించిన గుల్జారీ కమిషన్ 1951లో ఈ జలాలపై కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రశ్నించడం లేదని ఈ నదులమీగులు జలాల గూర్చి మాత్రమే అది విచారణ చేయగలదని వీరన్నారు. 1951 ఒప్పందం సరియైనదని స్పష్టంగా ప్రకటింప చేయుటకై రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే సుప్రీంకోర్టుకు పిర్యాదు చేయవచ్చన్నారు.

తోళ్ళ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనాలు

హైద్రాబాద్, మే 18

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్మశుద్ధి కేంద్రాలలోను, తోలువస్తువులను ఉత్పత్తి చేయు సంస్థలలోను పనిచేసే సిబ్బందికి సవరించబడ్డ కనీస వేతనాలను నిర్ణయించింది. ఈ సందర్భములో ప్రభుత్వ ప్రకటన వెలువడిన నాటి నుంచి యీ నిర్ణయము అమలులోకి వస్తుంది.

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల జాయింట్ డైరెక్టరు డా॥ ఆర్. వి. రావు అధ్యక్షతన ప్రభుత్వము నియమించిన కనీస వేతనాల నిర్ణయ సంఘానికి యం హుస్సేన్ (చర్మపరిశ్రమ నిపుణులు) కార్యదర్శిగా వున్నారు. ఈ సంఘము అందచేసిన నివేదికలో చేసిన సలహాల ననుసరించి వేతనాలు నిర్ణయించటము జరిగింది.

పరిశ్రమలో చిల్లర పనులు చేయడానికి నియుక్తులైన కార్మికులు యీ జీతాల దృష్ట్యా నెలకు రూ. 45 లు సంపాదించుకొంటారు. పని తెలిసిన వారు యూనిట్ పనికి రూ. 1-18న. పై. ల నుంచి 1-34 న. పై. ల వరకు భృతిని పొంద కలుగుతారు. అదనముగా పనిచేసిన యూనిట్‌కు 66 న పై.లు లభిస్తాయి. కార్మికులు చేయవలసిన యూనిట్ కార్యక్రమంకూడ పేర్కొన బడుతుంది.

చర్మ వస్తువులను ఉత్పత్తి చేయటములో యీ రాష్ట్రము ప్రథమశ్రేణి నాక్రమించి వున్నది. ఈ పరిశ్రమ ద్వారా జరిగే సాలుసరి వస్తూత్పత్తి 6కోట్ల రూపాయలకు పెరుగుచున్నది. చర్మపరిశ్రమ అభివృద్ధి చెందడానికి వీలుగా సలహాలు యిచ్చు ఒక సంఘం నియమించబడింది. దీని ద్వారా ఈ పరిశ్రమ క్రమబద్ధముగా అభివృద్ధి చెందగలదని ఆశించబడు చున్నది.

హిందీవిద్వాన్ పరీక్ష ఫలితాలు

హైద్రాబాద్, మే 18

1961 మార్చిలో హైదరాబాదు హిందీ ప్రచారసభ జరిపిన హిందీ విద్వాన్ పరీక్షలో ఈ దిగువ వారు ఉత్తీర్ణులైనారు:

మెరిట్ ప్రకారం 366 114 368.

రెండవతరగతి 11 23 92 114 205 208 282 366 368 (382)

మూడవ తరగతి 4 7 8 10 13 14 15 17 21 26 31 33 36 39 51 54 60 61 65 68 87 112 113 127 136 143 164 (182) (184) 185 187 188 189 192 193 195 198 199 201 206 209 210 211 (234) 256 257 261 263 264 (283) 288 (292) 296 310 313 315 316 317 326 328 335 338 341 367 (378) (379) (380).

మౌఖిక పరీక్ష పూర్తిచేసుకొని ప్యాసయినవారు: 371 373 374.

హిందీ భూషణ్

గత మార్చిలో జరిగిన హిందీ భూషణ్ పరీక్షలో క్రమసంఖ్య 301 నుండి 460 వరకు ప్యాసయినవారి వివరాలు దిగువ ఇవ్వబడినవి:

మెరిట్ లిస్టు: 795 650 848.

రెండవతరగతి: 351 376 384 395 436 438.

మూడవతరగతి: 306 312 316 (320) 327 (332) (334) 338 (339) 340 (341) 342 347 348 357 362 367 (369) (371) 372 378 380 382 385 386 387 391 394 401 414 418 419 420 (421) 426 427 428 429 434 437 439 (440) 441 449.

బ్రాకెట్‌లో ఇవ్వబడిన క్రమసంఖ్యగల వారు మౌఖిక పరీక్ష ఇవ్వాల్సి ఉంటుంది

బిల్డింగువర్కర్ల ఒకరోజు సమ్మె

రోజుకూలీ హెచ్చింపునకు ప్రభుత్వానికి అభ్యర్థన

హైద్రాబాద్, మే 18

జంటనగరాలలో ఇండ్లను కట్టే కార్మికులు నిన్న ఒకరోజు సమ్మె చేశారు భవన నిర్మాణ కార్మికుల వేతననిర్ణాయక కమిటి సిఫారసుల ప్రభుత్వము పూర్తిగా అంగీకరించనందుకు ఆ రోజు సూచకముగా ఈ సమ్మె జరుపబడింది.

భవన నిర్మాణ కార్మికుల వేతన నిర్ణాయక సంఘములో కాంట్రాక్టర్లు కార్మికులు మరియు ప్రభుత్వ ప్రతినిధులున్నారు. వీరంతా ఏకగ్రీవ సిఫారసుల చేశారు. రాష్ట్ర రాజధానిలో భవన నిర్మాణ కార్మికుల సంఖ్య 20 వేల వరకు కలదు.

జీవన వ్యయములో పెరిగే ప్రతి బదుపాయింట్లకు 21 నయా పైసలు చొప్పున తమ వేతనము పెరుగాలని ఇప్పుడు నిపుణులుకాని కార్మికులకు రోజు కూలీ రు 1-50 నిపుణులగు కార్మికులకు రు. 3 ఇవ్వబడుతుండగా ఇది వరుసగా రు. 2 మరియు రు. 4కు పెంచబడాలని వీరు కోరుతున్నారు. నిన్న ఉదయము బిల్డింగు వర్కర్లు ఊరేగింపుగా సెక్రెటేరియటు వరకు వెళ్ళారు. అక్కడ వీరి ప్రతినిధివర్గం రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిని కలిసినది.

తరువాత ఈ కార్మికుల సమావేశము పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగింది.

తెలంగాణలో మున్సిపల్ కాంగ్రెసు పార్టీల ఎన్నికలు

పర్యవేక్షణకై పి. సి. సి. ప్రతినిధుల నియామకం

హైద్రాబాద్, మే 18

తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం సిఫారసుననుసరించి తెలంగాణలోని వివిధ మున్సిపాలిటీల్లో కాంగ్రెసుపార్టీల్ని ఏర్పాటుచేయాలని ప్రదేశ్ కాంగ్రెసు నిర్ణయించింది.

ఈ నిర్ణయం ప్రకారం 17 మున్సిపాలిటీలకు పి. సి. సి తన ప్రతినిధుల్ని నియమించింది. మున్సిపల్ కాంగ్రెసు పార్టీల నాయకులు, ఉప నాయకులు, కార్యవర్గాల ఎన్నికలు యీ ప్రతినిధుల పర్యవేక్షణలో జరుగుతాయి. మున్సిపల్ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలప్పుడు యీ నాయకులు ఉప నాయకులు ఆ పదవులకు పోటీచేస్తారు.

పి.సి.సి. నియమించిన ప్రతినిధులు వీరు:

భువనగిరి — కె. చొక్కారావు, సూర్యాపేట—కె. జనార్దనరెడ్డి, నల్లగొండ- బి. వి. గురుమూర్తి, మహబూబ్‌నగర్ . రంగారెడ్డి (నిజామాబాద్), గద్వాల-దొవర్ హుస్సేన్ నారాయణపేట- డా॥ఎం.ఎస్. లక్ష్మి నరసయ్య, వరంగల్-పి.వి. రాజేశ్వరరావు, ఆదిలాబాద్ - మీర్ అహ్మద్ అలీఖాన్, నిజామాబాద్- ఎస్.ఆర్. వెంకటేశం, బోధన్-ఎర్రంసత్యనారాయణ, కరీంనగర్-భానుదేవవాయన్, జగిత్యాల-బి. లింగయ్య, తాండూర్-కె. ఎస్. నారాయణ, సిద్దిపేట—కె. సీతయ్యగుప్త, మెదక్-ఎం. భోజరెడ్డి, ఖమ్మం-పి.వి నరసింహారావు, నిర్మల్-కె. వెంకట్రామారావు (నల్గొండ).

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర

భాషా నిలయములో 15 వ తేదీ సాయంత్రము 6-45 గంటలకు టాగూర్ శతజయంత్యుత్సవాల సందర్భములో రవీంద్రుని జీవిత చరిత్రకు సంబంధించిన చలనచిత్రం ప్రదర్శించబడును.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారు 1-4-1961 నుండి 31-3-1962 వరకు సాంవత్సరిక కాంట్రాక్టులకు 30-5-1961 మధ్యాహ్నం 12-0 గం. అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

(1) రిపేర్లు మెయింటెనెన్స్, నూతన పనులకు ప్రతిదానికి రు. 50,000/- ఖరీదు వరకు.

(2) దిగువ విషయములలో ఒకసారికి రు. 5000/- లకు మించని ఖరీదు గల రిపేర్లకు కోరబడిన చిన్న మొత్తములలో వస్తువుల సప్లయి చేయుట:-

క్రమసంఖ్య	స్టోర్ పాయింటు	ఇండెంట్ నెం.	డిపాజిట్ నెం.	సప్లయి చేయవలసిన వస్తువులు	డిపాజిట్ నెం.
	ఈస్టర్న్ డివిజన్				
1.	కాజీపేటనుండి డోర్నకల్ కాజీపేట, డోర్నకల్ మినహాయించి	రు. 90,000/-	రు. 2,800/-	రు. 45,000/-	రు. 1,100/-
2.	డోర్నకల్ నుండిభద్రాచలంరోడ్ మరియు సింగరేణి బ్రాంచ్ లైన్స్—డోర్నకల్ మినహాయించి	రు. 1,55,000/-	రు. 3,900/-	రు. 36,900/-	రు. 900/-
3.	బెల్లంపల్లి నుండి బల్లార్ షా- బెల్లంపల్లి, బల్లార్ షామినహాయించి	రు. 2,57,000/-	రు. 6,500/-	రు. 22,000/-	రు. 600/-

ఇతర వివరములు: ప్రతిది రు 2/- (రెండు రూపాయలు) ఖరీదుగల టెండరుఫారములు, డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి 29-5-1961 మధ్యాహ్నం రు. 13-0 గం॥ వరకు పొందవచ్చును.

19-5-61 శుక్రవారం విడుదల

ఎస్. & పి. ఫిల్మ్స్

ముసుగు వీరుడు (తెలుగు)

దర్శకత్వం: జంపన.

తా: రంజన్ సంధ్య, వీరప్ప, గుఱ్ఱము, కుక్క.

(నృత్యభంగిమలు గేవాకలర్‌లో)

రాహత్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

విడుదలకై జంటనగరాల ప్రేక్షకులు ఎదురుచూడండి!

పీనస్ పిక్చర్సు:

నజ్‌రాన

తా: రాజ్‌కపూర్, వైజయంతిమాల, ఉపాకిరన్, అగ, జెమినీగణేశన్.

దర్శకత్వం: శ్రీధర్. సంగీతం: రవి.

రాబోవు మార్పు:

జమ్‌రుద్‌మహల్- హైద్రాబాద్ (పూర్తి ఏర్‌కండిషన్డ్) అజంతా- సికింద్రాబాద్.

జమ్‌రుద్‌లో మే 19 నుండి ప్రతి రోజు సా॥ 4-0 నుండి 6-0 గం. ఆదివారము ఉ॥ 11-0 నుండి 1-0 గం. అడ్వాన్సు బుకింగ్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.